ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
1-5-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 89 పేజీలు: 12 వెల: 6.50

భాక్రా మిగులు నీటిని మాకిచ్చేయండి: హర్యానా 9లో

వారం రోజులుగా సరిహద్దుల్లో పాక్ కవ్వింపు కాల్పులు



సింహాచల దేవస్థానంలో గోడ కూలి పలువురి మృతికి కారణమైన ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్న దృశ్యం

# చందనోత్సవంలో అపశ్రుతి

## గోడ కూలడంతో ఏడుగురు భక్తులు మృతి

## ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం

## కోనసీమ జిల్లాకు చెందిన ఇద్దరు స్నేహితులు మృతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింహాచలంలో జరిగిన చందనోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు 300 రూపాయల లైన్లో ఉన్న సమయంలో గోడ కూలడంతో ఏడుగురు మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులలో ముగ్గురు మహిళలు నలుగురు పురుషులు ఉన్నారు. బుధవారం వేకువ జామున 3 గంటల సమయంలో ఒక్కసారిగా గాలితో కూడిన భారీ వర్షం పడింది. దీంతో భక్తులు వర్షంలో తడిచిపోకుండా అవకాశం ఉన్నంతవరకు పరుగులు తీసి తలదాచుకున్నారు. అయితే షాపింగ్ మాల్ వెనక నుండి 300 రూపాయల దర్శనానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో ఆ టికెట్లు ఉన్నవారు ఆ లైన్ క్యూ లైన్‌లోకి వెళ్లారు భారీ వర్షం కారణంగా ఆ సిమెంట్ గోడ కూలి భక్తులపై పడింది.

దీంతో అప్రమత్తమైన ఆలయ అధికారులు పోలీసులు క్షతగాత్రులకు వైద్య సేవ నిమిత్తం అంబులెన్స్‌లకు సహాయార్థం ఎన్‌డిఎఫ్‌ఏ సిబ్బంది సహాయం తీసుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సహాయ చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను కెజిహెచ్ మార్చురీకి తరలించి, క్షతగాత్రులను వైద్య సేవ నిమిత్తం ఆస్పత్రులకు పంపించారు.

**ప్రమాదంలో స్నేహితులు మృతి**

సింహాచలం అప్పన్న సన్నిధిలో జరిగిన ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ పతి దుర్గ స్వామి నాయుడు (32) సహా అతని స్నేహితుడు కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (29) ప్రాణాలు కోల్పోయారు దీంతో విశాఖ కెజిహెచ్ దగ్గర బంధువుల రోదనలు మిన్నంటాయి. గుండెలు పగిలేలా విలపిస్తున్నారు ఎంత మంది ఓదార్చినా ఎవరి తరం కావడం లేదు అంతగా కన్నీటి పర్యంతం అవుతున్నారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయారంటూ బంధువులు రోదిస్తున్నారు పతి దుర్గ స్వామి నాయుడు గత మూడేళ్లుగా విశాఖలోని సీతమ్మదారలో నివాసం ఉంటున్నాడు మృతుడు స్వగ్రామం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొర్లపాటివారిపాలెం >>2



# జనగణనతో పాటే కులగణన

## కేంద్ర సూపర్ కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** జనాభా గణనలో భాగంగానే కులగణనను కూడా చేపట్టేందుకు ప్రధానిమోడీ ప్రభుత్వం నిర్ణయించింది. జనాభా గణనలోనే కులగణను అత్యంత పారదర్శకపద్ధతిలో చేరుస్తామని తేల్చింది. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ రానున్న జనాభా గణనలో కులగణను చేర్చాలని నిర్ణయించింది. కులగణన చుట్టూనే ఉన్న రాజకీయ చర్చపై కేబినెట్‌లో చర్చజరిగింది. ఇండియా కూటమి ఈ కులగణను రాజకీయ సాధనంగా ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తోందని కూడా ప్రస్తావనకు వచ్చింది. కేబినెట్ వివరాలను కేంద్ర సమాచారమంత్రి అశ్వినివైష్ణవ్ మీడియాకు వివరించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి భాగస్వాములు కులగణను రాజకీయ అస్త్రంగా మాత్రమే ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి సర్వేలు సమాజంలో పలు సందేహాలను లేవనెత్తాయని సామాజిక నిర్మాణం రాజకీయాల వల్ల చెదిరిపోకుం డాచూసుకోడానికి సర్వేలకు బదులుగా కులగణను జనాభా గణనలో >>2



## కులగణనకు కాంగ్రెస్ మద్దతు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ఏప్రిల్30:** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ కీలక ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో నిర్దిష్ట కాలపరిమితిని కేంద్రం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కులగణన చేపట్టాలనే ఆలోచన తమ పార్టీ దార్శనికతే అని, ఒత్తిడి కారణంగానే కేంద్రం ఈ దిశగా అడుగులు వేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సమానత్వాన్ని సాధించే దిశగా వేసే మొదటి అడుగు అని అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతోనే ఇది >>2

## ఢిల్లీ ఆప్ సర్కార్‌లో రూ. 2 వేల కోట్ల కుంభకోణం

### సిసోడియా, జైన్‌లపై మరోకేసు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, మాజీ మంత్రులు మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లకు మరో అవినీతి కేసు చుట్టుకుంది. ఢిల్లీవ్యాప్తంగా ఆప్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పాఠశాలలు, క్లాస్ రూంల నిర్మాణంలో భారీ కుంభకోణం జరిగిందని అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) ఆరోపించింది. ఆప్ హయాంలో మొత్తంగా 12 వేల స్కూళ్లు, క్లాస్ రూంల నిర్మాణం చేపట్టగా అందులో రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని తేల్చింది. దీనిపై నాటి ఉప ముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ లపై కేసు నమోదు చేసింది. ఆప్ ప్రభుత్వంలో మనీశ్ సిసోడియా ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించడంతో పాటు విద్యాశాఖ బాధ్య >>2

## సింహాచలం మృతుల కుటుంబాలు


# రూ. 25 లక్షల పరిహారం

## విచారణకు ముగ్గురితో కమిటీ

## మూడు రోజుల్లో నివేదిక

## సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై సిఎం చంద్రబాబు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరోవైపు ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కెజిహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సింహాచలం ప్రమాదంపై ఉన్నతాధికారులు, మంత్రులతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డిబివి స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, అశోక్ గజపతిరాజు పాల్గొన్నారు. ఘటనకు గల కారణాలు, క్షేత్రస్థాయిలో అందుతున్న సాయం తదితర అంశాలపై అధికారులు ఆయనకు వివరించారు. ఈ క్రమంలోనే మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని చెప్పారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు సిఎం ఆదేశించారు. సింహాచలం ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిజిపి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన



తీరు, బాధితులకు సాయంపై సిఎంకు అధికారులు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటుకు చంద్రబాబు ఆదేశించారు. ఇందులో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఇరిగేషన్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర రావు ఉన్నారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక ఇవ్వాలని కమిటీకి ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్య వసర వైద్యసేవలు అందించాల్సిందిగా >>2

## నటి జిత్వానీ కేసులో ఐపిఎస్‌లకు సిట్ నోటీసులు

**విజయవాడ, ఏప్రిల్30, ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబాయి నటి జిత్వాని కేసులో ఐపిఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నిలకు సిఐడి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మే 5వ తేదీన జరిగే విచారణకు హాజరుకావాలని జారీ చేసిన నోటీసుల్లో సిఐడి స్పష్టం చేసింది. ఇంటెలిజెన్స్ మాజీ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులును సిఐడి విచారణలో చెప్పిన అంశాలపై ఈ ఇరువురు అధికారులను సిఐడి ప్రశ్నించనుంది. అయితే గతంలో విశాల్ గున్ని ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోని అంశాలు నిజం కాదని పిఎస్ఆర్ ఆంజనేయులు చెప్పినట్లు సమాచారం.

ఇక గతంలో విశాల్ గున్నిని సిఐడి విచారించింది. ఈ సందర్భంగా జత్వానీ కేసులో తనను అప్పటి ఇంటెలిజెన్స్ హెడ్‌గా ఉన్న పిఎస్ఆర్ ఆంజనేయులు పిలిస్తేనే తాను వెళ్లానని తెలిపారు. అందులోభాగంగానే నటి జిత్వానీని ముంబై నుంచి అరెస్ట్ చేసి తీసుకురావాలనే టాస్క్‌ను తనకు ఆయన అప్పగించారని చెప్పారు. మరోవైపు విశాల్ గున్నీతో తాను నిఘాకు సంబంధించి అంశాలు మాత్రమే మాట్లాడి ఉంటానని సిఐడి విచారణలో పిఎస్ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు. అలాగే తాను ఈ అంశంపై కాంతి రాణాతో సైతం మాట్లాడలేదని ఈ విచారణలో అధికారుల ఎదుటస్పష్టంచేశారు. ఈకేసులో గతంలో >>2




## మే 19న పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మే 19న పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్‌ను ప్రయోగించడానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా ఈఓఎస్-09 (ఆర్ఐఎస్ఏ శాట్-1బి) ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నారు. 2022లో రీశాట్-1ఎ ప్రయోగించి ఉన్నారు. ఈ >>2

## కల్తీ నెయ్యి కేసు 'సిట్' అదుపులో టిటిడి ఉద్యోగులు

**తిరుపతి,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో అరెస్టయి సిబిఐ సిట్ అధికారుల కస్టడీలో విచారణ ముగిసిన ఇద్దరు నిందితుల బెయిల్ పిటిషన్ న్యాయమూర్తి తిరస్కరించారు. ఈ కేసులో విచారణ త్వరగా చేపట్టేందుకు నిందితుల నుండి వివరాలు సేకరించడంలో భాగంగా నిందితులకు బెయిల్ పై న్యాయస్థానం కూలంకుషంగా నిర్ణయం తీసుకుంటోంది. బోలేబాబా డెయిరీ జిఎం హరి మోహన్, ఆశిష్ అగర్వాల్ ఇద్దరూ సిట్ కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తిమళ్లీ రిమాండ్‌కు >>2

## జాతీయ భద్రతా సలహాబోర్డు పునరుద్ధరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** పహల్గామ్ దాడితో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాతున్న వేళ జాతీయ భద్రతా సలహా బోర్డును కేంద్రం పునరుద్ధరించింది. బోర్డు ఛైర్మన్‌గా రీసెర్చ్ అనాలిసిస్ వింగ్ మాజీ చీఫ్ అలోక్ జోషిని నియమించింది. ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ బోర్డులో విశ్రాంత మిలిటరీ, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ఉన్నారు. బోర్డు సభ్యులుగా శిలీ సిన్హా, తిరీ సింగ్, మోంటీ ఖన్నా, మాజీ ఐఏఎస్‌లు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి బి. వెంకటేశ్ వర్మలకు చోటు కల్పించింది. మరోవైపు పహల్గాం ఉగ్రవాద దాడి తరువాత ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో బుధవారం కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ(సిసిఎస్), రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిపిఎ), ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) సమావేశాలు జరిగాయి.

పాక్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. భారత పర్యటకులపై పహల్గాంలో ముష్కరులు రెచ్చిపోయిన తర్వాత రెండోసారి కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ >>2

## నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆరుగురు మృతి

### ధ్వంసమైన కారు, ఇల్లు



ప్రమాదంలో ధ్వంసమైన కారు

**కోవూరు (నెల్లూరు), ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** అప్పటిదాకా ఓ ఫంక్షన్‌లో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపిన మెడికో విద్యార్థులు గంట లోపల మృత్యువాత పడిన సంఘటన పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కోవూరు సిఐ వి. సుధాకర్‌రెడ్డి సమాచారం మేరకు నెల్లూరులోని మెడికల్ కళాశాలకుచెందిన >>2

## ప్రధాని మోడీ పర్యటనకు ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని పునర్నిర్మాణ పనుల శంఖుస్థాపకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతికి వస్తున్న నేపథ్యంలో మే 2న ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ మళ్ళింపులు ఉంటాయని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రధాని పర్యటన,బహిరంగ సభ కార్యక్రమం సజావుగా సాగేందుకు,జాతీయ,రాష్ట్ర రహదారులపై ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు వీలుగా ఈ చర్యలు చేపట్టాం.వాహనదారులు,ప్రయాణీకులు వీటిని గమనించి సహకరించాలని కోరారు

**వాహనాలు వెళ్ళాల్సిన మార్గాలు**

- చెన్నై నుండి విశాఖకు విజయవాడ మీదుగా వెళ్లే వాహనాలు,ఇబ్రహీంపట్నం,నందిగామ వైపుకు వెళ్లే భారీ సరకు రవాణా వాహనాలను ప్రకాశం జిల్లా త్రోవగుంట వద్ద నుంచి చీరాల బాపట్ల- రేపల్లె- అవనిగడ్డ- పామర్రు-గుడివాడ-హనుమాన్‌జంక్షన్ మీదుగా మళ్ళిస్తారు. విశాఖపట్నం నుండి చెన్నై వైపునకు వెళ్ళే వాహనాలూ ఇదే మార్గం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.
- చిలకలూరిపేట వైపు నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనలను చిలకలూరిపేట నుండి ఎన్‌హెచ్-16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి వంతెన,అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ గుండా మళ్ళిస్తారు.
- చెన్నై నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ నుండి ఉన్నవ, ఏబిపాలెం, వల్లూరు, పాండ్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, >>2



# షర్మిల గృహ నిర్బంధం

## ఉద్దండరాయునిపాలెం వెళతానని పట్టు

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హౌస్ అరెస్ట్ అయ్యారు. ఉద్దండరాయుని పాలెంలో బుధవారం షర్మిల పర్యటించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఎపిసిసి చీఫ్ నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉద్దండరాయుని పాలెంలో శంకుస్థాపనచేశారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల నిర్ణయించారు.. అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఉద్దండరాయునిపాలెంలో పర్యటనకు అనుమతి లేదంటూ షర్మిల ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. ఆ ప్రాంతానికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. షర్మిల ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఆమె నివాసం వద్ద పోలీసులు >>2




## వేసవిలో విఐపి దర్శనాలు పూర్తిగా రద్దు!

### నేటినుండి ప్రోటోకాల్ విఐపిలకే ఉదయం బ్రేక్ దర్శనాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాధారణ రోజుల్లోనే రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుండటం.. మహాలఘువిధానంలోనే సరాసరి 70వేలమంది భక్తులకు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం చేయించడం జరుగుతోంది. ఇప్పుడు దేశవ్యాప్తంగా వేసవిసెలవులు ఆరంభం కావడంతో ఈ రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉంది. సామాన్యభక్తులు గంటలతరబడి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో, వెలుపలక్యూలైన్లలో వేచివుండకుండా టిటిడి అధికారులు నూతన విధానాలు అమలుచేసేందుకు సిద్ధమయ్యారు. సామాన్య భక్తులే భగవంతునికి ప్రధానంగా చేరువచేయడానికి వీలైనంత త్వరగా ఆ దేవుని దర్శనం చేయించేలా కార్యాచరణ రూపొందించి >>2

1-5pg2exHMNWJQE.qxd:1-5pg2exHMNWJQE.qxd 01/01/01 10:23 AM Page 1





చార్‌థామ్ యాత్రలో భాగంగా బుధవారం ఉత్తరాఖండ్‌లోని గంగోత్రి ఆలయం తెరుచుకోవడంతో తరలి వచ్చిన భక్తజన సందోహం

## చందనోత్సవంలో అపశృతి

>> వాసి. ప్రస్తుతం సీతమ్మధారలో ఇంటీరియర్ డిజైన్ షాపు ఉంది కుంపట్ల మణికంత ఈశ్వర శేషారావు,పత్తి దుర్గా స్వామినాయుడు స్నేహితులు ఇద్దరూ కలిసి మంగళవారం సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవం కార్యక్రమానికి హాజ రయ్యారు అర్ధరాత్రి కురిసిన వర్షానికి గోడ కూలి ఇద్దరూ కూడా ప్రాణాలు వదిలారు. దీంతో కొర్లపాటివారిపాలెంలో విషాదఛాయలు అలుము కున్నాయి. ఇక మృతుల కుటంబాలు కెజిహెచ్ దగ్గర ఆందోళన చేపట్టారు మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు లేదంటే పోస్ట్‌మార్టాన్ని అడ్డుకుంటా మని ఆందోళన చేపట్టారు.

**కోనసీమ జిల్లా వాసులు ఇద్దరు మృతి**

సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో భారీ వర్షానికి గోడ కూలిన ఘటనలో ఇద్దరు అంబేద్కర్ నగర్ కోనసీమ వాసులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో అంబాజీపేట కొర్లపాటి వారి పాలెంకు చెందిన కుంపట్ల మణికంత ఈశ్వర శేషారావు (26), పత్తి దుర్గాస్వామి నాయుడు (33) మృతి చెందారు. అంబాజీపేటలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడు పత్తి దుర్గా స్వామి నాయుడు జనసేన నాయకుడు పత్తి దత్తుడు చిన్న కుమారుడుగా గుర్తమచారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సింహాచలం ఘటనలో ఐటీ ఉద్యోగులైన దంపతుల దుర్మరణం

### మృతులు మధురవాడ చంద్రంపాలెం వాసులు



మృతిచెందిన ఉమామహేశ్వర రావు, శైలజ (ఫైల్)

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో ఈ తెల్లవారుజామున జరిగిన గోడ కూలిన దుర్ఘటనలో విశాఖపట్నానికి చెందిన నవ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విచారాన్ని నింపింది. మృతులను విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన పిళ్లా ఉమా మహేశ్వరరావు (30), ఆయన భార్య శైలజ (26)గా అధికారులు గుర్తించారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమా మహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా హైదరాబాద్ లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ ఇంటి నుంచే (వర్క్ ఫ్రమ్ హోం) విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో అక్కడున్న ఒక గోడ ఒక్కసారిగా కూలి వారిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రంపాలెంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. ఈ దురదృష్టకర సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## రూ. 25 లక్షల పరిహారం

>> అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మించిన గోడ వర్షానికి తడిసి కూలిన అంశంలో నిర్మాణ లోపాలనున్నాయనే విషయంలోను విచారణ జరగాలన్నారు. ఈ విషయాన్ని రాజకీయం చేయడానికి కొందరు చేసే ప్రకటనలకు తగినరీతిలో జవాబు ఇవ్వాలన్నారు. ఆలయానికి సంబంధించి ఇతరంశాలను తెలుసుకో వాలన్నారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సిఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన సిఎం చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధితకుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం అన్నారు.

## రాకెట్ ప్రయోగం

>> రాడార్ ఇమేజింగ్ శాటిలైట్‌ను భూమిని.. ముఖ్యంగా దేశాల సరిహద్దులను జల్లెడ పట్టే సామర్థ్యం కలిగి ఉంది. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను ఈ ఉపగ్రహ ప్రయోగాలు ఉపయోగపడతాయని నమ్ముతున్నారు. శ్రీహరికోటలో చాలారోజులు తర్వాత రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. పిఎస్ఎల్వి-సి61 ప్రయోగం తర్వాతే ఇస్రో, నాసాల సంయుక్త ఉపగ్రహం నిసార్ ప్రయోగం ఉంటుంది.

## సిట్ నోటీసులు

>> కాంతిరాణా, విశాల్ గన్నీలను సిఐడి అధికారులు విచారించారు. ఈ సందర్భంగా ఆ అధికారులు.. తాజాగా పిఎస్ఆర్ ఆంజనేయులును విచారించారు. ఈ సందర్భంగా ఈ ఇద్దరు చెప్పిన సమాధానాలకు, పీఎస్ఆర్ ఆంజనేయులు చెప్పిన జవాబులకు ఎక్కడ పొంతన కుదరడం లేదని సిఐడి అధికారులు భావించారు. ఈ నేపథ్యంలో ఈ ఇరువురు అధికారులను మళ్లీ పిలిచి విచారించాలని వారు నిర్ణయించారు. దీంతో వారికి మరోసారి నోటీసులు జారీ చేశారు.

## షర్మిల గృహ నిర్బంధం

>> బారికేడ్లను ఏర్పాటు చేశారు. పోలీసుల తీరుపై ఎపిసిసి చీఫ్ షర్మిల ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎలాగైన ఉద్దండరాయుని పాలెం వెళ్లి తీరుతానని షర్మిల స్పష్టం చేశారు. ఈ క్రమంలో షర్మిల నివాసం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా షర్మిల మాట్లా డుతూ.. ఒక మహిళ మీద, అది కూడా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిపై పోలీసులు జులం జరిగిందన్నారు. దీనికి చంద్రబాబు, హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తనను ఎందుకు హౌస్ అరెస్టు చేస్తున్నారో సమాధానం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పక్షాన కమిటీ వేసుకుని రాజధానిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. అక్కడ పరిస్థితులు పరిశీలనకు కమిటీ వేసుకుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని అడి గారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాము అడిగే ప్రశ్నలు, చేయాల్సిన కార్యక్రమాలు ఉన్నా యని తెలిపారు. అమరావతి క్యాపిటల్ కమిటి 28న వేస్తే... మీకెందుకు అంత భయం. అక్కడ ఏం దాయాలని చూస్తున్నారో ప్రభుత్వ పెద్దలు చెప్పాలి. మోడీ అమరావతి పర్యటనపై మా యాక్షన్ ప్లాన్ కోసం పార్టీ ఆఫీస్‌లో మీటింగ్ పెట్టాం. అక్కడకు వెళుతుంటే నన్ను అడ్డుకుంటున్నారు. రేపు మోడీ పర్యటనపై కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ ఉంటుంది. మన ఏపీలో ప్రజా సమస్యలపై మాట్లాడకూడదా. మీటింగ్‌లు పెడితేనే అడ్డుకుని, అరెస్టు చేస్తారా. ఇదేనా మీ కూటమి వైఖరినా పోలీసు వ్యాన్లలో పోలీసులను భారీగా దించారు. నా వల్లే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందా. కమిటి వేస్తేనే అరెస్టు అంటే.. ఆందోళన చేస్తే మమ్మలను చంపేస్తారేమో. పోలీసులు కూడా చట్టబద్ధంగా పనిచేయండి. నా మీద చేయి కూడా వేశారు.. ఇది కరెక్ట్ విధానమా. ప్రజా స్వామ్యంలో పోరాటం చేసే హక్కు మాకు ఉంది. పోలీసులు ఆడవాళ్లను రక్షించడంలో దృష్టి పెట్టండి. నన్ను అడ్డుకుని... బయటకి రావద్దంటారా. ప్రభుత్వం, పోలీసులు మా హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోం. అరెస్టులతో మా పోరాటాలను ఆపలేరు, అడ్డుకోలేర్రు అంటూ షర్మిల స్పష్టం చేశారు.



గురుగ్రాంలో బుధవారం ఐసిఎస్ఇ పదో తరగతి ఐఎస్‌సి పన్నెండో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కాండంతో విద్యార్థుల కోలాహలం

## రూ. 2 వేల కోట్ల కుంభకోణం

>> తలు కూడా నిర్వర్తించారు. సత్యేందర్ జైన్ ప్రజాపనులశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆప్ హయాంలో మొత్తంగా 12,748 క్లాస్ రూంలు నిర్మించారు. ఈ పనులకు సంబంధించిన కాంట్రాక్టులు దక్కించుకున్న వారిలో ఎక్కువ మంది ఆమ్ ఆద్మీ పార్టీతో సంబంధం ఉన్న వారేనని ఏసీబీ ఆరోపించింది. నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయలేదని, దాంతో కాంట్రాక్ట్ వ్యయం ఏకంగా ఐదు రెట్లు పెరిగిందని పేర్కొంది. ఈ నిర్మాణ పనుల్లో అక్రమాలు జరిగాయని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కూడా నివేదిక ఇచ్చిందని, అయితే, ఆ నివేదికను ఆప్ సర్కారు దాదాపు మూడేళ్ల పాటు తొక్కిపెట్టిందని ఆరోపించింది. క్లాస్ రూం నిర్మాణ వ్యయం దాదాపుగా ఐదు రెట్లు పెరగడంపై బీజేపీ నేతల ఫిర్యాదుతో ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయని సమాచారం. ఢిల్లీ ప్రభుత్వంలో కీలక శాఖలను నిర్వహించిన వీరిద్దరూ గత కొంతకాలంగా పలు ఆరోపణలపై చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో సిసోడియా, మనీ లాండరింగ్ ఆరోపణలపై సత్యేందర్ జైన్ లు జైలుకు వెళ్లి వచ్చారు. ప్రస్తుతం ఈ ఇద్దరు నేతలు బెయిల్ పై బయట ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వారిపై తాజా ఆరోపణలు, కేసు నమోదు కావడం ఆప్ వర్గాల్లో కలకలం రేపుతోంది.

## కులగణనకు కాంగ్రెస్ మద్దతు

>> విజయవంతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని, అయితే దీని అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక, కాలపరిమితి అవసరమని నొక్కి చెప్పారు. ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా చేపట్టే కులగణనకు తెలంగాణ సర్వే ఒక నమూనా లాంటిదని ఆయన అన్నారు. 'కులగణన అనేది సామాజిక న్యాయం దిశగా ఒక నూతన అభివృద్ధి నమూనా. ఇది మా దార్శనికతే. కేంద్రం దీనిని స్వీకరించడం స్వాగతించదగ్గ పరిణామం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## సలహాబోర్డు పునరుద్ధరణ

>> (సిసిఎస్) సమావేశం జరిగింది. అంతకుముందు ఏప్రిల్ 23న ఓసారి జరిగింది. జమ్ముకశ్మీర్‌లో విజయంతంగా ఎన్నికలు నిర్వ హించడం, అక్కడ అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, స్థిరమైన పురోగతిని ఓర్వలేకే ముష్కరులు పహల్గాంలో రెచ్చిపోయారని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందని, సింధూ జలాల ఒప్పందాల రద్దు సహా పలు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మంగళవారం కీలక భద్రత సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్‌తో పాటు త్రివిధ దళాల అధిపతులు పాల్గొన్నారు. ఈ క్రమంలో భారత సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ప్రధాని మోదీ తెలిపారు. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రకటించారు.

## 'సిట్' అదుపులో టిటిడి ఉద్యోగులు

>> ఆదేశించడంతో నెల్లూరు కోర్టుకు తరలించారు. ఈ కేసులో టిటిడి మార్కెటింగ్ విభాగం ఉద్యోగులు నాగేందర్, శేఖర్‌లను సిట్ విచారణ చేసింది. వారి విచారణలో కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించిన అంశాలు రాబట్టారనేది తెలుస్తోంది. తిరుమల లడ్డూ తయారీలో కీలకమైన ఆవునెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వునూనె కలిపి, నాసిరకం నెయ్యి టిటిడికి అందించిన కేసులో ఇప్పటికే ప్రధాన ముద్దాయిలు ఆరుగురుతమిళనాడు ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్, సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబా డైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పొమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పూనంబాక) సిఇఒ అపూర్వవినయ్‌కాంత్‌చావ్డా, ఆశిష్‌అగర్వాల్, హరిమోహన్‌లను సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో విచారణ చేసి సమాధానాలు రాబట్టారు. టిటిడికి నెయ్యి సరఫరాపేరుతో అడుగడుగునా గత మూడేళ్ళలో నిబంధనలు ఉల్లంఘించారనేది సిబిఐ అధికారులకు అందిన సమాచారం. తిరుపతిలోని భూదేవికాంప్లెక్స్‌లోని సిట్ కార్యాలయంలో మరింత లోతుగా టిటిడి ఉద్యోగు లను విచారణ చేస్తున్న సిట్ అధికారులు కీలక సమాచారం సేకరిస్తున్నారు.

**కల్తీనెయ్యి ఆధారాలతో నివేదికలు:**

తిరుమల వెంకన్న లడ్డూల తయారీకి గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలోని టిటిడి గత పాలకమండళ్ల ఛైర్మన్లు ఏకంగా నెయ్యి సరఫరాను ఇతర రాష్ట్రాలకు చెందిన డైరీలకు టెండర్లు కేటాయించడం, ఆ టెండర్లు మళ్లీ రెండవవ్యక్తి చేతులుమారడంతో కల్తీనెయ్యి సరఫరాజరిగింది. గత ఏడాది జూన్‌లో కల్తీ నెయ్యి బాగోతం వెలుగుచూడటం, ఇప్పుడు విచారణ 11నెలలు కావస్తుం డటంతో త్వరగా ముగించాలని తెలుస్తోంది. దాదాపు 10మంది టిటిడి ఉద్యోగుల ప్రమేయం ఉందనేది సిట్ తేల్చే పనిలో ఉంది.

తిరుమలకు లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా పాపంలో దోషులెవరనేది తేల్చే పనిలో ఢిల్లీనుండి, విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురు సిబిఐ డిఎస్పీ స్థాయి అధికారులు, తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీతో కలసి సిట్ బృందం నిమగ్నమై ఆధారాలతో ముందుకు కదులుతున్నారు. గత పాలకమండళ్ళ కొనుగోలు కమిటీలో సభ్యులను, అధికారులను కూడా సిబిఐ విచారణ చేసి తదుపరి, వారందరికీ నోటీసులు జారీచేయనున్నారనేది సమాచారం.

### వారం - వర్జ్యం

తేది : 01-05-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
చవితి ఉ.11.28
మృగశిర మ.2.26
వర్జ్యం ఉ.10.18-11.49
దు.ఉ.9.58-10.49, 2) మ.3.03-3.54
శుభసమయం : ఉ.7.45-8.15
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆశ్చర్యకర విషయాలు తెలుసు కుంటారు. వస్తులాభం.

**వృషభం :** విద్యార్థులు కొత్త అవకాశాలు పొందుతారు. స్థిరాస్థి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** ఉద్యోగాలలో మీదే పైచేయిగా వుంటుంది. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**సింహం:** నిరుద్యోగుల యత్నాలు ఫలించవు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వ్యయ ప్రయాసలు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో తొందర పాటు వద్దు. ఉద్యోగాలలో కొత్త సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** చేపట్టిన పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఉద్యోగాలలో కొన్ని చిక్కులు ఎదురవుతాయి.

**ధనుస్సు:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఊరట పొందుతారు. శ్రమకు ఫలితం కనిపించదు

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. కీలక నిర్ణయా లలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మీనం:** ఉద్యోగాలలో వ్యతిరేక పరిస్థితులు ఏర్పడతాయి. యుక్తితో సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జనగణనతో పాటే కులగణన

>> చేర్చాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

జనాభాగణనలో ప్రతి వ్యక్తినుంచి డేటాను సేకరి స్తారని, అయితే సర్వేలో జనాభా నమూనా లేదా ఉపవిభాగాలనుంచి మాత్రమే డేటాను సేకరిస్తారని మంత్రి ఆరోపించారు. జనాభా, కులగణన అనేది కేంద్రం పరిధిలోనిది అయినాకూడా కొన్ని రాష్ట్రాలు సర్వేలపేరిటచేసి పారదర్శకత పాటించలేదని విమర్శించారు. భారత రాజ్యాంగంలోని 246 అధికరణం ప్రకారం జనాభాగణన ఏడవ షెడ్యూలు లోని యూనియన్ జాబితాలో 69వ స్థానంలో ఉందని గుర్తుచేసారు. కొన్ని రాష్ట్రాలు కులాలను లెక్కించేందుకు సర్వేలునిర్వహించాయని, మరికొన్ని రాష్ట్రాలు సత్ఫలితాలు సాధించాయన్నారు. కొవిడ్19 తర్వాత జనాభా గణన 2021లో వాయిదాపడింది. నాలుగేళ్ల తర్వాత ఆలస్యం తర్వాత ఈ ఏడాది కేంద్రం జాతీయ జనాభాగణను తిరిగి ప్రారంభిస్తోందని ఇప్పటికే 1951నుంచి ప్రతి దశాబ్దంలోనిర్వహిస్తున్న జనాభా గణన గణనీయమైన మార్పులు జరిగినట్లు మంత్రి వివరించారు. ఇతర వెనుకబడిన తరగతుల ఒబిసి జనాభా గురించి స్పష్టమైన అవగాహనకోసం కాంగ్రెస్‌తో సహా రాజకీయ పార్టీలు కుల ఆధారిత జనాభా గణనకోసం వాదిస్తున్నాయి. కులగణనతోపాటే 2025 సీజన్‌లో చెరకు కనీస మద్దతుధరను 4.41శాతంపెంచి క్వింటాలుకు 3.55కి పెంచింది. అలాగే భూగర్భజలాలను పెంపొందించేందుకుగాను పిఎం కెఎస్‌వై కింద పైపులద్వారా పొలాలకు నీటిసరఫరాకోసం 1600 కోట్ల పథకాన్ని కూడా ఆమోదించింది. మూడు రాష్ట్రాల్లో 18,658 కోట్ల విలువైన నాలుగు రైలుప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## పర్యటనకు ట్రాఫిక్ మళ్లింపు

>> పెనుమూడి వంతెన, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్‌జంక్షన్ మీదుగా మళ్ళిస్తారు.

- గుంటూరు నండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలను బుడంపాడు క్రాస్ నుండి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి వంతెన, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా మళ్ళిస్తారు.
- గన్నవరం వైపు నుండి హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలు అగిరిపల్లి, శోభనాపురం, గణపవరం, మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.
- విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు హనుమాన్‌జంక్షన్ నుండి నూజివీడు, మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాలి. హైదరాబాద్ నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలు కూడ ఇదే మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది.

**మల్టీ యాక్సిల్ రవాణా వాహనాలు నిలిపివేత**

మల్టీ యాక్సిల్ సరకు రవాణా వాహనాలకు ఈ మళ్లింపు మార్గాలు వర్తించవు. వాటిని నిర్దేశిత ప్రదేశాల్లో నిలిపివేస్తారు. మే 2న రాత్రి 9 గంటల తర్వాతే వాటిని ముందుకు కదలటానికి అనుమతిస్తారు. చెన్నై నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలను చిలకలూరిపేట, ఒంగోలు, నెల్లూరు వద్ద జాతీయ రహదారి వద్ద నిలిపివేస్తారు. విశాఖపట్నం నుండి చెన్నై వైపు వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్, పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద జాతీయ రహదారి వద్ద ఆపేస్తారు.

**రాజధాని సభకు బొట్టుపెట్టి ఆహ్వానం**

అమరావతి పనుల పునఃప్రారంభ సభకు రాజధాని రైతులను ప్రభుత్వ ప్రత్యేకంగా ఆహ్వానిస్తోంది. వంశపారంపర్యంగా వచ్చిన భూములను రాష్ట్ర హితం కోసం రాజధాని నిర్మాణానికి త్యాగం చేసిన రైతులను తగిన రీతిలో గౌరవిస్తోంది. గత వైఎస్సార్సీ హయాంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్న వీరికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య ఇస్తోంది. ప్రధాని మోడీ పాల్గొనే సభకు కుటుంబ సమేతంగా రావాలంటూ భూములిచ్చిన రైతుల ఇంటికెళ్లి మరీ సిఆర్‌డిఎ సిబ్బంది ప్రత్యేక ఆహ్వాన పత్రికలు అందచేస్తున్నారు. ఈ పత్రికలపై అమరావతి రైతు అని ముద్రించారు. సభలో పాటించాల్సిన సూచనలూ అందులో పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల్లోపు వచ్చి కేటాయించిన స్థానాల్లో కూర్చోవాలని, పత్రికతో పాటు తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డునూ తీసుకురావాలని పేర్కొన్నారు. మంగళవారం రాజధాని గ్రామాల్లో ఈ ఆహ్వాన పత్రికల పంపిణీ చేపట్టారు. పలుచోట్ల బొట్టు పెట్టి మరీ ఆహ్వానిస్తున్నారు. సోమవారం ఉండవల్లి లోని సిఎం నివాసంలో రైతులతో జరిగిన సమావేశంలో కుటుంబంతో సహా రావాలని చంద్రబాబు కోరారు. సభా వేదిక వద్ద కూడ రైతులకే ప్రత్యేకంగా 3 గ్యాలరీలు కేటాయించారు.

## నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

>> ద్వితీయ సంవత్సరం మెడికో విద్యార్థులు రెండు కార్లలో బుధవారం తమ సహచర విద్యార్థి అక్క నిశ్చితార్థ కార్యక్రమానికి బుచ్చిరెడ్డిపాలెంకు వెళ్లారు. తీరా అక్కడ కార్యక్రమాన్ని చూసుకుని తిరుగు ప్రయాణంలో రెండు కార్లు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ముందుకు ప్రయాణిస్తున్న కారులో సంగం మండలం సిద్ధిపురం గ్రామానికి చెందిన జి.జీవన్ చంద్రారెడ్డి(20) కారు డ్రైవింగ్ చేస్తుండగా.. అనంతరం గ్రామానికి చెందిన కె.అభిషేక్ రాజు(20), ధర్మరవంకు చెందిన ఎల్.నరేష్ నాయక్(20), తిరుపతికి చెందిన జి.అభిషీ పురుషోత్తం (20), ప్రకాశం జిల్లాకు చెందిన జి.యగ్నేష్(20), కడపకు చెందిన నవనీత్ శంకర్‌లు ప్రయాణిస్తున్నారు. వెనుక వస్తున్న కారులో మరో 5 మంది మెడికో విద్యార్థులు ఉన్నారు. పోతిరెడ్డిపాలెం గంగవరం కాలువ దగ్గరకు వచ్చే సరికి వీరు ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగంతో ఉంది. ఈ నేపథ్యంలో అదుపు తప్పిన ఈ కారు రోడ్డు పక్కనే వ్యాపారం చేసుకుంటున్న వెంకటరమణయ్య షాపును అతివేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో షాపు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కాగా ఆ ప్రాంతంలో ఉన్న ఫ్రిజ్ అక్కడ నుంచి దూరంగా పడిపో యింది. ఈ సంఘటనలో షాపులో కూర్చుని ఉన్న వెంకటరమణయ్య (55) తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. ఈ నేపథ్యంలో వెనుక వస్తున్న కారులో వారు ప్రమాదంలో గాయపడిన ఆరు మందిని తమ కారులో తీసుకుని హుటాహుటిన నెల్లూరుకు బయలుదేరారు. వీరిలో జీవన్ చంద్రారెడ్డి, అభిషేక్ రాజు నెల్లూరులోని ఒక ఆస్పత్రిలో మృతిచెందగా.. నరేష్ నాయక్, అభిషీ, యగ్నేష్‌లు తీవ్రగాయాలపాలై మరో ఆస్పత్రిలో మృతిచెందారు. వీరిలో కడపకు చెందిన నవనీత్‌శంకర్ తీవ్రగాయాల పాలై ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. రమణయ్య మృతదేహం నెల్లూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉంది.

**సంఘటనా స్థలంలో..**

ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్న కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న కారును పక్కకు తరలించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని, అసలు జాతీయ రహదారిలో మితిమీరిన వేగంతో ప్రయాణించడం ఎప్పటికైనా ప్రమాదమేనని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలిస్తే కారు అతివేగంగా ప్రయాణిస్తున్నట్లు తెలుస్తుందన్నారు. కారు ముందు సీట్‌లో ఉన్న ఎయిర్ బ్యాగ్ సైతం ధ్వంసం కావడం ఈ వేగానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు సంఘటనా స్థలంలో ఏఎస్సై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్స్ వేణు, రమేష్‌లు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టారు.

## విఐపి దర్శనాలు పూర్తిగా రద్దు!

>> నేటి నుండి జులై 15వరకు నిరంతరాయంగా అమలుచేయనున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ వర్గాలు అమలుచేసేందుకు నిర్ణయించారు. గురువారం ఉదయం నుండి పూర్తిగా సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు, ఇతర ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను పూర్తిగా రద్దుచేశారు. రానున్న రెండున్నర నెలరోజులు ప్రోటోకాల్ పరిధిలోని విఐపిలకే స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పించేలా నిర్ణయించి అమలుచేయనున్నారు. సామాన్యభక్తులకే ఏడుకొండల వెంకన్న దర్శనం చేయించాలనే ఆలోచనతో నూతన విధానం అమలుకు శ్రీకారం చుడుతున్నారు. గతంలో వేసవిసెలవుల్లో కేవలం వారాంతంలో శుక్ర, శని, ఆదివారాల్లో మాత్రమే సిఫార్సు లేఖలు రద్దుచేసేవారు. అయితే అందుకు భిన్నంగా ప్రస్తుత టిటిడి అధికారులు మంచి నిర్ణయంతో ముందుకు కదిలారు.

**నేటినుండి పూర్తిగా సిఫార్సులు రద్దు:**

వేసవిసెలవుల్లో ఇష్టదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి పూర్తిగా రద్దుచేసింది. మేనెల 1వతేదీ నుండి జులై 15వతేదీ వరకు పూర్తిగా సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేయడమేగాక ఇందుకు సహక రించాలని ప్రముఖులకు, ప్రజాప్రతినిధులకు చివరకు ట్రస్టుబోర్డు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. టిటిడి అధికారుల వినూత్న నిర్ణయాన్ని బోర్డు కూడా స్వాగతి స్తోంది. ప్రస్తుతం ఉదయం 8గంటల నుండి ఏకంగా మధ్యాహ్నం 1గంట వరకు పూర్తిగా విఐపి బ్రేక్‌దర్శనాలకే సమయం సరిపోతోంది, దీనివల్ల సామాన్య భక్తులు కంపార్టుమెంట్లలో గంటల తరబడి వేచివుండి ఇబ్బంది పడుతున్నారు. ఆలయంలో పూర్తిగా మహాలఘు విధానం అమలుచేస్తున్నారు. గంటకు 4,500మంది భక్తులకు దర్శనం చేయిస్తున్నా 70వేలమందికి మించి దర్శనాలు చేయించలేని పరిస్థితి. ఇందుకు విఐపి బ్రేక్ దర్శనాలు, సిఫార్సులు రద్దుతో ఆ సమయం పూర్తిగా సామాన్యభక్తులకే కేటాయించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సామాన్యభక్తులు టైమ్‌స్లాట్ దర్శనాలకు వచ్చే వారు టోకెన్‌పై నిర్ధేశించిన సమాయనికి వైకుంఠం క్యూలైన్లోకి ప్రవేశించాలని టిటిడి పేర్కొంది. వేసవిరద్దీతో క్యూలైన్లలో ప్రవేశించే అన్ని దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ముందుగా వచ్చి తిరుమలలో ఇబ్బంది పడవద్దని, సమయానికి వచ్చి క్యూలైన్లో ప్రవేశిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రచారంచేస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు.



## సింహాచలం చందనోత్సవంలో గోడ కూలిన ఘటన బాధాకరం - ప్రధానమంత్రి నరేంద్రమోడీ

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సింహాచలం చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించారు. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుండి రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. ఘటన పట్ల విచారాన్ని వ్యక్తం చేసిన విపక్షనేత రాహుల్‌గాంధీ సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు.

# వీలైనంత త్వరగా చేనేత సహకార ఎన్నికలు

## జౌళి మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత సహకార సంఘాల ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఇటీవల చేనేత జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఆర్పీ సోసిడియా మర్యాపూర్వకంగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఆమె కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు ఆత్మగౌరవంతో జీవనం సాగించడమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. ఇందుకనుగుణంగా పలు పథకాలను రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనంత ఎక్కువ ప్రాజెక్టులు, నిధులు రాబట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆప్కో ద్వారా విక్రయాలు పెంచండి.ఆప్కోలో ప్రక్షాళన చేపట్టాలని, చేనేత వస్త్రాలు విక్రయాలు పెరిగేలా చేనేత బజార్లు విస్తృతంగా నిర్వహించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాకు మంత్రి సూచించారు. ప్రభుత్వ డిపార్ట్ మెంట్ల ఆర్డర్ల మేరకు త్వరితగతిన ఆప్కో ద్వారా క్లాత్ సప్లయ్ చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టళ్లకు దుప్పట్లు, టవళ్లు, ఇతర అవసరాలకు అవసరమయ్యే క్లాత్ ను అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన క్లాత్ కు సంబంధించి ఆర్డర్లు సేకరించి, ఆప్కో ద్వారా సప్లయ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద నగరాల్లో చేనేత బజార్లు నిర్వహించారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహణకు సిద్ధమవ్వాలన్నారు. ఇందుకు కోసం సొసైటీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. చేనేతలు ఆత్మ గౌరవంతో జీవనం సాగించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని, ఆయన ఆశయ సాధనకు ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి ప్రభుత్వం పీట వేస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా లేపాక్షిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని తెలిపారు. కస్తమర్లకు ఆకట్టుకునేలా హస్త కళారూపాల తయారీకి కళాకారులను అవసరమైన నైపుణ్య శిక్షణ అందజేయాలన్నారు. ముఖ్యంగా వెదురు, అరటి ఫైబర్ తో తయ్యారయ్యే కళారూపాలను నేటి అభిరుచులకు అనుగుణంగా రూపొందించేలా చూడాలని మంత్రి సవిత ఆదేశించారు.



# సింహాచలం ఘటన దురదృష్టకరం : మాజీ సీఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో గోడ కుప్పకూలి యాత్రికులు మృతి చెందడంపై వైకాంగ్రెస్‌పార్టీఅధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైఎస్.జగన్ ఈరోజు మధ్యాహ్నం విశాఖ కు వెళ్లి సింహాచలం ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శించనున్నారు.చందనోత్సవం సందర్భంగా రూ.300 టికెట్ క్యూలైన్ పై గోడ కుప్పకూలి ప్రజలు మృత్యువాత పడటంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మరణించినవారి తరపు కుటుంబాలను ఆదుకోవాలని జగన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలో చోటు చేసుకున్న అంశాలపై ప్రభుత్వం గోప్యతను పాటించకుండా,వాస్తవాలను వెల్లడించాలన్నారు.ఇటీవల నిర్మించిన గోడ అత్యంత లోపభూయిష్టంగా ఉందన్నారు. చిన్నపాటి వర్షానికే గోడ కూలి పోయిందంటే ఇందులో ఎంత అవినీతి జరిగిందో అధికారుల, ప్రభుత్వం పాత్ర ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయినవారి కుటుంబానికి భారీ నష్ట పరిహారం, ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నా, ప్రభుత్వం తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇలాంటివి నిత్య కృత్యమయ్యాయన్నారు. మొన్న తిరుపతి ఘటన మరవకముందే సింహాచలంలో ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు.తిరుపతి ఘటన నుంచి ప్రభుత్వం ఏమాత్రం గుణపాఠం తీసుకోలేదని అర్థమవుతుందన్నారు.


# బుడమేరు మరమ్మత్తులకు టెండర్ల ప్రక్రియ పూర్తి: మంత్రి నిమ్మల

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి సచివాలయంలో బుడమేరు ఆధునీకరణ పోలవరం ఎడమ కాలువ పనులపై ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష. హాజరైన ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు, బుడమేరు మూడు గండ్లు మరమ్మత్తుల కోసం టెండర్ల ప్రక్రియ పూర్తవ్వడంతో , పనులు వెంటనే మొదలు పెట్టి, సీజన్ మొదలయ్యేలోగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశం. బుడమేరు డైవర్షన్ కెనాల్‌ను 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. బుడమేరు వరద ఎనికేపాడు మీదుగా కొల్లేరు, ఉప్పుటేరు నుండి సముద్రంలో కలిసేలా డీపీఆర్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులకు ఆదేశం. బుడమేరు ఓల్డ్ ఛానెల్‌కు సమాంతరంగా మరొక కొత్త ఛానెల్ ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు, బుడమేరు వరదల నియంత్రణకు డిజాస్టర్ మానేజ్మెంట్ కింద, కేంద్రం సహకారంతో ముందుకు వెళ్ళేలా ప్రపోజల్స్ తయారు చేసాం.

## నెల్లూరు కారు ప్రమాదంలో ఆరుగురి మృతిపై సీఎం విచారం..

**విజయవాడ ఏప్రిల్ 30,ప్రభాతవార్త ప్రతినిధి:** నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద ఇంట్లోకి కారు దూసుకెళ్లిన ఘటనలో ఆరుగురు మృత్యువాత పడటంపై సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు.ఈ ఘటనలో మృతుల కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు.

# ఆల్ ది బెస్ట్ దుర్గేష్ - సీఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారికి ఆల్ ది బెస్ట్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు.వియత్నాంలో జరిగే బుద్ధ భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమ నిర్వహణ బాధ్యతను కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు, మంత్రి కందుల దుర్గేష్ కి అప్పగిస్తూ పీఎంవో ఆదేశాలు జారీ చేసింది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మర్యాదపూర్వకంగా మంత్రి కందుల దుర్గేష్ కలిసారు. బుధవారం కందుల దుర్గేష్ న్యూఢిల్లీకి బయలుదేరుతున్న క్రమంలో సీఎం చంద్రబాబును ఆయన కలిసారు.ఈ సందర్భంగా నిర్వహణ బాధ్యతను సమర్థవంతంగా చేపట్టాలని సూచిస్తూ దుర్గేష్‌ను అభినందించారు.పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని రావాలన్నారు.మే 1 నుండి 6 వరకు వియత్నాం పర్యటనలో ఉండనున్న మంత్రి అనంతరం న్యూఢిల్లీ మీదుగా విజయవాడకు రానున్నారు.మంత్రికు సీఎం చంద్రబాబు ఆయన విదేశీపర్యటనకు సంబంధించిన అనుమతి పత్రాలను ఇతరత్రా అందజేసారు.

## కమ్మవారి సేవాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా మండవ మురళీకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ పెద్దలు మంగళగిరిలోని రాయల్ బ్యాంకెట్ హాలులో బుధవారం సమావేశము ఏర్పాటు చేసారు. ఈ సమావేశములో రాష్ట్ర కమ్మ సామజిక వర్గం అవసరాలు దృష్ట్యా కమ్మవారి సేవా సమాఖ్యఆ ంధ్రప్రదేశ్ " పేరిట ఒకట్రస్టును కమ్మ వారి సేవా సమాఖ్య ఆంధ్రప్రదేశ్" ఏర్పాటు చేశారు. ఆ ట్రస్టుకు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గని భాస్కరరావుని, అధ్యక్షులుగా మండవ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొత్త పల్లి రమేష్ చంద్ర, కోశాధికారిగా గూడూరి నాగ నాగ కోటేశ్వరరావు, కార్యదర్శిగా సూరపనేని స్వరూపరాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ట్రస్టును ఏర్పాటు చేసిన గూడూరు సత్యనారాయణకు రాష్ట్ర కమ్మ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో మండలపు జగదీష్, టిటిడి అక్కిన ముని కోటేశ్వరరావు, గ్రేటర్ విజయవాడ కమ్మవారి సేవాసమితినఉన్నారు.

# నిర్లక్ష్యం వహించిన మంత్రులు అధికారులపై చర్యలు తీసుకోవాలి : మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** చందనోత్సవంలో గోడ కూలి మరణించిన వారి కుటుంబ సభ్యులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు.మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన ఉమామహేష్, శైలజ భౌతికకాయాలను సందర్శించి నివాళులు అర్పించారు.మృతుల కుటుంబాలను ఓదార్చి.. వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షల మంది భక్తులు వస్తారని తెలిసిన భద్రత ఏర్పాట్లు నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు. గతంలో తిరపతి సంఘటన నేడు సింహాచలం సంఘటన ఇదే కోవలో కనిపిస్తుందని వైయస్ జగన్ చెప్పారు. వారం రోజుల క్రితం గోడ కట్టి మొదలు పెట్టారని రెండు రోజుల క్రితం పూర్తి చేశారని పది అడుగులు ఎత్తు 70 అడుగులు వెడల్పు నిర్మాణం చేసిన ఎక్కడ నిబంధనలు పాటించలేదని ప్రశ్నించారు. కాంక్రీట్ గోడ నిర్మించవలసిన చోట సిమెంట్ ఇటుకులతో నిర్మించి టెండర్లు లేకుండా అవినీతికి పాల్పడ్డారని అన్నారు. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకు తెలియదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనడానికి ఇదొక సంఘటన కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ,ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ ,మాజీ మంత్రి కురసాల కన్న బాబు ,మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ,శాసనమండలి సభ్యురాలు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ,విజయనగరం జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు

మజ్జీ శ్రీనువాసురావు(చిన్న శ్రీను),ఎమ్మెల్సీ డా.కుంభారవిబాబు ,విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ,విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.


BAJAJ FINSERV

### బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-05-25) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL11008386, 1105074, 1145534, 1183977, 1204490, 1345370, 1364508. అనంతపుర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL11197632. అనంతపుర్ - సుభాష్ రోడ్; PGA7SGL11148942, 1286394, 1331480, 1359014. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL11253267. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL10995340, 1123414, 1251082, 1341877. చిరాల - సంత బజార్; PEJ9SGL11024484, 1055918, 1315230, 1315516. ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; PEG8SGL10958165, 1107541, 1127341, 1157889, 1202555. (13-05-25) గుడివాడ - బిజిఎల్; P563SGL6282590, 1266535. గూడూర్; P5N7SGL10115490, 0801855, 0940907, 1077555. గుంటూర్ - కొత్తపేట; P73FSGL11075820. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL10986772, 1041509, 1133288, 1253220, 1330652, 1360677. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL11226281. కదిరి - ఎన్‌టీఆర్ సర్కల్; PIW8SGL11059932, 1088912, 1086579, 1147519, 1208616, 1200661. కాకినాడ - జగన్నాయకపుర్; PBW1SGL10957188, 1054829, 1311141, 1324215, 1359516. (14-05-25) మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL11042378, 1042214, 1075704, 1076035, 1126604, 1134598, 1151242, 1191296, 1225087. మర్కాపుర్; PW03SGL10853131. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL10934972, 0961334, 0974377, 0975582, 0975186, 0974882, 0989122, 1018883, 1174036, 1285465, 1284035, 1323744, 1343303, 1342474, 1366138. నరసరావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL11021850, 1108937, 1129636. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL11307172. నెల్లూర్ - బీజీఎల్; P468SGL10954933, 1187639. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL11085439, 1202505, 1233711. (15-05-25) నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL11051299, 1086033, 1295394. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL10956691, 0996297, 1134771, 1133629, 1137882, 1133900, 1134295, 1229054, 1285565, 1348911. ఒంగోలే అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL11150436, 1247676, 1265460, 1365857, 1365441. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL10941205, 0935582, 0937784, 0934165, 0959823, 0974069, 0973682, 1038417, 1125533, 1123568, 1206213, 1233411, 1273757. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL10853386, 0852756, 0935605, 0989252, 1099599, 1185280, 1198202, 1227049, 1266573, 1273383, 1291393, 1293434, 1327808, 1341439. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL11085425, 1201291, 1311913. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL11103887, 1190989, 1236014, 1366593. (16-05-25) Srungavarapu - Kota; శృంగవరపు - కోట; PBW6SGL10980102, 0974103, 1027594, 1068275. సూళ్ళూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL10939348, 1205310. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL11041175, 1032770, 1091777, 1091408, 1360615, 1361068. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL10990861. తేనాలి - గాంధీ చౌక్; PEK2SGL11284845. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL11062227, 1129123. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL10943911, 1039256, 1204878, 1358134. (17-05-25) తిరుపతి - బీజీఎల్; P442SGL11190218, 1209332, 1307919. తిరుపతి - ఆర్‌సి రోడ్; PNB2SGL11024377, 1024754. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL11277639. తుని - సినిమా రోడ్; PBW9SGL10961531, 0979681, 1107413, 1320237. విజయవాడ - అజీత్ సింగ్ నగర్; PLB9SGL11165731, 1185473, 1252710, 1291870. విజయవాడ - భవానిపురం; PMB1SGL10782490, 1306679, 1325602, 1346473. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL11171442, 1227509, 1257540, 1257841, 1295723, 1311505. (19-05-25): విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL11290616. విజయవాడ - ఇబ్రహీంపట్నం; PMB6SGL10601477, 0776789, 0818874, 0955584, 0992343, 0991884, 0992103, 1094366, 1234268, 1250973. విజయవాడ - ముగల్‌రాజ్‌పురం; PGA8SGL10969938, 0970248, 0988337, 1061977. విజయవాడ - సత్యనారయణపురం; PMB4SGL11313213, 1303642. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL11124678, 1301825, 1328942, 1342294. వైజాగ్ - బీజీఎల్; P408SGL10962399, 1171969, 1312753. వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL11234110, 1363658. (20-05-25) వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL11037300, 1087515, 1257288, 1275151, 1329568. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL10702634, 0979471, 1041887, 1197132, 1272714, 1315616, 1303990. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL11093470, 1117213, 1257198, 1295943. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL11012629, 1012445, 1016966, 1073582, 1292039, 1305544, 1304507, 1362093. వైజాగ్ - మధురవాడ; PI93SGL11086246. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL10937831, 1246171, 1347971. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL10986237, 1075462, 1367692. (21-05-25) అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL10937708, 1109391, 1151775. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL10992815, 1021435, 1061911, 1169582, 1273448, 1286995, 1359124. వైజాగ్ - పెందుర్తి; PI92SGL11008201, 1041718, 1071101, 1070434, 1147543, 1276130, 1312346, 1363682, 1363478, 1363870. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL10995287, 1007597, 1170806, 1328448, 1328270, 1322063, 1339002. విఝియనగరం - ఫోర్ట్ ఏ జి రోడ్; PBX1SGL10585025, 0661026, 0971212, 0994622, 0994906, 0989129, 0994244, 1006995, 1076817, 1137196, 1137549, 1361004. విజయనగరం - ఎంజి రోడ్; PCZ4SGL11227577, 1343794.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# రైతులకు అండగా వైఎస్సార్సీ

## - రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి



**మద్దిపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం కళ్లు మూసుకుపోయి రైతులను పట్టించుకోకుండా గాలికి వదిలివేసిందని రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రకాశం జిల్లా మండలంలోని వెల్లంపల్లి గ్రామంలోని పొగాకు వేలం కేంద్రానికి వచ్చి అక్కడ పొగాకు కొనుగోళ్లు జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించి రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి మరి ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పొగాకు రైతులే కాకుండా, వరి పండించిన రైతులు, మిర్చి పంట వేసిన రైతులు శనగలు పంట వేసిన రైతులు చాలా కష్టాలు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో వైఫల్యం చెందినందువలన రైతులు నష్టపోతున్నారని అన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పొగాకు రైతులు పడుతున్న కష్టాలను గత సంవత్సరం పొగాకు కొనుగోళ్లు ఏ విధంగా జరిగాయి. ప్రస్తుతం ఏ విధంగా జరుగుతున్నాయి అన్న అంశాలను రైతులతో మాట్లాడి తెలుసుక్కోవడానికి వెల్లంపల్లి వేలం కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కోస్తా జిల్లాలో వరి పంట వేసిన రైతులు కానీ, పత్తి పంట వేసిన రైతులు గాని మిర్చి రైతులు కానీ పొగాకు పంట వేసిన రైతులు కానీ, కంది పంట వేసిన రైతులు కాని ఏ ఒక్కరూ ప్రశాంతంగా లేరని అన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర రాకపోగా ఆదుకోవాల్సిన కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయా పంటల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ఈ క్రమంలో ప్రకాశం, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలలో పొగాకు పంట వేసిన రైతులకు అదే పరిస్థితి వచ్చిందని అన్నారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తమ పార్టీ నిలిచిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం పొగాకు పంట దిగుబడి 150 మిలియన్ కేజీల పొగాకు పంట పండిందని ఈ రోజుకు ఒక్క మిలియన్ కేజీలు కూడా కంపెనీలు కొనని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

గత సంవత్సరం కేజీ పొగాకు ధర రూ.360 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం కేవలం రూ.250 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఒక్క ఎకరా పొగాకు పంటకు సుమారుగా రెండున్నర నుండి మూడు లక్షల రూపాయలు వరకు ఖర్చులు అవుతాయని కౌలుకు తీసుకున్న రైతుకైతే మరో యాభైవేల రూపాయలు అదనంగా అవుతాయని అన్నారు.

# సింహాచలం ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచారం

**విశాఖపట్టణం, ఏప్రిల్ 30: ప్రభాతవార్త** సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు.

## సింహచలం ఘటన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సింహాచలంలోని రూ. 300 క్యూ లైన్ లో జరిగిన దుర్ఘటనపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.

మంగళవారం కురిసిన భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం మరి కొంతమందికి గాయాలు అవ్వడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. గాయపడిన వారికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బాధితుల

# సింహాచలం దుర్ఘటన దురదృష్టకరం

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.. సింహాచలంలో గోడ కూలడం మూలంగా క్యూ లైన్ లో ఉన్న ఎనిమిది మంది భక్తులు మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.ఆ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. చందనోత్సవ సమయాన ఈ దుర్ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించాను.

## సింహాచలంలో గోడకూలిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన హోంమంత్రి అనిత

**సచివాలయం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** గోడ కూలిన ఘటన జరిగిన వేంటనే హుటాహుటిన రంగంలోకి దిగిన హోంమంత్రి వంగలపూడి అనిత,రాత్రి 3గంటల సమయంలో మృతదేహాలు వెలికి తీసేందుకు స్వయంగా రంగంలోనికి దిగిన మంత్రి అనిత,సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలిస్తూ స్వయంగా పర్యవేక్షణ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్ ఆదేశాలతో పర్యవేక్షిస్తున్నారు.

## సింహాచలం ఘటన దురదృష్టకరం - మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** సింహాచలం శ్రీ లక్ష్మీ వరాహ నరసింహ స్వామి ఆలయంలో గోడ కూలి ఎనిమిది మంది భక్తులు మరణించిన ఘటన దిగ్భ్రాంతికరమని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు కొలుసు పార్థసారధి వ్యాఖ్యానించారుఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనలో గాయపడిన వారికి ప్రభుత్వం పూర్తిస్థాయి వైద్య సేవలు అందిస్తోందన్నారు.

పవిత్రమైన చందనోత్సవంలో పాల్గొనడానికి వేలాది మంది భక్తులు ఉత్సాహంగా వస్తున్న వేళ ఇటువంటి ఘటన జరగటం బాధాకరం.

ప్రభుత్వం బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియచేసారు.

వార్త

న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.

-తిరుక్కురళ్

# అష్ట దిగ్బంధం !


దాయాది దేశాల మధ్య యుద్ధం తథ్యమని దాదాపు ఖాయమని తెలిపోయింది. భారత్‌తో తలపడక తప్పదని ముందస్తుగానే పాక్ యుద్ధ వ్యూహాన్ని అమలు చేస్తోంది. సిమ్లా ఒప్పందం రద్దు చేసుకున్నట్లు ప్రకటించింది. సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరించింది. వాటి కవ్వింపు చర్యలను భారత్ నిలువరిస్తోంది. ఫిరంగులు గర్జిస్తున్నాయి. పాక్ దుష్కృత్యాలకు ఎదురు వ్యూహం చేయడం భారత్‌కు తప్ప లేదు. ఒకవైపు పాక్‌కు భయాందోళనలు ఉన్నా మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌ను రెచ్చగొట్టే ప్రసంగం మానలేదు. పహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యలను దాదాపు అగ్రదేశాలు సైతం ఖండించాయి. చైనా ఒకటే వారి పట్ల మెతక వైఖరి వహిస్తోంది. పహల్గాం దుశ్చర్యకు దీటైన సమాధా నం ఇచ్చేందుకు ప్రధాని మోడీ భేటీలో త్రివిధ దళాలు సర్వ సన్నద్ధులవుతున్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిస్తూ ప్రధాని నిర్ణయం తీసుకున్నారు. తాజా వ్యవహారంలోనూ శత్రు దేశం ఉగ్రవాదం జోలికి పోబోమని రాజీకి వచ్చే వరకు భారత్ పట్టు విడచేటట్లులేదు. దేనికైనా సిద్ధమన్న పాక్ అధినేత ష హబాజ్ ఒకపక్క బింకం ప్రదర్శిస్తూనే, మరో పక్క ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనీ గుటెరస్ జోక్యం కోరుతున్నారు. ఆయన అంగీకరించారు కూడా. దేశ జనులంతా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్న ఈ దశలో ఎవరేం చెప్పినా భారత్ వెనుకడుగు వేసే పరిస్థితి. కేంద్ర హోం సెక్రటరీ పారా మిలటరీ చీఫ్‌తో కూడా సమాయత్తత గురించి భేటీ అయ్యారు. సరిహద్దు గ్రామాల ప్రజల భద్రత కోసం బంకర్లు నిర్మించారు. బ్రిటన్ పార్లమెంటు, కొన్ని దేశాల పార్ల మెంట్లు, కాశ్మీర్ అసెంబ్లీతోసహా చాలా దేశాలు మొన్నటి ఉగ్రవాద చర్యలను ఖండించాయి. భారత్ తన ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. గగనతల నిషేధం, భారత్‌లో పాక్ పౌరుల ఏరివేత, అట్టారీ వాఘా సరిహద్దుల మూసివేత వంటి చర్యలు చేపట్టింది. ఒకపక్క యుద్ధ వ్యూహం అమలు చేస్తూనే మరోపక్క పాక్‌ను ఆర్థికంగా బలపడనీయకుండా ప్రయత్నాలు చేస్తోంది. పాక్‌కి మంజూరు చేసిన 7 మిలియన్ డాలర్ల ప్యాకేజీని బెయిల్ ఔట్ చేయొద్దని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసింది. సదరు నిధులను పాక్ ఉగ్రవాద విస్తరణ కార్యకలాపాలకే వినియోగిస్తోం దని స్పష్టం చేసింది. ఇంత క్రితం ఉగ్రవాద నివారణ కోసం అమెరికా అందించిన నిధులను పాక్ ఉగ్రవాద కార్యకలాపాలకే వినియోగిస్తోందని తెలిసి ఆ నిధులను ఆపేసిందన్న విషయాన్ని ఏకరువు పెట్టారు. ఇదిలా ఉంటే ఇన్నాళ్లూ అమెరికా పశ్చిమ దేశాల కోసమే తాను ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నట్లు, చెత్త పనులు చేస్తున్నట్లు పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ బహిరంగంగానే అంగీకరించారు. ఆది నుంచిఉగ్రవాదుల శిక్షణ విషయమై అనేక సార్లు, అనేక సందర్భాల్లో బుకాయించిన పాక్ భారత్ కత్తి ఎత్తి పెట్టేసరికి పాక్ నేతల నోటినుంచి నిజాలు తన్నుకుంటూ వచ్చేసాయి. ఆ నేపథ్యంలోనే నెల రోజుల క్రితం ముజా హిదీన్‌లు కాశ్మీర్‌పై దాడిచేసే అవకాశం ఉందన్న హెచ్చరికలు ఆ దేశ ఆర్మీ పాక్‌చీఫ్ నోట వినవచ్చాయి. ఆ తర్వాత కాశ్మీర్ తమ వశమవుతుందనికూడా ఆ హెచ్చరికల్లో ఉంది. దాదాపు చాలా దేశాలు భారత్‌లో జరిగిన పెహల్గాం దుశ్చర్యను ఖండిస్తుంటే, కొన్నిదేశాలు మాత్రమే అవకాశవాదంతో మాట్లాడుతున్నాయి. నియంత్రణరేఖకు ఆవల పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నిర్వహిస్తోందని పాక్‌కు వ్యతిరేకంగా భారత్ ఏనాడో ఆరోపించింది.కానీ ఎటూస్పందన లేదు. తమ వద్దనున్న 130అణు బాంబులు భారత్ పై ఎక్కుపెట్టామని, ఎటు పక్కనుంచి ఇటు పక్కకు ఏ నిమిషంలో పేలుతాయో చెప్పలేమన్న ధోరణిలో పాక్ మంత్రి హనీఫ్ అబ్బసీ బాహటంగానే హెచ్చరించారు. పరోక్షంగా భారత్ పై కాలు దువ్వుతున్నట్లుగానే కనపడుతోంది. సీమాంతర ఉగ్రవా దాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌ను చూసి క్షమించే పరిస్థితి లేదు. దానికితోడు ఇప్పుడు విపక్షాలతో సహా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు లభించింది. ఉగ్రవాదంపై పోరాటంలో జవాన్లకు పూర్తిస్వేచ్ఛగా వ్యవహరించాలని ప్రధాని ఆదేశించారు. ఉగ్రవాదులకు జన్మలో మర్చిపోలేని గుణపాఠం చెప్పితీరాల్సిందే. ఇది ఇప్పుడు అందరి నోట వినిపిస్తున్న మాట. ఇదే సందర్భంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా మోడీతో సమావేశం అయ్యారు. పాక్‌తో పోరులో ఏమాత్రం తగ్గవలసిన అవసరం లేదని సూచించినట్లు తెలుస్తోంది. ప్రధానితో బిఎస్ఎఫ్, ఎస్ ఎస్పీ ,అస్సాం రైఫిల్స్, కీలక దళాలు కూడా ఈ భేటీలో పాల్గొనడం విశేషం. భారత్ నుంచి పాక్‌ను ఎదుర్కొనే తరుణం లాంటి దౌత్యపరమైన చర్చలు జరగలేదు. కాశ్మీర్‌లో 45 పర్యాటక ప్రాంతాలు దాదాపు మూసివేసారు. బుధవారం ఉదయంనుంచీ వరుసగా జరిగిన జాతీయ భద్రతా వ్యవ హారాల కేబినెట్ సమావేశాల్లో భవిష్యత్ కార్యాచరణ మీదనే చర్చ సాగినా పాలనాసంబంధిత వివరాలనే బయటకు విడుదల చేయడం వెనుక సస్పెన్స్ ఉందని అర్థమవుతుంది. జూలైలో జరిగే అమర్‌నాథ్ యాత్రకు ముందే ఉగ్ర చర్యలకు చెక్ పెట్టాలనే యోచన చేస్తున్నట్టు సమాచారం. కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రవాద దాడులు జరిగే అవకాశముందని నిఘా వర్గాలు వెల్లడి చేస్తున్నందున ఆ సందర్భంలోనే యుద్ధవ్యూహాలు అమలు చేసేందుకు భారత్ సైన్యం ముందుకురుకుతోంది. భారత నావికాదళం అయితే తమ ప్రతాపం చూపించేందుకు ఆరాటపడుతోంది.

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు. గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.



సోక్రటీస్

# ఉపాధి పనుల నిధుల్లో కోత

**లిబ్టెక్ ఇండియా సంస్థ 2024ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన సర్వే రాష్ట్రంలోని 27 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో ఉపాధిపని తగ్గిందని, ప్రతికుటుంబం సగటున 6 శాతం పనిదినాలు కోల్పోయింది. ఇదేపరిస్థితి అనేక రాష్ట్రాల్లో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఉపాధిపనుల ఎడల కూలీల్లో విముఖత ఏర్పడి, పనులకు వెళ్లేవారి సంఖ్య తగ్గుతూ ఉంది. కేంద్ర ప్రభుత్వానికి కావాల్సింది ఇదే. ఉపాధి కూలీల వెడల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, జాబ్కార్డుకి దరఖాస్తు చేసుకున్న అందరికీ పనులు కల్పించాలి. కనీస వేతనం 500 రూపాయలు ఇవ్వాలి. పనిచేసే ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. స్త్రీ కూలీల అవసరాలకు అనుగుణంగా వారికి ఏర్పాట్లు చేయాలి. ప్రతివారం వేతనాలు చెల్లించాలి. ఇందుకోసం ఉపాధి కూలీలు ఉద్యమించాలి.**

బొల్లిముంత సాంబశివరావు

పేదల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చి వారి జీవితాల్లో వెలుగును నింపేందుకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిపథకాన్ని ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నట్లు యూపీఏ, ఎన్డీఏ కూటమి పార్టీలు ప్రచారం చేసుకుంటున్నాయి. ఆచరణలో మాత్రం పథకాన్ని నిర్వీర్యం చేసే విధానాలనే అమలు చేశాయి, చేస్తున్నాయి. యూపీఏ ప్రభుత్వంతో ప్రారంభమైన ఈవిధానం, ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో తీవ్రమైంది. మోడీ నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వం పని దినాలు తగ్గించటం,బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించటం, కూలీలకు వేతన బకాయిలుపెట్టటం, కూలీల హాజరుకు నిబంధనలు వంటి చర్యలతో ఉపాధి పనులనుంచి కూలీలు తప్పుకునేలా చేసిపథకాన్ని నిర్వీర్యం చేయదలచింది. దేశ వ్యాప్తంగా గ్రామీణ ఉపాధి పథకం జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలు 15కోట్ల,3లక్షలమంది. యాక్టివ్ కార్డులు కలిగిన వారు 8కోట్ల, 18లక్షలమంది. మొత్తం కూలీలు 25 కోట్ల, 92లక్షలమంది. యాక్టివ్కూలీలు11 కోట్ల, 66 లక్షలు. ఈ పథకం ద్వారా గ్రామీణ పేదలకు కొంతమేర పనులు దొరుకుతున్నాయి. ఈపథకం పనుల్లో 45శాతం మహిళలు ఉపాధి పొందుతున్నారు. కోవిడ్ కాలంలో పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చిన పేదలకు ఈపథకమే ఉపాధి పనులు కల్పించింది. పథకం ప్రారంభమైన దగ్గర నుంచి, దాన్ని నీరుకార్చే విధానాలు పాలకులు చేపట్టారు. నేడు ఎన్డీఏ ప్రభుత్వం ఒకపద్ధతి ప్రకారం పథకాన్ని బలహీనపర్చటానికి అన్నివిధాల ప్రయత్నిస్తున్నది. సమయానికి వేతనాలు జమచేయటం లేదు. చట్టప్రకారం 15 రోజుల్లో వేతనాలు జమచేయకపోతే, రోజువారి లెక్కలప్రకారం పరిహారం ఇవ్వాలి. దీన్ని అమలు జరపటంలేదు. ఆధార్ నంబర్ లాంటి సాంకేతిక అంశాలను అడ్డుపెట్టుకుని పథకాన్ని నీరుగారుస్తున్నది. జాబ్‌కార్డుకి, బ్యాంకు అకౌంట్‌కి ఆధార్ అనుసంధానం చేయటం, పేర్లు, పుట్టిన తేదీల్లోని వివరాలు సరిపోకపోవటం లేదంటూ 6కోట్ల, 70 లక్షల మందిని ఉపాధి పథకానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దూరం చేసింది. చాలామందికి తమ పేర్లు జాబితాలో ఎందుకు లేదో కూడా తెలియదు. 71 శాతం మంది కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందించలేకపోయింది. బెంగాల్ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఉపాధి పనులు నిలిచిపోయాయి. ఈ పథకం అమలు కోసం రాష్ట్రాలకు నిధుల విడుదలలో కేంద్రం వివక్షచూపుతున్నది. ఎన్డీఏకి వ్యతిరేకమైన తెలంగాణ, తమిళనాడు, బెంగాల్, కేరళ రాష్ట్రాలకు నిధుల విడుదలలో తీవ్రజాప్యం చేస్తున్నది. బెంగాల్ రాష్ట్రానికి గత మూడు సంవత్సరాలుగా ఒక్కరూపాయి విడుదలచేయలేదు. పథకానికి కూడా నిధులు తగ్గిస్తూఉంది. 2021-22బడ్జెట్లో 98 కోట్లు కేటాయించిన కేంద్రం, 2022-23 బడ్జెట్లో 73 వేల కోట్లు, 2023-24లో 61కోట్లు మాత్రమే కేటాయించింది. సాధారణ ఎన్నికల దృష్ట్యా ప్రయోజనం పొందేందుకు 2024-25లో 86వేలకోట్లు కేటాయించింది. నిధులు తగ్గింపు ద్వారా ఉపాధి పథకాన్ని అడ్డుకోవాలనిచూస్తున్నది. గ్రామీణ ఉపాధిహామీ పథకం పనిదినాల్లో కేంద్రప్రభుత్వం భారీగా కోతపెడుతున్నది. 2025-26 ఆర్థికసంవత్సరానికి12 కోట్లపనిదినాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కోరగా,6.5కోట్లపని దినాలు మంజూరు చేసింది. గత ఆర్థికసంవత్సరం 8కోట్ల పనిదినాల కేటాయింపు జరిగింది. దీన్ని గమనిస్తే పనులు పెంచకపోగా తగ్గించటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 2023-24లో 21.50 కోట్ల పని దినాలు కేటాయించగా, 2024-25లో 8కోట్ల పనిదినాలు మాత్రమే కేంద్రం కేటాయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 12 కోట్ల పనిదినాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా, 6.5 కోట్లపనిదినాలనే మంజూరు చేసింది. భారీగా రెండు రాష్ట్రాల్లో ఉపాధి పని దినాలు తగ్గిపోయాయి.కేంద్రం నుండి రాష్ట్రాలకు రావాల్సిన ఉపాధి పనుల బకాయిలు 26 వేలకోట్లు. దీన్ని రాజ్యసభలో సిపియం సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రగ్రామీణ అభివృద్ధి మంత్రిత్వశాఖ ఇచ్చిన సమాధానంలో చెప్పటం జరిగింది. ఈమొత్తంలో కార్మికుల వేతనాల కింద 15,277 కోట్లు,పాలనాపరమైన ఖర్చులకింద 10,820 కోట్లుగాఉంది.



2025 మార్చి21 నాటికి కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన బకాయిల వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు 2,030.47 కోట్లు, కేరళ 1,055.82 కోట్లు, రాజస్థాన్‌కు 2,129.51 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు 3,668.29కోట్లు, మధ్యప్రదేశ్‌కు 1,151.35 కోట్లు, తమిళనాడుకి3,725.11 కోట్లు, మహారాష్ట్రకి 2,825.46కోట్లు, కర్ణాటకకి 609.98 కోట్లు, ఒడిశాకు 586.68 కోట్లు, బీహార్కి 2,849.35 కోట్లు, జార్ఖండ్‌కి 662.88 కోట్లు, తెలంగాణ 577.89 కోట్లు, అస్సాంకి 538.47కోట్లు, ఛత్తీస్‌గఢ్‌కి 586.82 కోట్లు, పంజాబ్‌కి 243.84కోట్లు, హిమాచల్‌ప్రదేశ్‌కి 292.13 కోట్లు, హర్యానాకి 161.34 కోట్లు కేంద్రం ఇవ్వవలసిన బకాయిలున్నాయి. కనీస వేతనచట్టంలో వ్యవసాయ కూలీలకు ఇచ్చేవేతనాలు ఉపాధికూలీలకు ఇవ్వటం లేదు. 2024-25 సంవత్సరంలో కనీస ఉపాధి కూలి 300 రూపాయలు కాగా, 2025-26 సంవత్సరంలో 307 రూపాయలుగా ఉంది. పెరుగుదల 7రూపాయలు మాత్రమే. నేటి నిత్యావసర ధరల దృష్ట్యా ఈవేతనం సరిపోదు. కనీసం 500 రూపాయల వేతనం ఉండాలి. దేశంలోని చాలారాష్ట్రాల్లో నెలలతరబడి కూలీలకు వేతనాలు అందక కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఆంధ్రప్రదేశ్లో 47 లక్షల కుటుంబాలకు చెందిన 75 లక్షల మందికి ఉపాధి పనులే జీవనాధారం. వీరికి 60 రోజులపైగా వేతనాలు అందలేదు. ఇన్నిరోజులు వేతనాలు అందకపోవటంతో కూలీల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతూ వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. లిబ్టెక్ ఇండియా సంస్థ 2024ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన సర్వే రాష్ట్రంలోని 27 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో ఉపాధిపని తగ్గిందని, ప్రతికుటుంబం సగటున 6 శాతం పనిదినాలు కోల్పోయింది. ఇదేపరిస్థితి అనేక రాష్ట్రాల్లో ఉంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఉపాధిపనుల ఎడల కూలీల్లో విముఖత ఏర్పడి, పనులకు వెళ్లేవారి సంఖ్యతగ్గుతూ ఉంది. కేంద్రప్రభుత్వానికి కావాల్సింది ఇదే. ఉపాధికూలీల వెడల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, జాబ్కార్డుకి దరఖాస్తు చేసుకున్న అందరికీ పనులు కల్పించాలి. కనీస వేతనం 500రూపాయలు ఇవ్వాలి.పనిచేసే ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి. స్త్రీకూలీల అవసరాలకు అనుగుణంగా వారికి ఏర్పాట్లు చేయాలి. ప్రతివారం వేతనాలు చెల్లించాలి. ఇందుకోసం ఉపాధికూలీలు ఉద్యమించాలి. •

# తాగునీటి కష్టాలు తీరేదెన్నడు?

డాక్టర్ మోటె చిరంజీవి

ఒకప్పుడు ఊళ్లో ఉన్నటువంటి ప్రజలంతా మంచినీళ్ల బాయి కాడికి వెళ్లి, బాయినీళ్లు తాగే వాళ్ళం.తర్వాత నల్లా నీళ్లు తాగడం ఆరంభించాం. తరువాత మినరల్ వాటర్‌కి అలవాటుపడ్డారు. ఇప్పటికీ కొన్నిచోట్ల నల్లా ద్వారా వచ్చే నీటినే పట్టుకొని మంచినీటిగా తాగుతున్నారు ప్రజలు. చాలావరకు గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని, వాటిద్వారా మినరల్ వాటర్‌ను తాగుతున్నారు. అంతలా మినరల్ వాటర్‌కు అలవాటు పడ్డారు. క్యాన్ల ద్వారా తీసుకపోయే వాటర్‌పోయి, వాటర్ బాటిల్స్ ద్వారా నీటిని తాగుతున్నారు. ఈ బాటిల్స్‌కూడా 200 ఎంఎల్, 500 ఎంఎల్, 1లీటర్, 2లీటర్స్,5లీటర్స్, 20లీటర్స్‌గా అందుబాటులో ఉన్నాయి.ఆయా కంపెనీలను బట్టి మినరల్ వాటర్ లీటర్‌కు రూ.20 నుండి రూ.1500 వరకు ప్రజలు కొనుక్కొని తాగుతున్నారు. నీటి వ్యాపారం కాసుల వర్షం కురిపిస్తుంది. విచ్చలవిడిగా ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటిశుద్ధి పేరుతో సాధారణ నీటిని నింపి ప్రజల గొంతును తడుపుతున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి ప్రమాణాలకు పాతరేస్తున్నారు. అత్యధిక శాతం కుటుంబాలు మినరల్ వాటర్ తాగడానికి అలవాటు పడడం వ్యాపారులకు వరంగా మారింది. గ్రామస్థాయి నుండి పట్టణస్థాయి వరకు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌నే తాగుతున్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో సుమారు 1000 నుంచి ఈ 2000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓ ప్లాంట్లు గ్రామీణ స్థాయిలో తక్కువగాను,పట్టణ స్థాయిలలో ఎక్కువగానుఉన్నాయి. నీటి శుద్ధి పేరుతో గ్రామస్థాయిలో అయితే రూ.10మించకుండా, పట్టణాల్లో అయితే లీటర్‌కు రూ.15 చొప్పున సరఫరా చేయగా వేసవిలో రూ.20కి పెంచి విక్రయించారు.పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు,ప్రతి డివిజన్‌కు పదుల సంఖ్యలో ఆర్వో ప్లాంట్‌లు పుట్టుకొచ్చి నీటి వ్యాపారం జరుపుతున్నారు. చాలా చోట్ల అనుమతి లేకుండానే నీటిని విక్రయిస్తున్నారు.

నీటి శుద్ధి పేరిట వ్యాపారం చేస్తున్నటువంటి వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అంటున్నారు జనం.ఆర్వో (రివర్స్ అస్మసిస్) ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా శుద్ధ నీటిపేరుతో మోసం చేస్తున్నారు. మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ అర్హతకలిగిన వారిని టెక్నీషియన్‌గా నియమించాలి. పీహెచ్ (పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) స్థాయి పదికంటే తగ్గకుండా చూడడంతో పాటు క్యాల్షియం, మెగ్నీషియం ఎంత మోతాదులో ఉందో గమనించాలి.



శుద్ధి చేసిన నీటిలో టీడీఎస్ (టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) స్థాయి గరిష్టంగా లీటర్‌కు 500 మిల్లీ గ్రాములలోపు ఉండాలి. టీడీఎస్ సమతుల్యత పాటించకుండా నిర్దేశిత స్థాయిలో నీటిశుద్ధి చేయకుండానే నీటిని అమ్ముతున్నారు.తాగునీటిలో టీడీఎస్‌లో లెడ్,ఫ్లోరిన్, నైట్రేట్, క్లోరైడ్ వంటివి స్థాయి ఎక్కువగా ఉంటే దీర్ఘకాలంలో కాలేయం, జీర్ణకోశ,నరాల సంబంధిత వ్యాధులు వచ్చేప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత 70 సంవత్సరాల్లో ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా,నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది.ప్రైవేటు కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మడం అంటే అది మానవ జీవనానికి ఇబ్బందే.

75శాతం వరకు నీటి వ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాలు, అమెరికా బహుళ జాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్ పరం చేయాలని ఒత్తిడి తీసుకు వచ్చి విజయం సాధించాయి.2002లో భారత ప్రభుత్వం జాతీయ జల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. జల విధానం రాకముందే భారత దేశంలో 1990లో జలవనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇదే సంవత్సరం పార్లే కంపెనీ మన దేశంలో బిస్లరీ పేరుతో వాటర్ బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం మనదేశంలో సుమారు 3000 వరకు అనుమతి పొందిన ,12 వేలవరకు అనుమతి పొందని వాటర్ బాటిల్ కంపెనీలు ఉన్నాయని అంచనా ఉంది. ఇవేకాక పెప్సీ,కోకోకోల వంటి బహుళ జాతి కంపెనీలు బ్రాండ్లతో నీటి వ్యాపారం చేస్తున్నారు. 2022 సంవత్సరంలో రూ.43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా,2024 నాటికి రూ.50వేల కోట్లకు పైగా నీటివ్యాపారం జరుగుతుందని అంచనాఉంది. ప్రకృతి సహజమైన నీరు సకల ప్రాణులకు ఏ విధంగా లభిస్తుందో, వాటర్ ప్లాంట్ ద్వారా కూడా సహజ సిద్ధమైన వాటర్ మాదిరిగా లభించేలా ఆర్వో ప్లాంట్ల పైన అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. వాటర్ ప్లాంట్ ద్వారా తాగునీటిని అధికరేట్లకు సరఫరా చేస్తున్నటువంటి వారిపై ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకున్నప్పుడే శుద్ధమైన నీటిని ప్రజలకు అందించగలుగుతాం. పాలకులు కూడా గ్రామ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యను అధిగమించడానికి ఉచితంగా మంచినీటిని సరఫరా చేసేందుకు ఉచితంగా సరఫరా చేసే మినరల్ వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. నల్లాల ద్వారా విడుదల చేసేటువంటి నీటిని శుద్ధిచేసి ప్రతి ఇంటికి సరఫరా చేయాలి. అధికంగా మొక్కలు పెంచుతూ, పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడు మాత్రమే నీటికాలుష్యం తగ్గి,శుద్ధ మైన నీరు ప్రజలకు అందుతుంది. •

# ప్రజావాక్కు



### ఐక్యరాజ్యసమితి జోక్యం అవసరం

భారత ప్రభుత్వం పహల్గామ్ దాడికి కారణమైన వారిపై కఠినంగా బదులు తీర్చుకునేందుకుత్రివిధ దళాధిపతులకు సంపూర్ణ స్వేచ్ఛను ఇచ్చింది.వీరు కార్యాచరణను ఎప్పుడు మొదలు పెడతారో ఇంకా నిర్ణయం తీసుకోవాలి. అటు పాకిస్థాన్ కూడాయుద్ధానికి సన్నాహాలు చేస్తోంది. చైనా, తుర్కియే దేశాలు ఇప్పటికే పాక్ కు అండగా ఉంటాయని హామీలు ఇచ్చాయి.యుద్ధం అంటే మాటలుకాదు. ప్రాణ నష్టం, ఆస్తినష్టం అపారంగా ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా కుంటుపడతాయి.మిగిలిన స్నేహ బంధం ఉంటే అదికూడాతెగిపోతుంది.అణుయుద్ధ పర్యవసానాలు ఎంత ఘోరంగాఉంటాయో జపాన్‌లోనిహిరోషిమా, నాగసాకిలు ప్రత్యక్ష సాక్షులు.భారత్ మన సైనికులకు యుద్ధానికి సంబంధించి పూర్తి అధికారాలు యిచ్చినా, ఫలితాల బాధ్యత అంతా ప్రభుత్వానిదే. యుద్ధాలలో గెలుపు ఓటమిలను పక్కన పెడితే అయ్యేది మాత్రం సర్వనాశనమే.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అబల కాదు సబల

దేశ స్వాతంత్ర్యం కోసం వీరనారీమణులు ప్రాణాలు సైతం పణంగా పెట్టిన సందర్భాలు అనేకం.ఇంటా బయటా పెను సవాళ్లను ఎదుర్కొని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కూడా అమ్మాయిలదే పై చేయిగా ఉంటోంది. మగవారి విజయం వెనుక స్త్రీ పాత్ర ఉంటుందన్న విషయం జగమెరిగిన సత్యం. ఇక కుటుంబ వ్యవహారాల్లో కూడా ఓర్పు,నేర్పు, సహనం, చాకచక్యంగా నిర్ణయాలు తీసుకోవడంలో అబలకాదు, సబల అని నిరూపించుకుంటున్నారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలి

వేసవిలో ఉష్ణోగ్రతల తాకిడికి, వడగాలులు వంటి వాటి నుండి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా విజ్ఞానానికి సంబంధించిన వినోదానికి సృజనాత్మకతకు, సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలుపాటలు డ్రాయింగ్ వంటిసబ్జెక్టులను కొంత జ్ఞానం సంపాదించడానికి గాను ప్రత్యేకక్లాసులు అవసరం. విద్యార్థులకు ఆసక్తికలిగిన నైపుణ్యాలను పెంచుకోవడానికి ప్రతి గ్రామంలో వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### ఆదర్శ నేతలు అవసరం

నిజమే లోక్‌సభ స్పీకర్‌గా విధులు నిర్వర్తించిన సోమ్‌నాథ్ చటర్జీ లాంటి నేతల అవసరం ఉంది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి సుప్రీంఅధికారాలను వికట్టహాసం చేస్తూ మాట్లాడారు. తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్ఎన్ రవి వ్యవహారం ముదిరి పాకానపడడంతో సుప్రీం తమసంపూర్ణ అధికారాలను ఉపయోగించుకొని బిల్లులు పాస్ అయ్యేట్టు చూసారు. అందులో తప్పేమీ రాజ్యాంగం తమకు కల్పించిన అధికారాలను వాడుకోవడం కూడా ఉప రాష్ట్రపతి మనసులో తప్పు అయితే ఎట్లా పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పని చేసినప్పుడు కూడా ఇదే రాజకీయ పోకడలకు ఉపరాష్ట్రపతి శ్రీకారంచుట్టారు. అయితే ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటి? ఉపరాష్ట్రపతి కానీ గవర్నర్ కానీ ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉండాలి తప్ప రాజకీయ పోకడలకు పోకూడదు. ఆదర్శ భావాలు కలిగిన నేతలను ఈ దేశం చూసింది కావున ఇప్పుడు అలాంటి నేతల అవసరం ఉంది.

- భారత అవినాష్, జనగామ

### ఉద్యోగుల విన్నపం

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సమ్మర్‌లో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సమ్మర్ కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తుంది. వికలాంగులైనలెక్చరర్స్, టీచర్స్ గురుకులాలలోనూ పాఠశాల కళాశాలలోనూ సబ్జెక్టులు బోధిస్తున్నారు. ఇంటర్మీడియేట్ ఫెయిల్ అయిన వారికి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాలలో సమ్మర్ క్యాంపలలో వేసవి సెలవులలో అదనపు విధులు నిర్వహిస్తున్న వికలాంగులైన లెక్చరర్స్ టీచర్స్‌కు అదనపు విధుల కింద పరిక నుంచి అదనపు ఎర్నుడు లీవ్స్‌లలో వీరికి టీఏ, డీఏలు, అదనపు అలవెన్స్‌లు మంజూరు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పెరుగుతున్న అపరిష్కృత కేసులు


ఏపి రాష్ట్ర హైకోర్టు, ఏఎన్‌యు నిర్వహించిన కార్యకలాపాల వివరాల ప్రకారం దేశంలో అపరిష్కృత కేసుల సంఖ్య ఐదు కోట్లకుదాటడం ఆందోళన కలిగిస్తుంది. సమాజంలో వ్యక్తుల మధ్య సంఘీభావం పూర్తిగా కొరవడటం, ప్రతీకారధోరణి, ఆధిపత్య ధోరణి, అమానుష చర్యలు చాలా వరకు కేసుల పెరుగుదలకు కారణం. గ్రామ స్థాయిలోనే పెద్దల సమక్షంలో వివాదం తేల్చుకోవచ్చు. పంతాలు,పట్టింపులు ఎక్కువై పైస్థాయికి వెళ్తున్నారు. ధనం,కాలం, శ్రమపూర్తిగా ఇరుపక్షాలకు నష్టమే. వివాదం లేకుండా ప్రవర్తించడం సమస్యను జటిలం చేస్తుంది.

-కె.రామకృష్ణ, హైదరాబాద్

# కార్మికుల హక్కుల విజయం మేడే

వీరబోయిన రామాంజనేయులు యాదవ్

శ్రామికులు శ్రమ దోపిడీకి చరమగీతం పాడి, కార్మికులు తమ హక్కుల కోసం చేసిన సుదీర్ఘ, నిరంతర పోరాటాల త్యాగాల విజయం ఈ మేడే. శతాబ్దాల తరబడి అణచివేతకు గురైన శ్రామికవర్గం 20 గంటల పని భారం విముక్తి నుండి 8గంటల పనిదినాలు సాధించి తమ హక్కులు సాధించుకున్న విజయాల సందర్భంగా ప్రపంచ కార్మిక లోకం మొత్తం మే 1వ తేదీని ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటుంది. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా అమెరికా, ఐరోపా దేశాల్లో అనేక పెద్ద పరిశ్రమలు స్థాపించబడ్డాయి. దీంతో పెట్టుబడిదారులు, కార్మికులు రెండు వర్గాలుగా ఏర్పడ్డాయి. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అని కార్ల్‌మార్క్స్ ఇచ్చిన నినాదం యావత్ ప్రపంచం మొత్తం కార్మికులను ఉత్తేజపరిచి పోరాటాన్ని మరింత ముందుకు నడిపించింది. అమెరికా చికాగో నగరం, హేమార్కెట్ స్క్వేర్లో 1886 మే 1న పెద్దఎత్తున కార్మికులు సమ్మె చేపట్టి పని గంటలు 20నుండి 8 గంటలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆగ్రహించిన పెట్టుబడిదారులు, పోలీసులతో కలిసి మే 4న కార్మికులపై కాల్పులు జరపగా కార్మికులు కొందరు ప్రాణాలు వదిలారు. దీనితో ప్రపంచ కార్మికులు మొత్తం ఉద్యమించారు. 1889 పారిస్లో జరిగిన రెండవ అంతర్జాతీయ సమావేశంలో హే మార్కెట్ అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు గుర్తుగా 'అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా' గుర్తించారు. చికాగోలో హే మార్కెట్ స్క్వేర్లో కార్మికుల స్మారక చిహ్నం ఏర్పాటు చేశారు. భారత దేశంలో 1923 మే 1 మద్రాస్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరిపారు. భారతదేశంలో కార్మికుల హక్కులను పరిరక్షించడానికి అనేక చట్టాలు వచ్చాయి అవి: కనీస వేతన చట్టం (1948),వేతనాల చెల్లింపుల చట్టం (1936), పారిశ్రామిక వివాదాల చట్టం (1947), కార్మిక సంఘాల చట్టం (1926), పారిశ్రామిక ఉపాధి చట్టం (1946), వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన చట్టం (1976), బాల కార్మిక నిరోధక చట్టం (1996), మెటర్నిటీ బెనిఫిట్ చట్టం (1961), కార్మాగారాల చట్టం (1948), ప్లాంటేషన్ కార్మికుల చట్టం (1951), గనుల చట్టం (1951), బోనస్ చెల్లింపుల చట్టం (1965), అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం (1979), మోటార్ రవాణా కార్మిక చట్టం (1961). భారత రాజ్యాంగంలోని నాలుగో భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాలు/ నిర్దేశిక నియమాల్లో కార్మికుల సంక్షేమం గురించి పేర్కొన్నారు.




ఆర్టికల్ 39 (డి) స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. ఆర్టికల్ 39 (ఇ) కార్మికులు వారి శారీరక దారుఢ్యానికి మించి పని చేయకుండా చూడాలి. ఆర్టికల్ 42 కార్మికులకు పని ప్రదేశాలలో గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించాలి. భారత దేశంలో ముఖ్యంగా 12 ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడ్డాయి. బి.ఎం. ఎస్., ఐ.ఎన్.టి.యు.సి., ఎ.ఐ.టి.యు.సి, హెచ్.ఎం.ఎస్. సి.ఐ.టి.యు.సి, ఎ.ఐ.యు.టి.యు.ఎ.సి., టి.యు.సి.సి., యస్.ఇ.వి.ఎ., ఎ.ఐ.సి.సి.టి.యు., ఎల్.పి.ఎఫ్., యు.టి.యు.సి., ఎన్.ఎఫ్.ఐటి.యు., వీటితో పాటు రైల్వే కార్మిక సంఘాలు, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు, పారిశ్రామిక కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు పని చేస్తున్నాయి. కార్మికులకు అనారోగ్యం, ప్రసూతి,ఉద్యోగం కారణంగా గాయపడిన సందర్భాలలో కొన్ని కొన్ని ప్రయోజనాలను అందించడానికి రూపొందించబడిన చట్టం. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు భారత దేశంలోని కార్మిక చట్టాలను ఏకీకృతం చేయడానికి క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించబడ్డాయి. ఇవి కార్మికుల, యాజమాన్యాల మధ్య సంబంధాలను నియంత్రిస్తాయి. ఈకోడ్లు కార్మికులపై వివిధ రకాల ప్రభావం చూపుతాయి. కొన్ని అనుకూలమైనవిగా, మరికొన్ని ప్రతికూలమైనవిగా ప్రభావం చూపుతాయి. 29 పాత కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లనుప్రవేశ పెట్టడం జరిగింది. అవి వేతనాల కోడ్ (2019),పారిశ్రామిక సంబంధాల కోడ్(2020), సామాజిక భద్రత కోడ్(2020), వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020). ఈ కోడ్లు కార్మిక చట్టాలను సరళీకృతం చేయడం ద్వారా వ్యాపారం సులభతరం చేయడమే కాకుండా, కార్మిక హక్కులను కూడా పరిరక్షిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. అయితే కొన్ని కార్మిక సంఘాలు ఈకోడ్లలోని కొన్ని నిబంధనలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం కార్మికుల కోసంవారి సామాజిక భద్రత, ఆరోగ్యం,విద్య,నైపుణ్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ద్వారా ప్రవేశపెట్టింది. అవి ప్రధాన మంత్రి శ్రమ యోగిమాన్ ధన్ యోజన పథకం, నేషనల్ పెన్షన్ స్కీం ఫర్ ట్రేడర్స్ సెల్ఫ్ ఎంప్లాయిడ్ పర్సన్స్, ఎంప్లాయిడ్ పెన్షన్స్ స్కీం, అటల్ బీమ్ వ్యక్తి కళ్యాణ్ యోజన, ఈశ్రామ్ పోర్టల్, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్., ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ రోజ్ గార్ అభియాన్. కార్మికుల సంక్షేమం, ఉపాధి కల్పన కోసం రికార్డ్‌స్థాయిలో 32,646 కోట్లు కేటాయించబడ్డాయి. వీటిని గిరి కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం,పట్టణ కార్మికుల కోసం జీవనోపాధిని మెరుగుపరచడం కోసం ఉపయోగించారు. ఈ మే డే సందర్భంగా కార్మికుల తరపున వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేద్దాం, పోరాడుదాం, వారి త్యాగాలను స్మరించుకుందాం. పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందిద్దాం. •

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## శ్రీరామ్ ఫుడ్‌కార్నర్ "క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, ప్రభాతవార్త



రామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటుచేసిన" శ్రీరామ్ ఫుడ్ కార్నర్ "క్యాంటీన్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ప్రారంభించారు. హాస్పిటల్‌కు వచ్చిన పేషెంట్లకు సందర్శకులకు, స్టాఫ్ సౌకర్యార్థం టిఫిన్, మీల్స్, జ్యూస్ ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. క్యాంటీన్ ద్వారా పోషకాహార నిపుణులు (డైటీషియన్) పర్యవేక్షణలో పేషెంట్లకు పోషక ఆహారం అందజేయబడుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గత 12 సంవత్సరాల నుండి ప్రతినెల మొదటి గురువారం పేద ప్రజలకు ఉచితంగా అన్ని మల్టీ స్పెషాలిటీ విభాగాలకు ఉచిత ఓపి, షుగర్ థైరాయిడ్, ఈసీజీ, గర్భిణీ స్త్రీలకు అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఎముకల పటుత్వ సాంద్రత పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష లాంటి వివిధ వందకొద్ది రకాల విలువైన పరీక్షలకు ఉచితంగా చేయబడుతున్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా వంశీకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో మెదడు, వెన్నెముక, నరముల వైద్య విభాగం నూతనంగా ప్రారంభించామని అనుభవజ్ఞులైన డాక్టర్ల ఆధ్వర్యంలో పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డాక్టర్ చాపల శాంతకుమారి, క్యాంటీన్ ప్రతినిధులు బాలకృష్ణ, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కమ్మ సేవాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా మండవ మురళికృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

- రాష్ట్ర కమ్మ సేవాసమాఖ్య సమావేశంలో పెద్దల తీర్మానం

ఒంగోలు, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మపెద్దలు మంగళగిరిలోని రాయల్ బ్యాంకెట్ హాలులో బుధవారం సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో రాష్ట్ర కమ్మ సామాజిక వర్గం అవసరాలు దృష్ట్యా కమ్మవారి సేవా సమాఖ్య ఆంధ్రప్రదేశ్ " పేరిట ఒకట్రస్టును కమ్మ వారి సేవా సమాఖ్య(ఆంధ్రప్రదేశ్) ఏర్పాటు చేశారు. ఈ ట్రస్టుకు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గని భాస్కరరావు, అధ్యక్షులుగా మండవ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొత్త పల్లి రమేష్ చంద్ర, కోశాధికారిగా గూడూరి నాగ నాగ కోటేశ్వరరావు, కార్యదర్శిగా సూరపనేని స్వరూపరాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్టును ఏర్పాటు చేసిన గూడూరు సత్యనారాయణకు రాష్ట్ర కమ్మ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో మండలపు జగదీష్, టిటిడి అక్కినేని ముని కోటేశ్వరరావు, గ్రేటర్ విజయవాడ కమ్మవారి సేవాసమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, గుమ్మడి రామకృష్ణ గద్దె శ్రీనివాస్, దిని కామేశ్వరరావు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసమితి కార్యదర్శి ఆలా నాగేశ్వరరావు, కమ్మవారి సేవా సమితి కమ్మవారి సేవాసమితి కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగదు

ఒంగోలు, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేయడం తగదని పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త, తిరుపతి ఇన్‌ఛార్జ్ ఈదా సుధాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త, తిరుపతి ఇన్‌ఛార్జి ఈదా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ మీద చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్ రెండు లక్షల పుస్తకాలు నేను చదివాను, నేను అవర మేధావిని అని సభలో కూడా చెప్తా ఉంటారు. మరి కనీసం భారతదేశ స్వతంత్రం కోసం పోరాడినటువంటి కాంగ్రెస్ పార్టీ గురించి చదువుకోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అని తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ నాయకులకి కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి లేదు.. కాంగ్రెస్ పార్టీ వాళ్ళందరూ కూడా పాకిస్తాన్ వెళ్లిపోండి అని ఆయన మాట్లాడటం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అని తెలియజేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశభక్తి గురించి మరొక సారి మేము పవన్ కళ్యాణ్ కి గుర్తు చేస్తున్నామన్నారు. అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి దేశ రెండవ ప్రధానిగా రెండో సారి పాకిస్తాన్ మీద యుద్ధం చేసి పాకిస్తాన్ సేనలను తరిమి కొట్టినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ ఉక్కు మహిళ పాకిస్తాన్ మీద యుద్ధం చేసి లాహోర్ వరకు పాక్ సైనికులను తరిమికొట్టి పాకిస్తాన్ రెండు దేశాలుగా(బంగ్లాదేశ్ ) విభజించినటువంటి దివంగత బీజేపీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్‌పేయి అపర ఖాళీ అని పార్లమెంటులో మెచ్చుకున్నటువంటి కాంగ్రెస్ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మని వీరందరూ కూడా పాకిస్తాన్ మీద యుద్ధం చేసి పాకిస్తాన్ని తరిమి కొట్టి పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పినటువంటి ధైర్యం ఉన్నటువంటి ప్రధాన మంత్రులు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు అని నేను తెలియజేస్తున్నామన్నారు. మేము బీజేపీ ఆర్ఎస్ఎస్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానే ఉంటామని మేము మరొక సారి తెలియజేస్తూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్న వాటిని మానుకోవాలని పవన్ కళ్యాణ్‌కి తెలియజేస్తున్నాను, కూటమి ప్రభుత్వానికి దమ్ము ఉంటే పీఓకే ని భారతదేశంలో కలపాలని, దీనికి దేశ ప్రజలు అందరూ హర్షిస్తారని మాటలు కాకుండా చేతలలో చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ గౌస్ పుద్దండి మల్లిఖార్జున, సుదర్శనరావి తదితరులు పాల్గొన్నారు.

## నేర పరిశోధనలో ప్రకాశం పోలీసులు బేష్

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ నేత మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో పోలీసులు వేట ముమ్మరం చేశారని తెలుస్తుంది. హత్య కేసులో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారించి వారి వ్యక్తిగత జీవితం గురించి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. హత్య అనంతరం కొద్ది గంటల్లోనే అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ సాగిస్తున్నారు. గతంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా దందా వ్యవహారించిన వ్యక్తిని పోలీసులు విచారణ చేస్తున్నారు. హత్య కేసులో పరోక్షంగా ప్రత్యక్షంగా ఉన్న వారి కోసం అనుమానపు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటికే పోలీసులు అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన దేవేంద్రనాథ్ చౌదరితో పాటు మరికొందరిని విచారించి వారి ఆర్థిక లావాదేవీలను గూగుల్ అకౌంట్, ఫోన్ పే ద్వారా గుర్తించారు. ముప్పవరపు వీరయ్య చౌదరి నిర్వహిస్తున్న వ్యాపారాలు గురించి పోలీసులు క్రమంగా పరిశీలించారు. ఆయనకున్నటువంటి ఉన్న వారిని అడిగి వివరాలను గుర్తించి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయం భూములు లిక్కర్ రొయ్యల చెరువులు రాజకీయ పరిణామాలు గురించి పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించినట్టు తెలుస్తోంది. అలాగే ఆర్థిక లావాదేవీలు ఆయనకు వ్యతిరేకంగా ఉన్న వైసీపీతో పాటు ఇతర పార్టీ నాయకులను వ్యక్తిగత వివాదాలను రాజకీయ వాదాలను కూడా ఒక వైపు విచారించి ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తుంది.

### నేర పరిశోధనలో ప్రకాశం బేష్:

నేర పరిశోధనలో ప్రకాశం జిల్లా పోలీసులు రాష్ట్ర స్థాయిలో అలజడి ఆందోళన కలిగించిన పలు కేసులను చాకచక్యంగా వ్యవహరించి నిందితులను గుర్తించి ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఒకరు ఆయన పర్యవేక్షణలో అనేక కేసులు కలయాదన కాకుండా నిర్దిష్ట వ్యవధిలోనే ముద్దాయిలను అరెస్ట్ చేసిన ఘనత ఆయనకే దక్కింది. హత్య కేసులో ఇప్పటికే పోలీసులు ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తుంది. కీలకమైన సమాచారం కోసం బృందాలుగా ఏర్పడ్డ పోలీసులు ఒక నిర్ణయానికి వచ్చే క్రమంలో ఆలస్యం జరుగుతున్నట్టు తెలుస్తుంది.

### పుకార్లతో అయోమయం:

ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసును పోలీసులు గోప్యంగా వ్యవహరిస్తుంటే గ్రామ స్థాయిలో పుకార్లు వ్యాపిస్తున్నాయి. దీంతో గ్రామాల్లో భయాందోళనలు ఒక వైపు మరో వైపు అయోమయం తెలుగుదేశం కార్యకర్త నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తుంది.

### కొనసాగుతున్న పోలీసు పికెటింగ్:

అమ్మనబ్రోలు గ్రామంలో గత వారం నుండి పోలీసులు ముందస్తు చర్యలో భాగంగా శాంతి భద్రతలు నెలకొల్పేందుకు పోలీసు పికెటింగ్‌లు ఏర్పాటు చేశారు.దీంతో గ్రామంలో ఎలాంటి అలజడులు లేకుండా చేయటంలో పోలీసులు ముందుగా జాగ్రత్త పడటం గ్రామస్తులో భయాందోళన లేకుండా వ్యాపీర జీవనం వారి పనులు వారు చేసుకోవడంలో నిమగ్నమయ్యారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## వైవీకి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

ఒంగోలు, ప్రభాతవార్త



నేడు రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రు మేరుగ నాగార్జు, ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఇన్‌ఛార్జీ చుండూరి రవిలు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వైవీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ముదస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు వైఎస్సార్‌సీపీ అండగా నిలవబడుతుంది

- రాజ్యసభ సభ్యుడు రాష్ట్ర వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి
- కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాము
- పొగాకు, మిర్చి, వరి పంటలు వేసిన రైతుల పరిస్థితి ప్రస్తుతం వర్ణణాతీతం
- పొగాకు పంట వలన రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి

మద్దిపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం కళ్లు మూసుకుపోయి రైతులను పట్టించుకోకుండా గాలికి వదిలివేసిందని రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రకాశం జిల్లా మండలంలోని వెల్లంపల్లి గ్రామంలోని పొగాకు వేలం కేంద్రానికి వచ్చి అక్కడ పొగాకు కొనుగోళ్ల జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించి రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి మరి ముఖ్యంగా కూటమి



ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పొగాకు రైతులే కాకుండా, వరి పండించిన రైతులు, మిర్చి పంట వేసిన రైతులు శనగలు పంట వేసిన రైతులు చాలా కష్టాలు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో వైఫల్యం చెందినందువలన రైతులు నష్టపోతున్నారని అన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పొగాకు రైతులు పడుతున్న కష్టాలను గత సంవత్సరం పొగాకు కొనుగోళ్ల ఏ విధంగా జరిగాయి. ప్రస్తుతం ఏ విధంగా జరుగుతున్నాయి అన్న అంశాలను రైతులతో మాట్లాడి తెలుసుకోవడానికి వెల్లంపల్లి వేలం కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కోస్తా జిల్లాలో వరి పంట వేసిన రైతులు కానీ, పత్తి పంట వేసిన రైతులు గాని మిర్చి రైతులు కానీ పొగాకు పంట వేసిన రైతులు కానీ, కంది పంట వేసిన రైతులు కాని ఏ ఒక్కరూ ప్రశాంతంగా లేరని అన్నారు.

ఏ పంటకు గిట్టుబాటు ధర రాకపోగా ఆదుకోవాల్సిన కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయా పంటల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ఈ క్రమంలో ప్రకాశం, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలలో పొగాకు పంట వేసిన రైతులకు అదే పరిస్థితి వచ్చిందని అన్నారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తమ పార్టీ నిలిచిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం పొగాకు పంట దిగుబడి 150 మిలియన్ కేజీల పొగాకు పంట పండిందని ఈ రోజుకు ఒక్క మిలియన్ కేజీలు కూడా కంపెనీలు కొనని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గత సంవత్సరం కేజీ పొగాకు ధర రూ.360 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం కేవలం రూ. 250 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఒక్క ఎకరా పొగాకు పంటకు సుమారుగా రెండున్నర నుండి మూడు లక్షల రూపాయలు వరకు ఖర్చులు అవుతాయని కౌలుకు తీసుకున్న రైతుకైతే మరో యాభైవేల రూపాయలు అదనంగా అవుతాయని అన్నారు. ఈ సంవత్సరం అకాల వర్షాల కారణంగా పంట దిగుబడి తగ్గిపోవడం క్వాలిటీ లేకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2021–22 సంవత్సరంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకల్పించడానికి రైతుల పక్షాన నిలబడి మార్క్‌ఫెడ్ రంగంలోకి దింపి రైతులకు గిట్టుబాటు ధర కల్పించారని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇలా రైతులకు ఆదుకున్న ప్రభుత్వం ఏదైనా ఉందా అంటూ ప్రశ్నించారు. రైతులకు వెన్నుముకగా నిలిచిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఆ స్థానం దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులు నష్టపోకుండా ఆత్మహత్యలు చేసుకోకుండా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే వచ్చే పదిహేను రోజులలో వైఎస్సార్‌సీపీ తరుపున రైతులకు గిట్టుబాటు ధరల కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. అవసరమైతే పార్టీ అధ్యక్షుడు, వైఎస్ జగన్‌మహన్‌రెడ్డి కూడా పొగాకు రైతులకు భోసా కల్పించే విధంగా వారి తరుపున పోరాటం చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. అప్పటికి కూడా ప్రభుత్వం కళ్లు తెరవకపోతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రతిపక్షంగా తాము ప్రయత్నిస్తామన్నారు. మరీ ముఖ్యంగా కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఉన్నాయన్నారు.వారి తరుపున కూడా పోరాడతామని ఆయన అన్నారు. 2014–19 వరకు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వంలో పలువురు పొగాకు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అప్పుడు కూడా ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పొగాకు రైతుల పక్షాన నిలబడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆత్మహత్య చేసుకున్న పొగాకు రైతుల కుటుంబాలను కేంద్ర మంత్రులు వచ్చి పరామర్శించి వారికి నష్ట పరిహారం కల్పించేందుకు కృషి చేశామని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తిరుపతిలో తొక్కిసలాట వల్ల పలువురు చనిపోవడం కానీ, ఈ రోజు సింహాచలంలో గోడ కూలి 8 మంది భక్తులు చనిపోవడం టప్ల ఆయన సంతాపం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే పలు కార్యక్రమాలలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని అన్నారు. కొత్తగా కట్టిన గోడ వలన ప్రమాదం జరిగిందని చెబుతున్నారు కానీ ముందుగానే ప్రణాళిక బద్దంగా మూడు నెలల నుండే అన్ని కార్యక్రమాలు చేసి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగ నాగార్జున, మాజీ మంత్రి కొండపి ఇన్‌చార్జీ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఇన్‌ఛార్జీ చుండూరి రవిబాబు, కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్, గిద్దలూరు ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే అన్నా, ఒంగోలు పార్లమెంటు పరిశీలకుడు బత్తుల బ్రహ్మనందరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, వైసీపీ రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, రైతు సంఘం నాయకులు మారెడ్డి సుబ్బారెడ్డి, నియోజకవర్గంలోని నాలుగు మండలాల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, పోలవరపు శ్రీమన్నారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, ఎన్జీపాడు మాజీ మండల అధ్యక్షులు పోలినేని కోటేశ్వరరావు, చీమకుర్తి పట్టణ అధ్యక్షులు కిష్టపాటి శేఖర్‌రెడ్డి, తాళ్లూరి మండల అధ్యక్షులు కేవీ రమణారెడ్డి, సంతనూతలపాడు జడ్పీటీసీ దుంపా రమణమ్మ, మద్దిపాడు మండల ఉపాధ్యక్షులు వాకా కోటిరెడ్డి, మల్లవరం సర్పంచ్ రామసుబ్బారెడ్డి, పలువురు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

కొత్తపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

కొత్తపట్నం మండలంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం విస్తృతంగా పర్యటించడం జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కొత్తపట్నం మండలం రంగాయపాలెంలోని కిష్టం. వెంకటరావు డెయిరీ ఫారంను సందర్శించి, పాడి రైతులకు సబ్సిడీతో మేత విత్తనాలను, దాణా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డెయిరీ ఫారం ఏర్పాటుకు ఎంత ఖర్చయింది, డెయిరీ నిర్వహణకు నెలకు ఎంత



ఖర్చవుతుంది, ఆదాయం ఎంత వస్తుంది తదితర విషయాలను జిల్లా కలెక్టర్, డెయిరీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ డెయిరీ ఫాం ఏర్పాటుకు 25 లక్షల రూపాయలు రుణం తీసుకోవడం జరిగిందని, డెయిరీ ఫాం లో 32 ఆవులు ఉన్నాయని, వీటి వలన సుమారు రోజుకు 400 నుండి 500 లీటర్ల వరకు పాలు వస్తున్నదని డెయిరీ ఫాం నిర్వాహకులు చెప్పడం జరిగింది. నెలకు కూలీలు, నిర్వహణకు, దాణాకు, ఈఎంఐ తదితర ఖర్చులు పోను నెలకు సుమారు లక్ష రూపాయల నుండి ఒకటిన్నర లక్ష ఆదాయం వస్తుందని డెయిరీ నిర్వహకులు వివరించడం జరిగింది. గతంలో లీటరుకు 40 రూపాయలు వచ్చేదని, నేడు 37 రూపా యలు మాత్రమే తున్నదని, 40 రూపాయలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్,కొత్తపట్నం డిడికాలనీలో రైతు పి. వెంకటేశ్వర్లు సంబంధించి ప్రకృతి వ్యవసాయంతో సాగుచేస్తున్న వేరుశనగ పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడటం జరిగింది. ప్రస్తుతం వేరుశనగ పంట తో పాటు అంతర పంటలుగా పొద్దుతిరుగుడు, బెండకాయ, క్లస్టర్ బీన్ సాగుచేయడం జరుగుచున్నదని, గతంలో ఎకరాకు సుమారు 55 వేల రూపాయలు ఖర్చు అయ్యేదని, ఖర్చులు పోను ఆదాయం ఎకరాకు సుమారు 15 వేల రూపాయలు వచ్చేదని, నేడు ప్రకృతి వ్యవసాయంతో పాటు అంతర పంటల సాగు వలన ఖర్చు ఎకరాకు 40 వేల రూపాయలు మాత్రమే ఖర్చు అగుచున్నదని, ఖర్చులు పోను సుమారు 25 వేల రూపాయల దాకా ఆదాయం వస్తున్నదని ఈ సందర్భంగా రైతు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కొత్తపట్నం మండలం, గమళ్ళపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా పిఎండిఎస్ విధానంలో సాగు చేస్తున్న రైతు పి.వెంకటేశ్వరరెడ్డికి సంబంధించిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు బంజరు భూమిలో పిహెచ్, తేమ మరియు ఉష్ణోగ్రత నమోదుపై లైవ్ డెమో, అలాగే పిఎండిఎస్ క్షేత్రంలో మట్టి నమూనా సేకరణపై నిర్వహించిన డెమోను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పిఎండిఎస్ విధానం వలన సాయిల్ హెల్త్, క్రాప్ హెల్త్ బాగా వృద్ధి చెందుతుందని వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్, కొత్తపట్నం లోని హార్టీకల్చర్ క్షేత్రాన్ని సందర్శించి, పలు రకాల హార్టీకల్చర్ మొక్కల పెంపకం విధానాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఎండిఎస్ కిట్‌ల తయారీ, పంపిణీపై అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ తిలకించి సంబంధిత అధికారులు, రైతుల వద్ద నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, రైతులకు జీలుగా, జనుము, పిల్లిపెసర విత్తనాలను సబ్సిడీతో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హార్టికల్చర్ ఫాంలో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, పశు సంవర్ధక శాఖ జెడి డా. బేబిరాణి, వ్యవసాయ శాఖ ఇంచార్జి జెడి సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, ప్రకృతి వ్యవసాయ డి పి ఎం సుభాషిణి, ఎపిఎంఐపి పిడి రమణ, జిల్లా హార్టీకల్చర్ అధికారి గోపిచంద్, తహసిల్దార్ మధుసూధన రావు, ఎంపిడిఓ శ్రీకృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి విఎఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన ఎప్పట్నుంచి మొదలవుతుందో..?

ఒంగోలు, ప్రభాతవార్త

రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన ఎప్పుడూ.. ఎన్ని నియోజకవర్గాలకు అవకాశం ఉంటుందోనని ఇప్పుడు రాష్ట్రంలో ఏ ఇద్దరు, ముగ్గురు సీనియర్ నాయకులు కలిసిన ఒక చోట చేరిన ఈ పునర్విభజన విషయం మీదనే మాట్లాడుతున్నారు. దీనికి కారణం లెక్కకు మించి నాయకులు ఉండటం, నియోజకవర్గాల సంఖ్య తక్కువగా ఉండడమే. దీంతో నియోజకవర్గాలను పెంచితే తప్ప అందరికి న్యాయం జరిగే అవకాశం లేదు. ముఖ్యంగా ఈ సమస్య కూటమి పార్టీల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. కూటమి పార్టీలైన బీజేపీ, జనసేనలకు గత ఎన్నికల్లో టీడీపీ తక్కువ స్థానాలను కేటాయించిందన్న చర్చ ఉంది. వాస్తవానికి ఆయా పార్టీల స్థాయి వాటికి ఉన్నా నాయకగణం అన్నింటిని బేరీజు వేసుకుంటే మరింత మందికి అవకాశం ఇచ్చి ఉండాలన్న చర్చ ఉంది. కానీ అది అసాధ్యం కాలేదు. టీడీపీలోనే ఎక్కువ మంది నాయకులు ఉన్నారు. దీంతో కూటమి పార్టీలకు పూర్తిగా న్యాయం చేసేందుకు అవకాశం దొరకలేదు. మరి ముఖ్యంగా టీడీపీలో సీనియర్లు చాలా మంది తప్పుకుని తమతమ స్థానాలనుమిత్ర పక్షాలకు ఇచ్చారు. దీనికి తోడు కొత్తగా వచ్చిన వారు పొరుగు పార్టీకి చెందిన వారు కూడా సీట్లను దక్కించుకున్నారు. దీంతో ఇప్పుడున్న నాయకులకే 175 స్థానాల్లో సంపూర్ణంగా న్యాయం చేయలేని పరిస్థితి నెలకొంది. దీనిని దృష్టిలో పెట్టుకుంటే కనీసం రాష్ట్ర విభజన చట్టం లెక్కల ప్రకారం మరో 50 సీట్లు పెరిగినా సరిపోవన్న చర్చ జరుగుతుంది. అంతకమించి సంఖ్య పెరుగుతుందా అంటే డౌటే. ఇక వచ్చే నెల లేదా మరి కొద్ది వారాల్లోనే నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించనున్నది. ముఖ్యంగా ఏపీ విషయంలో ఇప్పటికి రెండు సార్లు ఈ విషయంపై కూటమి సర్కారు కూడా కేంద్రానికి విన్నపాలు వినిపించింది. ఈ నేపధ్యంలో కనీసం 250 స్థానాలకు పెంచాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా ఉంది కాని లెక్కల ప్రకారం 225 వరకు స్థానాలు పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. అన్ని అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఇక కసరత్తు పూర్తయ్యే అవకాశం ఉందని నాయకులు చర్చించుకుంటున్నారు.

## శాంతి రథాన్ని ప్రారంభించిన డిప్యూటీ తహశీల్దార్

దర్శి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మానవత సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా కీ.శే దేవతి వెంకట సుబ్బయ్య హనుమాయమ్మ కుమారులు దేవతి వరప్రసాద్, భాస్కర, మహానంద రామారావుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన శాంతి రథాన్ని బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవణలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు సబ్ జైలర్ వి.రమణ, డాక్టర్ మణి శేఖర్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతకు ముందు మానవతా సంస్థ జిల్లా కార్యదర్శి మానవతా సంస్థ యొక్క విధి విధానాల గురించి సభలో వివరించారు. ఈ సభకు దేవతి వరప్రసాద్ అధ్యక్షత వహించగా పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దర్శి చైర్మన్ ధనిరెడ్డి వెంకటరెడ్డి, కన్వీనర్ కపురం శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి వేణు, డైరక్టర్లు మానవతా సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవతి వరప్రసాద్, మహానంది, రామారావులను ఘనంగా సన్మానించారు. అనంతరం గడియారస్తంభం సెంటర్ వరకు రథంతో ర్యాలీగా మానవతా సభ్యులందరూ వెళ్లి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నేటి నుండి శ్రీ సత్య సాయిబాబా మందిరంలో సమ్మర్ క్లాసులు



**ఒంగోలు కల్చరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

ఒంగోలు మంగమూరు రోడ్డు జడ్పీ కాలనీలోని సత్యసాయిబాబా మందిరంలో సత్య సాయి బాలవికాస్ సమ్మర్ క్లాసులు బుధవారం నుండి మే నెల ఆరో తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్య సాయి సేవ సమితి మందిర కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మందిర కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవతా విలువలు అడుగంటి పోవటంతో సమాజంలో మార్పు తేవాలని ఉద్దేశంతో సత్య సాయిబాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ జన్మదిన సందర్భంగా బాలవికాస్ సమ్మర్ క్లాసులు నిర్వహిస్తున్నా మని అందులో భాగంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కోడల శ్రీనివాసరావు వారి బృందంచే జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బాల వికాస్ శిక్షణలో మానవతా విలువలు నైతిక విలువలు సమయపాలన ఇతిహాసములు ఆధ్యాత్మిక క్లాసులు యోగ ధ్యానము డ్రాయింగ్ పలు అంశాలను విద్యార్థిని విద్యార్థులకు నేర్పించబడతాయని తెలిపారు అలాగే చివరి రోజు మాతృ పూజ నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో హనుమాన్ ప్రసాద్ ఎన్ బాల పద్మావతి సిహెచ్ సుహాసిని ఏ సంధ్యారాణి రేణుక తదితరులు పాల్గొన్నారు

## పంటల దిగుబడి పెంచాలంటే భూసార పరీక్ష తప్పనిసరి



**దొనకొండ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

పంటల దిగుబడులు పెంచాలంటే భూసార పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయని మండల వ్యవసాయ అధికారి వి. లక్ష్మి ృ నారాయణ తెలిపారు. దొనకొండ మండలంలోని 14 రైతు సేవా కేంద్రాల పరిధిలో ఈ సంవత్సరం 779మట్టి నమూనాలను తీయబోతు న్నట్టు మండల వ్యవసాయాధి కారి తెలిపారు.ఏ ఓ గారు మాట్లాడుతూ పంట భూముల్లో యేయే పోషకాలు అనగా నత్రజని, భాస్వరం, పొటాష్ మరియు సూక్ష్మ ృ పోషకాలు జింక్, బోరాన్, మెగ్నీషియం తదితర లభ్యత ఎంత వరకు ఉన్నాయో, రైతులు సాగుచేయబోయే పంటలకు ఏ ఎరువులు ఎంత మోతాదులో వేయాలో తెలుసుకోవాలంటే మట్టి పరీక్షలు తప్పనిసరని తెలియజేసారు. మంచి దిగుబడులను సాధించాలంటే అనుకూలమైన భూమి కూడా అంతే అవసరమని తెలిపారు. కావున రైతులు ఈ విషయాలను గమనించి ఆర్.ఎస్ .కె సిబ్బందిని సంప్రదించి మట్టిపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మట్టి నమునాలు సేకరణ రైతుల పొలాల్లో యేలా తీసుకోవాలని మరియు వాటి పరీక్షలు చేయు విధానం గురించి చిలకలపల్లి గ్రామ రైతు తమ్మనేని కాశి రెడ్డి గారి పొలం లో రైతు సేవ కేంద్ర సిబ్బంది తీస్తున్న మట్టి నమూనా కార్యక్రమం లో ఏ ఓ పాల్గొన్నారు.ఏ.ఓ వి.లక్ష్మి ృ నారాయణ గారు మాట్లాడుతూ నేలలో సహజసిద్ధంగా అనేక పోషకాలు ఉంటాయని వివరిస్తూ, రైతులు విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు వాడకుండా చూడాలని, భూసార పరీక్షలు చేయించుకుని, వాటి ఫలితాల ఆధారంగా ఎంత మోతాదులో ఎరువులు వాడాలో తెలియజేయాలని ఆయన ఆర్.ఎస్.కె సిబ్బందికి తెలిపారు. తద్వారా సాగుఖర్చులు తగ్గి, నాణ్యమైన అధిక దిగుబడులను సాధించేలా చూడాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగినపూడి గ్రామ వ్యవసాయ సహాయకురాలు రాధిక, సచివాలయ సిబ్బంది, రైతులుపాల్గొన్నారు.

## కిషోరి బాలికలకు సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి



**దొనకొండ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

దొనకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కిషోర్ వికాసం G.M.S.K లు ఎ.డబ్ల్యు.డబ్ల్యు, ఆశాలకు విలేకర్ల ు సమావేశం నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని మాట్లాడుతూ 11 నుండి 18 సంవత్సరాల కిషోరి బాలికలను సర్వే చేసి వారిని గ్రూపులుగా విభజించి కిషోరి బాలికలకు సమ్మర్ క్యాంపు లు నిర్వహించాలని ఒక గ్రూపు ఐదు నుండి 20 మంది ఉండాలని చిన్న గ్రూపులు అయితే చిన్న గ్రూపు అయితే ఒక లీడర్ పెద్ద గ్రూపు అయితే ఇద్దరు లీడర్స్‌ను పెట్టాలి గ్రామ కమిటీ కన్వీనర్ జి ఎం ఎస్ కె, ఏ డబ్ల్యు డబ్ల్యు, మరియు ఏఎన్ఎం, ఆశ, వివో ఏలు కమిటీ సభ్యులుగా ఉంటారని తెలియజేసినారు ఎంఈఓ సాంబశివరావు, మాట్లాడుతూ కిషోర్ ఈ బాలికల ఎడ్యుకేషన్ గురించి తెలియపరిచినారు ఎంపీడీవో ఎం శ్రీదేవి డ్రాప్ అవుట్ పిల్లలకు చిన్న వయసులో పెళ్లి చేయకూడదు స్కూల్లో చేర్పించాలి ట్రైనింగ్ ఇవ్వాలి కిషోరి బాలికలు కు మీటింగ్ నిర్వహించి అవగాహన కల్పించాలని తెలియపరిచినారు సి హెచ్ ఓ కే ఏ ఎస్ విన్యాసమ్మ కిషోరి బాలికలకు హెల్త్ పరంగా వచ్చే సమస్యల గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఈ కార్యక్రమంలో జి ఎం ఎస్ కే , లు అంగన్వాడి వర్కర్లు, మరియు ఆశలు హాజరయ్యారు.

# వైవికి జన్మదిన శుభాకాంక్షలు



**అద్దంకి ,ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు, రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డికి పలువురు వైసిపి నాయకులు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మే 1వ తేదిన వైవి సుబ్బారెడ్డి పుట్టినరోజు అయినప్పటికీ ఒకరు ముందుగానే తాడేపల్లిలోని ఆయన నివాస గృహంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కార్పోరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఒంగోలు చేరుకున్న వైవి సుబ్బారెడ్డికి వారి నివాస గృహంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు బోకేలను, మెమోంటోలను, దుశాలువాలతో సత్కరించారు. కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టి.చంద్రశేఖర్‌రెడ్డి, మేరుగ నాగార్జున, కె.మనోజ్, రవీంద్రరెడ్డి, అంజిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సూరిబాబు, ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసిపి అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, ఆదిమూలపు సురేష్, ఎం. రమణయ్య, కాకాని రాధకృష్ణమూర్తి, రాఘవరెడ్డి, రఘురామగుప్తా, బస్సుతోపాటు అద్దంకి నియోజకవర్గానికి చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వైవి అభిమానులు ఉన్నారు.

## గ్యాస్, ఆయిల్ నిక్షేపాల కొరకు అద్దంకి ప్రాంతంలో పెద్ద ఎత్తున సర్వే

- బోరుబడ్లు, డ్రిల్లింగ్ మిషన్‌లతో పరిశోధన - ప్రజలలో పెద్ద ఎత్తున చర్చ
- నాలుగు రోజులుగా అద్దంకి పరసరాలలోని భూములలో పరిశోధన



**అద్దంకి ,ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

అద్దంకి పరిసరాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో గ్యాస్,క్రూడాయిల్ నిక్షేపాలను కనుగోనేందుకు పెద్ద ఎత్తున బోరుబడ్లు, డ్రిల్లింగ్ మిషన్లు పనిచేస్తున్నాయి. గత నాలుగు పదు రోజులుగా అద్దంకి మండలంలోని పలు గ్రామాలలో పెద్ద ఎత్తున పంట పోలాలలో 50 నుంచి 60 అడుగుల లోతు బోర్లను తీసు_న్నారు. సెన్సార్ కేబుల్‌తో పరిశోధన చేసి, ఆయా భూములలో ఈ నిక్షేపాలు కనుక్కొని జల్లెడ పడుతున్నారు. ఒ.ఎన్‌జిసి ద్వారా ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అద్దంకిలోని నాగులపాడు రోడ్డులోగల పోలాలోను, జార్లపాలెం, చెరుకుమ్మాపాలెం పరిధిలోని పోలాలలో కూడ డ్రిల్లింగ్ మిషన్ ద్వారా 50 నుండి 60 అడుగులలోతు బోర్లు తీసి పరిశీలించి, అందుకు అవసరమైన పరిశీలన చేసి సంబంధిత బోరును చిద్రం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మార్టూరు ప్రాంతంలోని చిమ్మిరిబండ, ఇసుకదర్శి తదితర ప్రాంతాలలో కూడ ఇటువంటి పరిశీలన చేశారు.దీనితో ప్రజలలో పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. డ్రిల్లింగ్ జరుగుతున్న ప్రాంతాలకు ప్రజలు పెద్దఎత్తున వెళ్ళి పరిశీలించి వస్తున్నారు. వీటిపై ఎప్పటికప్పుడు సంబంధిత ఉన్నతాధికారులకు అటు శాటిలైట్ ద్వారా, పరిశీలన నివేదికలు అందజేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఈ డ్రిల్లింగ్ విషయం ప్రజలలో పెద్ద ఎత్తున ఆశక్తి, చర్చ నడుస్తుంది.

## ప్రధాని సభ ఏర్పాట్లపై కూటమి నేతలతో మంత్రి గొట్టిపాటి సమావేశం



**అద్దంకి ,ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

భారత ప్రధాని మంత్రి నరేంద్రమోదీ మే 2వ తేదిన అమరావతి నిర్మాణం కొరకు నిర్వహించనున్న శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆ మేరకు బుధవారం తాడేపల్లిలోని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ నివాసంలో బాపట్ల జిల్లాలోని కూటమి నేతలు, శాసనసభ్యులు, మంత్రులతో సమావేశం నిర్వహించారు. ప్రధాని సభకు బాపట్ల జిల్లానుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని అందుకు అవసరమైన ఏర్పాట్లును చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తోపాటు మంత్రులు సూచించారు. సభకు వచ్చే ప్రజలకు రవాణాతోపాటు ఆహారం, మంచినీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని, ఎటువంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూడ మంత్రులు కోరారు. పెద్ద ఎత్తున సభను నిర్వహిస్తున్నట్లు నేపధ్యంలో ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ఒక్కటై కృషిచేసి పరిపోరు అని, కూటమి లోని పార్టీ నేతలు, కార్యకర్తలు అందరూ భాగస్వాములు కావాలని మంత్రులు సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి కె. పార్ధసారథి, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, బాపట్ల జిల్లాకు చెందిన ఏడుగురు శాసనసభ్యులుతోపాటు ఎంపి టి.కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, టిడిపి,జనసేన, బిజెపి నేతలు పాల్గొన్నారు.

## అద్దంకిలో 11.23 కోట్లతో

## రెండు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నిర్మాణానికి మంత్రి శంఖుస్థాపన

- ప్రకాశంలోనే రెండవదిగా కెవి సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం
- అద్దంకి, తిమ్మాయిపాలెం, రామాయపాలెం గ్రామాలకు అదనపు ఉపయోగం





**అద్దంకి ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన అద్దంకిలో కెవి సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్ 33/11 కెవి నిర్మాణానికి విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం శంఖుస్థాపన చేశారు. ఇటువంటి సబ్‌స్టేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఒంగోలులో ఒకటి గతంలో ఏర్పాటు చేయగా, అద్దంకిలో రెండవ సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అనుమతులు మంజూరు చేశారు. ఆమేరకు మంత్రి 6.73కోట్లతో నిర్మించనున్న కెవి సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన కార్యక్రమానికి నిర్వహించారు. దీనిద్వారా అద్దంకి పట్టణంలో మెరుగైన విద్యుత్ సరఫరాకు ఇది దోహదపడుతుందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి పట్టణాన్ని నాలుగు ఫీడర్లగా విభజించి, కె.వి.సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ ద్వారా పట్టణమంతట విద్యుత్‌ను సరఫరా చేస్తారని, ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వంవచ్చిన తరువాత విద్యుత్‌ఉత్పత్తిలోను, మెరుగైన సరఫరాకు అవసరమైన చర్యలు అన్నిటీని తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. అదే విధంగా సింగరకొండ రోడ్డులో గల ద్వారకా నగర్‌లో కూడ 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు 4.50కోట్లు మంత్రి మంజూరు చేశారు. ఆమేరకు ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సబ్‌స్టేషన్ ద్వారా అద్దంకి టౌన్‌లోని దామావారిపాలెం, పట్టణ మున్సిపల్ మంచినీటి సరఫరా స్కీంలకు, తిమ్మాయిపాలెం, రామాయపాలెం గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా జరుగుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఈ రెండు సబ్‌స్టేషన్‌లను 11.23కోట్లతో మంజూరు చేసినట్లు వీటి నిర్మాణ పనులు త్వరలో పూర్తి అయి, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు దోహదపడుతుందని మంత్రి వెల్లడించారు. ఆ కార్యక్రమాలలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు, ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ నిర్మాణానికి మంత్రి శంఖుస్థాపన



**అద్దంకి ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

అద్దంకిలోని సింగరకొండలో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం శంఖుస్థాపన చేశారు. సబ్‌స్టేషన్ మంజరు అయి 10ఏళ్ళ కావస్తున్న స్థానిక మార్కెట్ యార్డు అవరణలో అగ్నిమాపక యంత్రాన్ని పెట్టుకొని సంబంధిత కార్యాలయాన్ని చాలిచాలని వసతులతో నిర్వహిస్తున్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించి ఫైర్ స్టేషన్ నిర్మాణానికి 2.25కోట్లను మంజూరుచేయించారు.ఈ నేపద్యంలో స్టేషన్ భవన నిర్మాణం కొరకు మంత్రి శంఖుస్థాపన నిర్వహించారు. ఎట్టకేలకు 10 ఏళ్ళగా ఎదురుచూస్తున్న ఆ శాఖ వారికి త్వరలో శాశ్వత భవనం ఏర్పడనున్నది. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ఉన్నతాధికారులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించి, నివాళులర్పించిన మంత్రి



**అద్దంకి ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలోని 9వ వార్డులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం పలువురిని పరామర్శించి నివాళులర్పించారు. గట్టమనేని కోటయ్య దశదిన కార్యక్రమ సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్.ఎం.పి. డాక్టర్ చెన్నుపల్లి శ్రీనివాసరావు ఇటీవల మృతిచెందగా వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కంచర్ల వాసు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## భారత ప్రధాని నరేంద్రమోడీ సభను జయప్రదం చేయండి



**బల్లికురవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి 2వ తేదీన ముఖ్య అతిధిగా విచ్చేస్తున్న భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొనే సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని మండల ప్రత్యేక అధికారి దేవదత్తు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం నుండి ఆరు బస్సులు ఈ సభకు బయలుదేరుతాయన్నారు. ఎంపీడీఓ కుసుమకుమారి మాట్లాడుతూ బస్సులు 2వ తేదీ మధ్యాహ్నం 12 గంటల కల్లా నిర్ధేశ పార్కింగ్ ప్రదేశానికి చేరుకోవాలని, బస్సులలోని ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంపిక చేసిన సిబ్బందిపై ఉందన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ సమావేశం విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని అన్నారు.

# ఎన్ఆర్ఈజీఏ వెన్స్‌డే సమావేశం



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హనుమంతునిపాడు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ వెన్స్‌డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రతి పంచాయతీ నందు లేబర్ బడ్జెట్ పెంపుదలకు అలాగే యావరేజ్ వే పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి

## సురక్ష భీమా, జీవనజ్యోతి భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**పొన్నలూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూలీలు ప్రధానమంత్రి సురక్ష భీమా, జీవన జ్యోతి భీమా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన దరఖాస్తు కొరకు బ్యాంకు లేదా పోస్టాఫీసు నందు పొదుపు ఖాతా ఉన్న వ్యక్తులు, 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు, జాతీయం చేయబడిన బ్యాంకులందు 20 రూపాయలు ప్రిమియం చెల్లించి బ్యాంకులో కానీ పోస్టాఫీసులో గాని దరఖాస్తు చేసుకన్న యెబల ప్రమాదవశాత్తు మరణించిన, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం పొందే అవకాశం, ప్రమాదవశాత్తు పాక్షికంగా అంగవైకల్యం కలిగిన వ్యక్తులకు లక్ష రూపాయలు నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా రూ.436 రూపాయల ప్రీమియంతో బ్యాంకు కానీ, పోస్టాఫీసులో గాని దరఖాస్తు చేసుకోవాలని, వయసు వయోపరిమితి 18 నుండి 50 సంవత్సరాల లోపు మధ్య వయసు కలిగిన వారై ఉండాలని, భీమా చేసుకున్న వ్యక్తులు ఏ కారణంతో అయినా మరణించిన వారికి నామినికి రెండు లక్షల నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.

## పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా హౌస్ అరెస్టు హేయమైన చర్య


- కైపు వెంకటకృష్ణారెడ్డి



**దర్శి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్య అని దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఉద్దండరాయునిపాలెంలో పర్యటించాలని నిర్ణయించారని, ఈ క్రమంలోనే షర్మిలా నివాసం వద్ద భారీగా పోలీసులు మొహరించారని అన్నారు. 2015లో ప్రధాన మంత్రి ఉద్దండరాయునిపాలెంలో శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిలా నిర్ణయించగా అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ విధంగా చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.

## ఘనంగా వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**బల్లికురవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో వేణుగోపాల్‌స్వామి ఆలయ పునర్నిర్మాణానికి బుధవాం శంకుస్థాపన చేశారు. పురాతన ఆలయం పూర్తిగా శిధిలావస్థకు చేరడంతో ఆలయ పునర్నిర్మాణం కోసం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు.దేవాదాయశాఖ నుండి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేశారు. గ్రామస్తులు వాటా 48 లక్షలు చెల్లించగా, ఆలయ నిర్మాణానికి అవసరమైన మొత్తం నిధులను దేవాదాయ శాఖ నుండి విడుదల చేయనున్నారు.వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజధాని పునర్నిర్మాణంతో భావితరాలకు బంగారు భవిష్యత్

- ఆంధ్రులు గర్వపడేలా అమరావతి నిర్మాణం - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వం హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతికి శ్రీకారం చుట్టిందని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగనున్న అమరావతి నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయి. రాజధానిలో పనర్నిర్మాణ పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందన్నారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల నుంచి రుణం మంజూరైందన్నారు. జర్మనీకి చెందిన డవలప్‌మెంట్ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రుణం పొందేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా రాజధాని అమరావతి పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందన్నారు. పదేళ్ల తరువాత సైబరాబాద్ వద్ద పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ పెరుగుతుందన్నారు. అమరావతి రాజధాని ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించనుందని, అమరావతి నగర విద్యుత్ అవసరాల నిమిత్తం 2,700 మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీని వినియోగించుకునే ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు. జగన్‌రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల ప్రతిపాదన కారణంగా పెట్టుబడులు గణనీయంగా పడిపోయాయన్నారు. జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతిలో రాజధాని నిర్మించడానికి మద్దతు తెలిపి, అధికారంలోకి వచ్చాక 3 రాజధానుల పేరుతో కుల చిచ్చు, ప్రాంతీయ చిచ్చు పెట్టి తన కుంభ కోణాల నుండి ప్రజల దృష్టి మళ్లించే కుట్ర చేశారని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏపీ రాజధాని అమరావతిని కుప్పకూల్చి, ఎక్కడి పనులు అక్కడ ఆపేశాడని పేర్కొన్నారు. వాస్తవానికి అమరావతి ప్రాంతంలో దళితులు, బీసీలు ఎక్కువగా ఉన్నారని గుర్తు చేశారు. రైతుల ప్రాణ త్యాగాలు ఓ వైపు, పోరాటాలు మరో వైపు న్యాయ స్థానాల జోక్యంతో రాజధాని అమరావతి చెక్కు చెదరకుండా అలా నిలబడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పరిపాలనా దక్షతతో ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డవలప్‌మెంట్ బ్యాంకులను ఒప్పించి తెచ్చిన నిధులతో అమరావతి పనులు రానున్న కాలంలో పరుగులు పెట్టబోతున్నాయని లక్ష్మీ పేర్కొన్నారు.

# ఏ.ఈ శ్రీహరికి పదవి విరమణ వీడ్కోలు



**సింగరాయకొండ,ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

పంచాయతీరాజ్ విభాగంలో 33 సంవత్సరాలు సేవలు అందించిన అసిస్టెంట్ ఇంజనీర్ కోట శ్రీహరి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ పదవి విరమణ చేశారు.బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పదవివిరమణ వీడ్కోలును ఘనంగా నిర్వహించారు. అనంతరం కోట శ్రీహరి దంపతులను ఘనంగా సన్మానించారు.శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీశోభరాణి,ఎంపీడీఓ డి.జయమణి,ఏ.పి.ఎం భాగ్యలక్ష్మి ృ,బెల్లం సత్యం,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**తాళ్లూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ కే.సంజీవరావు అన్నారు. ఆయన బుధవారం మండలంలోని శివరాం పురం ఎస్సీ కాలనీ సివిల్స్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని చెప్పారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కుల వివక్ష చూపితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతి వ్యక్తికి హక్కులు కల్పించిందన్నారు. స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీటీ ప్రశాంత్, వీఆర్వో చంద్రశేఖర్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోదీ సభకు తరలి రావాలి



**మార్టూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మే2వ తేదీన ప్రజా రాజధాని అమరావతి పున:ప్రారంభోత్సవం సందర్భంగా జరగనున్న ప్రధాని మోదీ సభకు ఏర్పాట్లపై తాబేపల్లిలో బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా మంత్రులు అనగాని సత్య ప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ బాబు, ఎంపీ టి.కృష్ణ ప్రసాద్, సహచర ఎమ్మెల్యేలు, కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలతో సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రధాన మోడీ సభ విజయవంతం కోసం బాపట్ల జిల్లా నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రజలకు రవాణా, ఆహారం, మంచినీరు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో నిర్వహిస్తున్న చారిత్రాత్మక సభకు లక్షలాదిగా తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# మోదీ సభను జయప్రదం చేయండి



**మార్టూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మే 2న అమరావత్ని పునర్నిర్మాణ శంకుస్థాపనలో పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోదీ సభకు భారీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలి రావాలని నియోజకవర్గ పరిశీలకులు వన్యకుల కార్పొరేషన్ చైర్మన్ రాజన్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన నిర్వహించిన మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగనున్న అమరావతి నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొణిజేడులో ప్రత్యేక కూటాలు



**టంగుటూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

టంగుటూరు మండలంలోని కొణిజేడు గ్రామంలో వేసవి సెలవులు రావటంతో స్కూల్‌కు సెలవులు ఇవ్వడంతో క్రిస్టియన్ బ్రదర్ అసెంబ్లీ ఆధ్వర్యంలో రక్షణ సువార్త ఉజ్జీవ సభలు నిర్వహించారు. ఏప్రిల్ 29వ తేదీ నుండి మార్చి ఒకటి వరకు ప్రత్యేక కూటాలు జరుపుకుని మంచి మార్గంలో నడిచేందుకు ఏసు మార్గం తెలియజేస్తుంది. ప్రత్యేకంగా దైవదాసుని పిలిపించుకుని ఆత్మీయంగా ఎదిగేందుకు ఈ కూటాలు ఉపయోగపడతాయని విశ్వాసులకు తెలియజేశారు. ఈ చుట్టు పక్కల నుండి విశ్వాసులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు ప్రొటోకాల్ పాటించాలి

**- ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి**






**మద్దిపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పన అభివృద్దే ధ్యేయంగా ప్రతి అధికారి పని చేయాలని, పంచాయతీ కార్యదర్శులు ప్రొటోకాల్ పాటించాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాల్ నందు సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తూ గ్రామ స్థాయి నుంచి అభివృద్ది సాధించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, గ్రామ స్థాయి రోడ్లు, సైడు కాలువలు నిర్మాణం తదితర అంశాలపై వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం నందుగతంలో తీసుకొచ్చినటువంటి సమస్యలను గుళ్ళపల్లి ఎంపీటీసీ పల్లకి పద్మకుమారి, ఎంపీటీసీ సభ్యులకు ఇచ్చే గౌరవ వేతనం గత రెండు సంవత్సరాల నుంచి మంజూరు చేయట్లేదని ఎంపీడీఓ డీఎస్‌వీ ప్రసాద్‌ను సభాపూర్వకంగా వివరణ కోరారు. దీనిపై ఎంపీడీఓ ప్రసాద్ త్వరలో తమ గౌరవ వేతనలు మంజూరవుతాయని తెలిపారు. దొడ్డవరప్పాడు గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు బెజవాడ శ్రీరామమూర్తి తమ గ్రామంలోని పంచాయతీలో అభివృద్ధి పనులు చేద్దామన్న గతంలో చేసిన పనులకు నిధులు ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రొటోకాల్ పాటించకుండా ప్రస్తుతం ఉన్నటువంటి సర్పంచ్‌లను ఎంపీటీసీలను ఇబ్బంది పెడుతున్నారని ఆయన సభ పూర్వకంగా నిలదీశారు. త్వరలోనే పని చేసి పెడతామని చెబుతూ అధికారులు సమాధానం చెప్పడంతో గత సర్వసభ్య సమావేశంలో కూడా గ్రామ స్థాయి మండల స్థాయి అధికారులకు తెలియపరిచిన కూడా అధికారుల విధానంలో మార్పు లేదని వారు పట్టించుకోవడం లేదని ఎంపీపీ అన్నారు. దీనిపై సక్రమంగా పని చేయునటువంటి అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి ఎంపీడీఓను ఆదేశించారు. గ్రామాలలో చేపట్టిన మౌలిక వసతుల కల్పనలో పంచాయతీ వాళ్లకు తెలియకుండానే నిధులు ఎలా మంజూరు చేశారని గ్రామ సర్పంచ్‌లు నిలదీశారు. గ్రామ పంచాయతీలో సర్పంచ్‌కు తెలియకుండానే అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీపీ దృష్టికి తీసుకురాగా కార్యదర్శులు, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తప్పనిసరిగా ప్రొటోకాల్ పాటించాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. పశు సంవర్ధకశాఖ ఏడీ సుగున్యరావు వివరణ ఇస్తుండగా పలువురు గ్రామ సర్పంచ్‌లు తమరు మొదటగా సభకు హాజరయ్యారని గతంలో కూడా తమ శాఖ తరుపున ఎవరు హాజరు కాలేదని నిలదీయడం జరిగింది. స్థానిక మండల కేంద్రంలో ఆ శాఖకు సంబంధించినటువంటి భవనాన్ని కోట్ల రూపాయలు పెట్టి గత ప్రభుత్వం కట్టించిన కూడా పశువైద్య సేవలు సక్రమంగా అందట్లేదని సభ పూర్వకంగా నిలదీశారు. గతంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయస్వామి మద్దిపాడు గ్రామంలో జరిగిన గోకులం కార్యక్రమంలో గ్రామస్తులు ఫిర్యాదు చేసిన కూడా అతనిలో మార్పు రాకపోగా అధికారులకు తప్పుగా సమాచారం ఇచ్చి తప్పించుకున్నారని ఇప్పటికైనా ఏడీ సుగన్యరావుపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ దృష్టికి ప్రజా ప్రతినిధులు తీసుకువచ్చారు. దొడ్డవరం ఎంపీటీసీ మేరీగ పద్మ తెల్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలోనే ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలను మరో ప్రభుత్వ పాఠశాలలో క్లబ్బు చేస్తున్నారని మా కాలనీలో పిల్లలకు పాఠశాల ఎలా అంటూ విద్య శాఖ మండల అధికారి ఎంవీఆర్ ఆంజనేయులు సభాపూర్వకంగా తమ పాఠశాలలో ఉంచాలి పట్టు పట్టారు. సర్వసభ్య సమావేశం నందు సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డవరప్పాడు సర్పంచ్ బెజవాడ రాము, ఘడియపూడి సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావులు, నాగన్నపాలెం ఎంపీటీసీ ప్రభాకరరావు, ఆరోగ్య శాఖ, పశుసంవర్ధకశాఖ, రెవెన్యూశాఖ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌శాఖ, గ్రామ పంచాయతీల తీర్మాణాలపై విమర్శలు చేశారు. సమావేశం నందు మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అడిగినటువంటి ప్రశ్నలకు, సమస్యలకు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, సర్పంచ్ సంగం జిల్లా అధ్యక్షులు బెజవాడ శ్రీరామ్ మూర్తి(రాము), ఎంపీటీసీ సభ్యులు వాకా కోటిరెడ్డి, పల్లకి పద్మకుమారి, పైనం ప్రభాకర్, బొమ్మల దేవదాసు, సర్పంచ్‌లు నారా వెంకట సుబ్బారెడ్డి, బొమ్మల రామాంజనేయులు, డీటీ అజయ్‌కుమార్‌రెడ్డి, ఆయా శాఖల మండల గ్రామ ఉన్నత స్థాయి అధికారులు, ఇతర గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

## సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లికు చెందిన ఎలకపాటి ఏసుదానం ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఆ బాధిత కుటుంబాన్ని బుధవారం పెద్దదోర్నాల మండల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు, వైకాపా నియోజకవర్గ బీయూసీ అధ్యక్షుడు షేక్షావలి సందర్శించి బాధిత కుటుంబాన్ని ఓదార్చి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ఎలకపాటి ఏసుదానం మృతితో నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని, తనకు ఉన్న దానిలోనే తన చేతనైన సహాయం అందించి నిరాశ్రయ బాధిత కుటుంబాలను ఆదుకుంటానని తెలిపారు. మృతుల కుటుంబాలను ఆదుకోవడంలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి ఎల్లవేళలా ముందుంటాడని, ఇటువంటి బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి మనసున్న మారాజుగా షేక్ షేక్షావలి ముందుకు రావడం అభినందనీయమని బాధిత కుటుంబాలు ఆశీస్సులు తెలుపుతున్నాయి. ఈ కార్యక్రమంలో సేఫ్టీడ్రైవర్స్ యూనియన్ సభ్యులు సర్దార్, విజయ్, వెంకీ, డీఎస్‌కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లి పంచాయతీలో ఉపాధి హామీ పనులు పరిశీలన



**వెలిగండ్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా వీలైనంత మస్టర్ల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకుండదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పని చేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పంచాయతీలో మూగజీవాల కోసం నిర్మించిన నీటి తొట్టెను పరిశీలించారు. ఎండలు సమీపిస్తున్న తరుణంలో మూగజీవాలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ నీటి తొట్టెలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

### రక్షిత ఫార్మ కంపెనీ నూతన కార్యాలయాన్ని

## ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సీఎస్‌పురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు వియ్యంకులు చందన రామేశ్వరరావు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో రక్షిత డ్రగ్స్, ఫార్మా కంపెనీని ఏర్పాటు చేశారు. బుధవారం ఫార్మా కంపెనీనూతన కార్యాలయాన్ని కనిగిరి మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ సీపీ విశాఖపట్నం పార్లమెంటు పరిశీలకులు కదిరి బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు దంపతులు, కేవీ ప్రకాశ్‌రావు, కదిరి పార్థసారధి దంపతులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త గిరిధర్‌రెడ్డి, వరికుంటపాడు మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి, సుంకర అంజనాద్రి, తాతారావు, డాక్టర్ కదిరి వరుణ్, అవినాష్, దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూరాలజీలో సూపర్ స్పెషాలిటీ చేయటం ఇష్టం : డాక్టర్ మధులత



**ఒంగోలు కల్చరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

స్థానిక సీతారాంపురంలో నివాసము ఉండే మధు హాసిని శ్రీ లాస్య ప్రియ విద్యాలయ పూర్వ విద్యార్థిని చిరంజీవి మధుహాసిని జాతీయ సూపర్ స్పెషాలిటీ నీట్ పరీక్షలో 700 ర్యాంక్ సాధించారు. మధుహాసిని ఎంబీబీఎస్ గుంటూరు మెడికల్ కాలేజీలో, ఎండి ఆలిగర్ ముస్లిం యూనివర్సిటీలో చదివారని తన అభిలాష న్యూరో అని, న్యూరాలజీలో సూపర్ స్పెషాలిటీ చెయ్యటం తన ఆశాలక్ష్యం అని ఈ సందర్భంగా డాక్టర్ మధుహాసిని తెలిపారు. మధుహాసిని డాక్టర్ ఆఫ్ మెడిసిన్‌గా ఉన్నత స్థాయికి వస్తున్న సందర్భంలో లాస్యప్రియ విద్యాలయ మేనేజ్మెంట్ వారు, మధుహాసిని తల్లిదండ్రులు నరసింగులు శ్రీనివాస్ ప్రసాద్, శాలిని వారి కుమార్తెకు అభినందనలు తెలియజేశారు.

## సేవా సంకల్ప్ ట్రస్టు ఆధ్వర్యంలో 49వ వారం పేదలకు అన్నదాన వేడుకలు



**సంతనూతలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

సంతనూతలపాడులో బుధవారం నాడు సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 49వ వారం పేద వర్గాలకు అన్నదాన వేడుకలు నిర్వహించారు. అక్షయ తృతీయ భాగంగా ఈ కార్యక్రమానికి దాతలుగా ఒంగోలుకు చెందిన గాదంశెట్టి శ్రీనివాసరావు,లక్ష్మీ సుప్రియ దంపతులు వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్టు శనగల వెంకటరమణ, ట్రస్టు వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామిచౌదరి, ట్రస్టు సభ్యులు ఆర్.జార్జి, వేమా కవిత, శిఘాకొల్లి ధనలక్ష్మీ, గ్రామాల నాయకులు మద్దినేని హరిబాబు, టి.నరసింహారావు, బొడ్డు శంకర్‌బాబు, అబ్బూరి శ్రీనివాసరావు, సాదినేని శ్రీరామమూర్తి, నాదెండ్ల ఆంజనేయులు, వేమా అంకంశెట్టి, మట్టా పోలిశెట్టి తదితరులు పాల్గొన్నారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్, ఎన్నారై పాతూరి సంపత్, చైర్మన్ శనగల వెంకటరమణ పర్యవేక్షణలో దేశ విదేశాల నుండి దాతల సహకారంతో ఒక పక్క సేవలు, మరొక పక్క అన్నదాన వేడుకలను గత 49 వారాల నుండి నిర్వహిస్తున్నారు.

## 2వ తేదీ అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి విరివిగా ప్రజలు తరలిరావాలి



**సంతనూతలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిధిగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యవేక్షణలో ఈనెల 2వ తేదీన జరిగే అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి టీడీపీ అభిమానులు, నేతలు, ప్రజలు విరివిగా హాజరు కావాలని సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు కోరారు. జన సమీకరణ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర టీడీపీ ఆదేశాల మేరకు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ సూచనలు మేరకు ఈ జన సమీకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల టీడీపీ అధ్యక్షులు హరిబాబు పేర్కొన్నారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని హరిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, మంగమూరు, సంతనూతలపాడు గ్రామాల టీడీపీ అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, బొడ్డుశంకర్‌బాబు, బాపట్ల పార్లమెంటు టీఎన్‌టీయుసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు, మండల టీఎన్టీయుసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్, నాదెండ్ల ఆంజనేయులు, ఆళ్ల అవినాష్, బొడ్డపాటి శేషయ్య, వేమా అంకంశెట్టి, చెరుకూరి బోసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉచితంగా టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగపర్చుకోవాలి

**- జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు**



**సంతనూతలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగ పర్చుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ ఎం.వెంకటేశ్వరరావు కోరారు. సంతనూతలపాడు మండల పరిషత్‌కార్యాలయ ఆవరణలో గల నూతన ఎన్ఆర్‌ఈజీఎస్ భవనంలో కొనసాగుతున్న మండల స్థాయి ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించి అనంతరం మహిళలతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు పర్యవేక్షించారు. ఈ టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళలు తమ జీవనోపాధిని పెంపొందించుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు కోరారు. ఈ టైలరింగ్ శిక్షణా కార్యక్రమంలో మహిళలు 70 శాతం అటెండెన్స్ ఉండాలని ఆయన సూచించారు.

# కిశోరి వికాసం శిక్షణ కార్యక్రమం



**వెలిగండ్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండల కేంద్రంలో మహిళాభివృద్ది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెలిగండ్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో సీడీపీఓ జి.దేవకృపావరం అధ్యక్షతన జరిగినటువంటి అంగన్‌వాడీ టీచర్లు ఆశా ఎంఎస్కేలు వీఓలు శిక్షణ కార్యక్రమంలో క్రింది అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎంపీడీఓ మహబూబ్ భాషా మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కిశోర బాలికలు బడి లోపల బడి బయట ఉన్నటువంటి కౌమర దశ బాలికలను గుర్తించి వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా వివిధ అంశాలపై ఐసీపీఎస్ లీడల్ ఆఫీసర్ బి.రత్నప్రసాద్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీలక్ష్మీ, ప్రదం జిల్లా కోఆర్డినేటర్ ప్రసన్న వెంకటలక్ష్మీ, వివిధ శాఖలతో కలిసి కౌమర బాలికల భవిష్యత్తు బలోపేతం చేసేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఏజీ గర్ల్స్ విద్య, ఏజీ గర్ల్స్ ఆరోగ్యం, రుతుస్రావంలో పాటించాల్సిన శుభ్రత, పోషణ, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహ నిరోధక చట్టం, ఫోక్సో యాక్ట్, వ్యక్తిగత ఆత్మరక్షణ, యోగ, ఉపాధి అవకాశములు, బాల్య వివాహం నివారణపై అవగాహన కల్పించారు. వేసవి సెలవుల్లో ప్రభుత్వం వారు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం జరిగించాలని ప్రభుత్వం వారు ఇచ్చిన వివిధ అంశాలలో బాలికలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు అంగన్‌వాడీ కార్యకర్తలు ఎమ్మెస్కేలు, ఆశా వర్కర్లు, యాక్టివ్ సూపర్‌వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభ ఏర్పాట్లపై చర్చించిన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య



**చీరాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మే 2న జరగనున్న ప్రధాని మోడీ సభకు ఏర్పాట్లపై బాపట్ల జిల్లా ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో తాడేపల్లిలో సమావేశమై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవిలు చర్చించారు. సమావేశంలో పాల్గొన్న చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, ఎంపీ టి.కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు. ప్రధాని సభకు బాపట్ల జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలిరానున్న ప్రజానీకానికి అన్ని ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు. సభకు వచ్చే ప్రజలకు రవాణా, ఆహారం, మంచినీరు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పార్టీ నాయకులంతా సమన్వయంతో పని చేయాలని మంత్రులు కోరారు. అంత పెద్ద సభ విజయవంతం కావాలంటే అధికార యంత్రాంగమొక్కటే కష్టపడితే సరిపోదని పార్టీ నేతలు, కార్యకర్తలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు.

## అంగన్‌వాడీ ఫ్రీ ప్రైమరీ స్కూల్ అభ్యున్నతికి పాటుపడాలి



**సంతనూతలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్రీ ప్రైమరీ స్కూల్స్ అభ్యున్నతికి పాటుపడాలని మద్దిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఇవాంజిలిన్ పేర్కొన్నారు. సంతనూతలపాడు సెక్టార్ పరిధిలోని ఒకటవ అంగన్‌వాడీ సెంటర్ నందు బుధవారం నాడు పీపీ 1, పీపీ 2 అసైన్‌మెంట్ కార్యక్రమంను సీడీపీఓ పరిశీలించి అనంతరం మాట్లాడారు.ఐదుసంవత్సరాలులోపుగలపిల్లలందరిని అంగన్‌వాడీ ఫ్రీ ప్రైమరీ స్కూల్లో చేర్పించాలని సూపర్‌వైజర్ నాగలక్ష్మీ కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రంలు, పాఠశాలలో చేర్పించాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మరియమ్మ, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా నుండి 12వ బీచ్ కబడ్డీ స్టేట్ ఛాంపియన్‌షిప్‌కు తదితర జట్టు ఎంపిక




**చిన్నగంజాం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

కాకినాడ బీచ్, కాకినాడ జిల్లాలో జరగనున్న 12వ బీచ్ కబడ్డీ స్టేట్ ఛాంపియన్ షిప్ కోసం ప్రకాశం జిల్లా జట్టును ఖరారు చేశారు. ఈ టోర్నమెంట్ కు ఎంపికైన క్రీడాకారులు ఎన్.ఉమామేశ్వర, బి.సురేష్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పి.బ్రహ్మారెడ్డి, జి.లక్ష్మారెడ్డి, ప్రసాద్‌రెడ్డి ఈ జట్టును ఎంపిక చేయడం కోసం ఈ నెల 20వ తేదీన చిన్నగంజాం మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కళాశాల గ్రౌండ్లో సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించగా 25 మంది పాల్గొన్నారు. వారిలో 15 మందిని ప్రోబబుల్స్‌గా ఎంపిక చేసి 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు కోచింగ్ క్యాంపు నిర్వహించబడింది. అనంతరం 30వ తేదీన తుది సెలక్షన్స్ చేసి మెయిన్ జట్టును ఖరారు చేశారు. ఈ ప్రకాశం జిల్లా జట్టుకు డాక్టర్ నల్లూరి సుబ్బారావు, క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎం.గిరిబాబు, ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా భాస్కరరావు, కార్యదర్శి పూర్ణ చంద్రరరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అక్షయ తృతీయ వేడుకలు



**ఒంగోలు కల్చరల్,ఏఫ్రిల్ 30,ప్రభాతవార్త**

వైశాఖమాసం బుధవారం అక్షయ తృతీయ పండగ సందర్భంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అమ్మవారి దేవస్థానాలు భక్తుల సందడితో పండగ వాతావరణం నెలకొంది. ఒంగోలు లాయర్ పేట షిరిడి సాయిబాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో, కమ్మ పాలెం లోని కాళికా అమ్మవారి దేవస్థానంలో, కొత్తపట్నం బస్టాండ్ నల్లూరి నర్సింహం దగ్గర శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో, గద్దలగుంట మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి దేవస్థానంలో, బాలాజీ రావు పేటలోని కనకదుర్గమ్మ దేవస్థానంలో. కేశవస్వామి పేట లోని విజయదుర్గా అమ్మవారి దేవస్థానంలో, పెళ్లూరు జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానంలో,సంతపేట షిరిడి సాయిబాబా మందిరంలో నాగలక్ష్మి ఆలయంలో, గంటా పాలెం పార్వతమ్మ దేవస్థానం లో, గాంధీ రోడ్డు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో, సమతానగర్ సాగర్‌కాలవ దగ్గర దుర్గా మల్లేశ్వరి దేవస్థానంలో మంగమూరు డొంక గాయత్రి మందిరంలో, కేశవ స్వామి పేటలోని లలితఆశ్రమంలో, ఆలయ అర్చకులు ఉదయం అభిషేకాలు అర్చన అష్టోత్తర పూజలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి ఆశీస్సులు అందించారు. అక్షయ తృతీయ కి ఆభరణాల దుకాణాలలో పండగ సందడి. వైశాఖమాసం బుధవారం అక్షయ తృతీయ పండగ సందర్భంగా ఒంగో నగరంలో బంగారు దుకాణాలు కొనుగోలు దారులతో సందడి నెలకొంది. పెళ్లిళ్ల సీజన్‌కి తోడు అక్షయ తృతీయ రావడంతో నూతన వధూవరులకు బంగారు ఆభరణాలు కొనుగోలుతో సందడి వాతావరణం నెలకొంది.

## కన్నుల పండువగా సీతారాముల శాంతి కళ్యాణం



**సీఎస్‌పురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని రెడ్డిగారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం రుత్వికుల చిమట కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట అభయ ఆంజనేయస్వామి మూల విగ్రహమూర్తికి, జంట నాగులు శిలలు, బలిపీఠంను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. అనంతరం సీతా, రామ ఉత్సవమూర్తులకు శాంతి కళ్యాణం నిర్వహించి అనంతరం సీతా, రామ లక్ష్మణ, హనుమంత ఉత్సవబూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పులి రాధాకృష్ణారెడ్డి, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్‌రెడ్డి, అంబాల చిన్న సుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డి శ్రీనివాసులు, అంబాల శేఖర్‌రెడ్డి, పుట్లూరి యోగేశ్వర్‌రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రామ యోగి తాత తిరునాళ్ల సందర్భంగా బండలాగుడు పోటీలు





**రాచర్ల ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని అచ్చంపేట గ్రామంలో ఈనెల మూడవ తేదీ శనివారం శ్రీశ్రీశ్రీ రామయోగి తాత తిరుణాల మహోత్సవం సందర్భంగా ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు 2 పళ్ళ విభాగం, 6 పళ్ళ విభాగం ఎడ్లకు వేరువేరుగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు రెండు పళ్ళ విభాగం విజేతలకు మొదటి బహుమతి 30 వేలు రెండో బహుమతి 25 వేలు మూడో బహుమతి 20 వేలు నాలుగో బహుమతి 15 వేలు ఆరో బహుమతి 8 వేలు ఏడవ బహుమతి 6 వేలు 8వ బహుమతి 4 వేలు అందజేయడం జరుగుతుందని పాల్గొనదలచిన వారు మూడవ తేదీ ఉదయం ఏడు గంటల లోపు 500 ప్రవేశం చెల్లించి పాల్గొనాలని వివరాలకు రెడ్డి మహేష్ రెడ్డి (9705333487) మారం వెంకటేశ్వర్ రెడ్డి (9912491950) లను సంప్రదించాలని వారు తెలిపారు 6 పళ్ళ విభాగం విజేతలకు మొదటి బహుమతి 50 వేలు రెండో బహుమతి 30 వేలు మూడో బహుమతి 20 వేలు నాలుగో బహుమతి 10 వేలు అందివ్వడం జరుగుతుందని పోటీలో పాల్గొనదలచిన వారు మూడవ తేదీ ఉదయం ఏడు గంటల లోపు 500 రూపాయలు ప్రవేశము చెల్లించి పాల్గొనాలని వివరాలకు ఎస్ భాస్కర్ రెడ్డి (8466972524) సిహెచ్ చంద్రశేఖర్ (9618112542) షేక్ దస్తగిరి(9705700129) లను సంప్రదించాలని వారు కోరారు తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా మూడవ తేదీ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పూజలు అభిషేకాలు జరుగుతాయని అదేవిధంగా ఉదయం ఎనిమిది గంటల నుండి బండలాగుడు పోటీలు ప్రారంభమవుతాయని అన్నారు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నాలుగో తేదీ రాత్రికి సత్య హరిచంద్ర నాటకం ఉంటాయని ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుందని వారు తెలిపారు

## ఈదురు గాలులకు విరిగిపడ్డ చెట్లు విద్యుత్ స్తంభాలు





**రాచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వీచిన ఈదురు గాలులకు చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి విపరీతమైన ఎండలు కాస్తూ ఒక్కసారిగా వాతావరణం చల్ల బడ్డం, అంతలోనే ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తు ఈదురు గాలులు వీచాయి. భయంకరమైన ఉరుములు మెరుపులు వల్ల ప్రజలు భయాందోళనకు గురయ్యారు విపరీతంగా వీచిన ఈదురు గాలులకు అక్కపల్లె గ్రామ సమీపం జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభాలు నెలకొరకడం చెట్లు విరిగిపడ్డం జరిగాయి దీంతో ప్రజల రాకపోకలకు ఆటంకాలు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగాయి సమాచారం తెలుసుకున్న రాచర్ల రెవిన్యూ శాఖ అధికారులు విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే స్పందించి విరిగిపడ్డ చెట్ల తొలగింపు విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టారు విపరీతమైన ఈదురు గాలులు ఉరుములు మెరుపులు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెట్లు టవర్ల క్రింద ప్రమాదాల సంభవించే ప్రాంతంలో ఉండవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హర్షగౌడ్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్లు బీ జాషువా ఇమ్మానియేల్ టి ప్రభాకర్ విద్యుత్ శాఖ ఏఈ కే బాల గురవయ్య వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తొండమళ్ళ వారి కేశఖండనలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి





**రాచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

మండలంలోని యడవల్లి గ్రామం లో బుధవారం జరిగిన తొండమళ్ళ జనార్ధన్ వారి కేశఖండన కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు జనార్ధన్ కుటుంబ సభ్యులు స్థానిక టిడిపి నాయకులు స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు అనంతరం ఆయన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అశోక్ రెడ్డిని జనార్ధన్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు భవనం పుల్లారెడ్డి భవనం శ్రీధర్ రెడ్డి గిద్దలూరు టిడిపి బీసీ నాయకుడు తొండమళ్ళ బ్రహ్మయ్య శ్రీనివాసులు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు .

## ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచండి : ఏపీడి భాస్కరరావు



**రాచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఉపాధి హామీ పథకం బేస్తవారిపేట క్లస్టర్ ఏపీడి ఎస్ భాస్కర్ రావు అన్నారు రాచర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ ఎపిఓ ఆర్ మహాలక్ష్మి అధ్యక్షతన బుధవారం ఆయన ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య తక్కువగా ఉందని కూలీల సంఖ్య పెంచేందుకు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు క్లస్టర్లో 40 వేల మంది కూలీలతో పనులు జరిపించాలని ప్రభుత్వం ఆదేశించిందని ఈ ప్రక్రియ ఏప్రిల్ ఒకటి నుండి జూన్ 30 లోపు అమలు పరచాలని సూచించిందని, కానీ మనం 30 వేల మంది కూలీలతోనే పనులు జరిపిస్తున్నామన్నారు మిగిలిన కూలీలను కూడా పనికి వచ్చేలాగా చూడాలని ప్రభుత్వం మనకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని అన్నారు కూలీలను పెంచడంతోపాటు వారికి చేసిన పనులకు తగ్గ వేతనం కూడా లభించేలా సిబ్బంది చూడాలన్నారు ప్రస్తుతం మండలంలో జరిగే ఫారం ఫాన్డ్స్ క్యాటిల్ టబ్స్ క్యాటిల్ షెడ్స్ ఫీడర్ చానల్స్ నకడిత కందకాలు పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు క్యాటిల్ టబ్స్ 350 పూర్తి చేయాల్సి ఉందని వాటిలో 250 మాత్రమే పూర్తి చేశామని మిగిలినవి కూడా ముగింపు దశలో ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలి అన్నారు మిగిలిన పనులు కూడా నిర్ణీత సమయంలో పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు అదేవిధంగా కూలీలకు పి ఎం జె వై ఇన్సూరెన్స్ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ ఏపీఎం పి రమేష్ బాబు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు కోటిలింగారెడ్డి శ్రీనివాసులు సత్తిబాబు బిఎఫ్ టి కోటి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# సచివాలయ వ్యవస్థపై దృష్టి సారించండి




**మార్కాపురం ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

పట్టణంలోని పలు సచివాలయాలలో కంప్యూటర్లు ,ప్రింటర్లు, సక్రమంగా పనిచేయడం లేదని, సిబ్బంది కూడా సక్రమంగా అందుబాటులో ఉండడం లేదని సచివాలయ వ్యవస్థపై దృష్టి సారించాలని పలువురు కౌన్సిలర్లు కోరారు,మార్కాపురం పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ అధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములు కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగింది, సాదాసీదాగా జరిగిన ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు,, మున్సిపాలిటీ పార్కులలో పలు సామాగ్రి నిర్వీర్యమే ఉన్నాయని వాటిని మరమ్మతులు చేయడమో, లేక వాటి స్థానంలో కొత్తవి అమర్చడం చేయాలని కోరారు, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కూడా సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం లేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు, కమిషనర్ నారాయణరావు సమాధానం ఇస్తూ మున్సిపాలిటీకి తగినన్ని నిధులు రాకపోవడంతో ఇబ్బందికరంగా ఉందని, మంత్రి నారాయణ చొరవతో ఇప్పుడిప్పుడే నిధులు అందుతున్నాయని అన్ని సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతాయని సమాధానం ఇచ్చారు, సచివాలయాల పరికరాలు, పార్క్ సామాగ్రి, సీసీ కెమెరాలు మరమ్మత్తులు నిమిత్తం 4.50 లక్షలు బిల్లు మంజూరుకు పెట్టామని త్వరలోనే పై సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు, ఆర్థిక సంవత్సరం దాటవేయడంతో, మున్సిపాలిటీకి తగినన్ని నిధులు వస్తాయని ఆశగా ఎదురుచూస్తున్నామన్నారు,, మున్సిపాలిటీ అభివృద్ధి పనుల నిమిత్తం గుత్తేదారులు ముందుకు రావడంలేదని బిల్లులు సకాలంలో చెల్లించకపోవడమే అందుకు కారణం అని, త్వరలోనే గుత్తేదారుల సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని అన్నారు, మున్సిపల్ చైర్మన్ బాల మురళి కృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి కి సంబంధించి అనధికార లేఅవుట్లు అధికమయ్యాయని ఇలాంటి లేఅవుట్లపై కొరడా దులిపించాల్సిన అవసరం ఉందని అన్నారు, అనధికార లేఅవుట్లు లో వేసిన ప్లాట్లను ఎవరు కొనుగోలు చేయవద్దని అలాంటి ప్లాట్లు రోడ్లు కరెంటు నీరు డ్రైనేజీ సదుపాయాలు కల్పించబడవని ప్రజలు గమనించాలని పత్రికల పరంగా ప్రకటనలు ఇచ్చినప్పటికీ అనధికార లేఅవుట్ల ప్లాట్ల యజమానులు విక్రయాలు రిజిస్ట్రేషన్లు చేసుకుంటూ పోతున్నారని ఇలాంటి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు, మున్సిపల్ సమావేశాలకు వరుసగా మూడు నెలలు హాజరు కాని వారు 9 మంది వరకు ఉన్నారని అలాంటి వారిని గుర్తించి తక్షణమే నోటీసులు జారీ చేయాలని అధికారుల కు సూచించారు, పుర ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పొదుపుగా నీటిని సరఫరా చేస్తూ ఉన్నామని, 75!! వేసవిని దాటవేశామని, రానున్న రోజులలో కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు, మున్సిపాలిటీలోని ఏ వార్డులలో కూడా డీప్ బోర్లు పని చేయకుంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని చైర్మన్ కోరారు, పట్టణంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే పరిస్థితి లేదని అన్నారు,, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ మే నెల మూడు నాలుగు తేదీలలో పట్టణంలోని అన్ని వార్డులలో డీసీ టెస్ట్ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమం ద్వారా కాలువలో పూడిక పూర్తిస్థాయిలో పూడిక తీయడం జరుగుతుందని, వార్డ్ కౌన్సిలర్లు ఈ విషయంలో దృష్టి సారించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు, కౌన్సిలర్లు ఈ విషయంలో పూర్తిస్థాయిలో సంతృప్తి చెందితేనే గుత్తేదారుడికి బిల్లు చెల్లించడం జరుగుతుంది అని అన్నారు,, స్థానిక కొండపల్లి రోడ్డులో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని,, గోశాల ఏర్పాటు విషయంలో సలహాలు సూచనలు ఇచ్చేవారు తప్పనిసరిగా తనకు సంప్రదించాలని కమిషనర్ కోరారు, ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు, మున్సిపాలిటీలోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయండి

### - మాజీ మండల పార్టీ అధ్యక్షులు రోడ్డ వెంకటరామయ్య



**దొనకొండ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మొట్టమొదటిసారిగా రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా అమరావతిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు, శంకుస్థాపనల నిమిత్తం రాష్ట్రానికి ఈ నెల రెండవ తారీకు శుక్రవారం వస్తున్న సందర్భంగా , దొనకొండ మండలం నుండి అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు నాయకులకు దొనకొండ నుంచి అమరావతి నరేంద్ర మోడీ బహిరంగ సభకు వెళ్లడానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని. కావున పార్టీ శ్రేణులు రెండవ తారీకు శుక్రవారం ఉదయం పది గంటలకి ఆనంద ఆశ్రమం దగ్గరికి చేరుకోవాలని భారతీయ జనతా పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు రోడ్డ వెంకటరామయ్య తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు వెంకటరామయ్య, యువమోర్చా నాయకులు బత్తుల శ్రీనివాసరావు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు




**దర్శి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

దర్శి వ్యవసాయ మార్కెట్ కేంద్రం లో బుధవారం కందుల కొనుగోలు కేంద్రాని ప్రారంభించిన దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం సహకారసంఘాల ఆధ్వర్యంలో రైతులు పండించిన కందులను కొనుగోలు చేసే విధంగా రైతులకు గిట్టుబాటు ధరగా సుమారు రూ.7550 క్వింటాకు నిర్ణయించి కందులుకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు అగ్రికల్చర్ ఏడీఏ బాలాజీ నాయక్, నాగభూషణం, సహకారసంఘమునకి సంబంధించిన జిలాని,సెక్రటరీ, నాయకులు యాదగిరి వాసు,సంగా తిరుపతిరావు,శోభారాణి, నన్నపనేని అంకయ్య, శ్రీనాథ్, రామగిరి,కామిరెడ్డి,వెలుగొండారెడ్డి, మానుకొండమల్లిఖార్జునరావు, గుర్రంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలను చేయించుకోవాలి



**ముండ్లమూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని రైతులు తమ పొలంలోని పోషక విలువలను తెలుసుకోవడం కొరకు భూసార పరీక్షలను చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫరూక్ తెలియజేశారు.ఇందులో భాగంగా బుధవారం పులిపాడు, ఉల్లగల్లు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాలను ఆర్ఎస్కే సిబ్బంది సేకరించారు. ముండ్లమూరు మండలంలోని 17 రైతు సేవా కేంద్రాలలో 935 మట్టి నమూనాలను సేకరించేందుకు ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల వ్యవసాయాధికారి వారు మాట్లాడుతూ రైతులు తమ భూమి యొక్క పోషక విలువలు తెలుసుకొని వాటి ఆధారంగా ఎరువులు వేసి సరైన పంటను తెలుసుకొని సాగు చేసుకోవాలని తెలియజేశారు. మట్టి నమూనా పరీక్షించేందుకు నిర్దేశించిన యాప్ లో నమోదు చేసుకున్న రైతులకు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ప్రభుత్వం వారు సూక్ష్మపోషకాలను రాయితీపై అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

**కనిగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

2025 పదో తరగతి పరీక్షా ఫలితాలలో కనిగిరి పట్టణంలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులు అమృత గురునాథ వైష్ణవి, వెంకట సాయి మిడిల్ వీరిని వాసవి సత్ర సముదాయంలో జాతీయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, పట్టణ ఆర్యవైశ్య సంఘం, కనిగిరి శ్రీ విష్ణు రైస్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ రావూరి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగొలు వెంకట చంద్రశేఖర్, దేవకి శ్రీనివాసులు, బచ్చు వెంకట రమేష్, కొలిశెట్టి వెంకట స్వామి, నార్లపాటి మల్లిఖార్జునరావు, నాదెళ్ల నరసింహారావు, తాళ్లూరు పెద్ద వెంగలయ్య, కోట కొండలు, రాచర్ల నరేష్ కుమార్, అద్దంకి సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోళ్లను పరిశీలించిన వైసీపీ నాయకులు



**ముండ్లమూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం బెల్లంపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో బుధవారం పొగాకు కొనుగోలను పరిశీలించిన వైసీపీ నాయకులు, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండలం వైఎస్సార్‌సీపీ నాయకులు మేడికొండ జయంతి, చింత శ్రీనివాసులురెడ్డి, బంక నాగిరెడ్డి, తాతపూడి రత్నరాజు, పాలడుగు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# బిసి భవన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



**మార్కాపురం. ఏప్రిల్ 30 ,ప్రభాతవార్త**

జమ్మూ కశ్మీర్‌లోని పహాల్గాంలో పర్యాటకులపై ఇటీవల ఉగ్రవాదుల జరిపిన దుశ్చర్యలను ఖండిస్తూ బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎల్ పి యాదవ్ ఆధ్వర్యంలో హిందు,ముస్లిం, క్రిష్టియన్‌సోదరులతో బుదవారం పట్టణంలో శాంతిర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ బిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉన్న భారత్ ను విచ్ఛిన్నం చేసేందుకే పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకులపై కాల్పులు జరిపి హత్య చేయడం అమానుషమని అన్నారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్ర ముకలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో పాక్ అనేక సందర్భాల్లో భారత్‌పై కాలు దువ్వడం,తిరిగి తోక ముడుచుకొని కూర్చోవడం అలవాటేనని విమర్శించారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న దేశాల్లో పాక్ ఒకటని, ఇటువంటి పాకిస్తాన్ ను అంతర్జాతీయ సమాజం బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ముందుగా ఆ దేశంలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల బాగోగులు చూడాలని పి ఎల్ పి యాదవ్ హితవు పలికారు. బిసి భవన్ నుండి బయలు దేరిన కొవ్వొత్తుల ర్యాలీ పాత బస్టాండ్ లోని గాంధీ పార్క్ వద్దకు చేరుకున్న అనంతరం పహల్గమ్ ఘటనలో మృతి చెందిన 26 మంది అమర వీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్లూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ,నియోజక వర్గ బీజేపీ ఇన్చార్జి పీవీ కృష్ణారావు,ప్రముఖ సామాజిక ఉద్యమకారులు ఎస్కే నజీర్ అహ్మద్, క్రిష్టియన్ అసోసియేషన్ నాయకులు జోబు దానం, రాజ్ కుమార్,కార్మిక నాయకులు షాబుద్దిన్, బిసి సంక్షేమ సంఘం నాయకులు ఇ.రంగస్వామి గౌడ్, ఆర్‌టిసి యూనియన్ నాయకులు చేతుల శ్రీనివాసులు, నాయక్, మెట్ల చెంచయ్య యాదవ్,బుర్రి వెంకటేశ్వర్లు,అల్లం శ్రీనివాస్,టిపి.వెంకటేశ్వర్లు, రంగనాయకులు,లక్ష్మీనారాయణ,బత్తుల పెద్ద అల్లూరయ్యతో పాటు పలువురు పాస్టర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.

## జూనియర్ అకౌంటెంట్ ప్రసాద్ చంద్రకు ఏపీటీఎస్ఏలో కీలక పదవి



**కనిగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

కనిగిరి ఉపఖజనా కార్యాలయంలో జూనియర్ అకౌంటెంట్‌గా సేవలందిస్తున్న కే.ప్రసాద్ చంద్ర ఇటీవల ఆంధ్రప్రదేశ్ ట్రెజరీసిబ్బంది సంఘం (ఏపీటీఎస్ఏ) ప్రకాశం జిల్లా కార్యవర్గంలో జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగాఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు . కనిగిరి తాలూకా ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్ చంద్రను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేశారు. సంఘ నాయకులు ఆయనకు హార్థిక అభినందనలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి, కార్యదర్శి హజరత్ అలీ, జాయింట్ సెక్రటరీ జి.కిరణ్ కుమార్, ఖజానాదారు పీవీసీ కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, రసూల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. కే.ప్రసాద్ చంద్రకు జాయింట్ సెక్రటరీగా అవకాశం కలిగినందుకు ఉద్యోగ వర్గాలలో హర్షం వ్యక్తమవుతోంది.

## వైవీకి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దద్దాల, నాయకులు



**కనిగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మే 1న రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా కనిగిరి వైఎస్సార్ సీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్ యాదవ్ బుధవారం ఒంగోలు పట్టణంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు దీర్ఘాయుష్షుతో కూడిన విజయవంతమైన రాజకీయ జీవితం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు, జడ్పీటీసీ సభ్యుడు గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండల అధ్యక్షుడు జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి, నాయకులు ఆవుల భాస్కర్‌రెడ్డి, గాంధ్లపర్తి ఆదినారాయణరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, శ్రీరామ శ్రీనివాసులు, సైకం ఏడుకొండలురెడ్డి, చెనికల శ్రీనివాసులు, భారా షరీఫ్, నాగమణి, సుస్మిత, తుపాకుల ఆంజనేయులురెడ్డి, పాలేటి ప్రేమ్ కుమార్, కోడూరి రామసుబ్బారెడ్డి, పోలు మోహన్‌రెడ్డి, షేక్ నాగూర్ భాష, ఈర్ల శ్రీను, మడతల వెంకటేశ్వరరెడ్డి, తోకల బ్రహ్మయ్య, ఇండ్ల శ్రీకాంత్, కంటూ కేశవ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

### అక్షయ తృతీయ సందర్భంగా వికలాంగులకు

## ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన గాదంశెట్టి సుబ్బారావు



**పామూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

అక్షయ తృతయ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ రోజు బంగారం కొంటే తమ ఇంటాసిరులు కలుగుతాయని, భోగభాగ్యాలు కలుగుతాయని ఒక నానుడిని పక్కన పెట్టి పేదవారికి సహాయ సహకారాలు అందించాలన్న ఉద్దేశంతో తన వంతు విధిగా చిరుప్రాయ సహాయం చేసి పదిమందిచే ప్రశంసలు అందుకున్న మాజీ సర్పంచ్ సూర్యచంద్ర సేవా సంస్థ అధ్యక్షులు దర్శి మనోహర్ భావమరిధి గాదంశెట్టి సుబ్బారావు ప్రశంసనీయుడని పలువురు తెలిపారు. ఈ సందర్భంగా దర్శి మనోహర్ ధర్మపత్ని రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అక్షయ తృతీయ నాడు ఏదొక సేవ కార్యక్రమం చేయాలనే తలంపుతో ఇటీవల యాక్సిడెంట్‌లో కాలు కోల్పోయిన నారాయణ రెండు కళ్లు లేని సౌభాగ్యమ్మ, నడవలేని స్థితిలో ఉన్న మీరావలి అనే వ్యక్తులకు ఎంతో విలువ గల ట్రైసైకిళ్లను పంపిణీ చేశామన్నారు. తమకు ఉన్న దాంట్లో పది మందికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్న సుబ్బారావు లక్ష్యాన్ని నెరవేర్చేందుకు సూర్యచంద్ర సేవా సంస్థ తరుపున ఎల్లవేళలా ఉందుంటామని మనోహర్ ప్రసాద్ తెలిపారు. నిరుపేదలు, అనాధలైన పిల్లలకు తమ వంతు సహాయ సహకారాలు చేస్తామన్నారు. శాస్త్రాలు సైతం సాటివానికి సాయం చేయాలని చెప్తున్నాయి తప్ప ఉన్నదంతా కూడబెట్టుకుని వారసులకు పంచిపెట్టమని లేదని ఆయన తెలిపారు.

### కిశోర బాలికలకు బాల్య వివాహాలపై,

## బాలల అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలి

### - ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, ఎంపీపీ గంగసాని లక్ష్మీ, ఎంఈఓ కరుణకుమారి



**పామూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

వేసవి సెలవుల్లో కిశోర బాలికలకు బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, ఎంపీపీ గంగసాని లక్ష్మీ, ఎంఈఓ కరుణ కుమారిలు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ అధ్యక్షతన మహిళా పోలీసులకు, ఎంపీహెచ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలు, వీఓఏలకు కిశోర వికాసం ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఎంపీపీ గంగసాని లక్ష్మీ, ఎంఈఓ కరుణకుమారి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కిశోర బాలికలకు గ్రామ స్థాయిలో ఐదుగురు కమిటీ సభ్యులు కిశోర బాలికలను గుర్తించి 10 లేక 15 మందిని గ్రూపుగా చేసి వ్యక్తిగత పరిశుభ్రత, నైతిక విలువలు, ట్రాఫికింగ్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం మండల కమిటీ మెంబర్, స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు,వీఓఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్ రామసుబ్బులు, టి.అమల, అనిత, వాణి, రమీజ తదితరులు పాల్గొన్నారు.

## వరాహ లక్ష్మీనరసింహునికి లక్ష తులసి పూజ



**సింగరాయకొండ, ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాత సింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి, యోగానంద లక్ష్మీనరసింహస్వామి, రాజ్యలక్ష్మి, అమ్మ వార్లకు స్వయంభు ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి మూలవిరాట్‌ను చందనంతో అలంకరించి పూజలు చేశారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు లక్ష తులసి దళాలతో ప్రత్యేక పూజలను వేద పండితులు మంత్రోచ్ఛారణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాలు నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,లక్ష తులసి దళ పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహచార్యులు, ఉదయగిరి లక్ష్మీనరసింహచార్యులు,మాలకొండ దేవస్థానం ప్రధాన అర్చకులు విక్కిరాల లక్ష్మీ నరసింహచార్యులు, ఆలయ ఈ.ఓ కృష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.

## మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



**పామూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

అక్షయ తృతీయ పర్వదిన సందర్భంగా పామూరు మానవతసేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నాడు వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మానవ సభ్యులు మాట్లాడుతూ పామూరు మానవత సేవా సంస్థ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాల్లో తమ వంతు విధిగా సభ్యులుగా కొనసాగడం ఆనందదాయకం అన్నారు. పేదవారికి ఏ ఆపద వచ్చిన ముందుగా భరోసా కల్పిస్తూ వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే కాక వారికి అన్ని విధాలుగా అండగా రాష్ట్ర వ్యాప్తంగా సంస్థ శాఖలు విస్తరించి అభాగ్యుల సేవలో తామున్నామంటూ ముందుకు వస్తుండడం శుభపరిణామమన్నారు. స్థానిక కనకమహాలక్ష్మి రెడిమెడ్ షాపు ముందుగా జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు కోటా నరసింహారావు ,సంస్థ అధ్యక్షులు మెడబలిమి మునలయ్య చేతుల మీదుగా బాట సారులకు మజ్జిగ పంపిణీ చేశారు. నేరేళ్ల బాబురావు, ఆర్థిక కార్యదర్శి తోట రమేష్, కన్వీనర్ వెండిదండి వెంకటేశ్వరరెడ్డి, తిరుపతిరెడ్డి, మిరియం పరమేశ్వరరావు, ఆకుల మాల్యాద్రి(చిన్న),ఎం.తిరుపతిరెడ్డి, రాజేంద్రబాబు,లక్ష్మణరావు, హరి,సత్యనారాయణ, కృష్ణయ్య, రంగారెడ్డి, కొరివి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత కనిగిరి మన లక్ష్యం

### - చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

బాల్య వివాహాలకు చెక్ పెట్టేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలోని దేవాలయం, మసీదు, చర్చి మత పెద్దలతో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి మత పెద్దలకు వివరించి, ఈ చట్టం ప్రకారం బాల్య వివాహం చేయడం, ప్రోత్సహించడం, అటువంటి వివాహాలకు హాజరు కావడం నేరంగా పేర్కొన్నారు. వివాహ సీజన్ నేపథ్యంలో ఇలాంటి వివాహాలను నిరోధించేందుకు మత సముదాయాలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలుకలిసి పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మత పెద్దలు బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మంద్రు రమేష్‌బాబు, సార్ఢ్ సంస్థ ప్రతినిధి సలోమి, సంఘం పెద్దలు కుంచెం జక్రయ్య, దాసరి విజయ్ కుమార్, పాస్టర్ కునిగపోగు జోసఫ్, సిదార్థ, గూడూరి అబ్రహం లింకన్, ముస్లిం పెద్దలు, షేక్ అహ్మద్ అలీ, షేక్ మెహబూబ్ అలీ, షేక్ మెహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని తరిమికొట్టి భారతదేశాన్ని కాపాడాలి

### - కనిగిరి ముస్లిం ఐక్య వేదిక పిలుపు



**కనిగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ఉగ్ర వాదాన్ని తరిమికొట్టి.. భారత దేశాన్ని కాపాడాలని కనిగిరి ముస్లిం ఐక్యవేదిక సంయుక్తంగా పిలుపనిచ్చింది. బుధవారం కనిగిరి ఒంగోలు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జమీయత్ ఏ ఉలామా, అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిని ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. మతోన్మాదం నశించాలని, హిందూ ముస్లింలు ఐక్యమత్యంగా ఉంటూ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జమియాత్ ఏ ఉలామా ముక్తి అబ్దుల్ కలాం, అంజుమన్, ఇస్లామియా ఏ కమిటీ మాజీ కార్యదర్శి సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడిలో హిందూ ముస్లింలు చనిపోయారని కేవలం ఒక మతం వారు చనిపోయారని మీడియా చెప్పడం సమంజసం కాదన్నారు. ఉగ్రవాదాన్ని హిందూ ముస్లింలందరూ ఐక్యంగా నిలబడి ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని పిలుపునిచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో పట్టపగలు పర్యాటకులను కాల్చి చంపుతుంటే భద్రతా సిబ్బంది ఏమయ్యారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చొరువ చూపి జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేస్తే ఉగ్రవాదులను తుద ముట్టించవచ్చని అన్నారు. ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వాలు ప్రజలందరూ కలిసి ఉగ్ర వాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమీయత్ కమిటీ సభ్యులు మౌలానా గులాం రసూల్, ముక్తి సద్దాం, మౌలానా రబ్బాని, మహమ్మద్, అలీ, బిలాల్, అయాబ్, యాసిన్, ఇర్ఫాన్, ఇతర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కేంద్రం మావోయిస్టులు కాల్పులు విరమణ ప్రకటించాలి



**చీరాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులు తక్షణమే కాల్పులు విరమణ ప్రకటించాలని శాంతి చర్చలకు సంకేతాలు ఇవ్వాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. బుధవారం ఉదయం చీరాల పట్టణంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన శాంతి ర్యాలీలో ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత జన సమాఖ్య వ్యవస్థాపకులు డాక్టర్ మాచర్ల మోహన్‌రావు ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ మధ్య భారత దేశ రాష్ట్రాలైన విస్తరించిన ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం దారుణమారణకాండను కొనసాగించడం ద్వారా భారత పౌరులను హతమారుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ పౌరులు తమ ఓట్ల ద్వారా ఎన్నుకున్న పాలకులు ప్రకృతి వనరులను అటవీ ఖనిజ సంపదలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా కార్యచరణ రూపొందించకపోగా విదేశీ బహుళ జాతి సంస్థలకు దోచిపెట్టడంలో భాగంగా ఊడిగం చేస్తూ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. నల్లబోతుల మోహన్‌కుమార్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు గాదె హరినారాయణరావు, చీరాల అభివృద్ధి సాధన సమితి నాయకులు శీలం రవికుమార్, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరి వాసులు మాట్లాడారు. కాల్పులు విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీల పోరాటాలు వర్ధిల్లాలని కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, ఆపరేషన్ తక్షణమే నిలిపివేయాలని కేంద్రం కాల్పులు విరమణ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చీరాల పట్టణంలో జరిగిన శాంతి ర్యాలీలో ముస్లిం లీగ్ నాయకులు షేక్ బషీర్ అబ్దుల్లా, దేవన వీర నాగేశ్వరరావు, మేడిన వెంకటరెడ్డి, గుంటూరు మల్లిఖార్జున, షేక్ జిలాని, మానికల పోలీసు, ఏలియా, కనకయ్య, పద్మ, సత్యానందం, గోసాల అశోక్, ఆదివాసీ మహిళలు, సీనియర్ సిటిజన్స్, కార్మికులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపు ప్రారంభం



**చీరాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

చీరాల మండలం జాండ్రపేట గ్రామంలోని బీవీఎస్బీఎస్ ప్రభుత్వఉన్నత పాఠశాలలో బుధవారం నుండి సమ్మర్ కోచింగ్ కార్యక్రమం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో చట్టు పక్కలగ్రామాల నుంచి 210 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ ప్రతినిధి షేక్ జిలాని మాట్లాడుతూ 40 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమానికి ఎటువంటి రుసుము లేకుండా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంపులో కరాటే, కర్ర సాము, బాక్సింగ్, యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ బొడ్డుబాలచంద్రరరావు, రామారావు, కోటయ్య బాబు, సూర్యచంద్ర,ఆంజనేయులు, శిక్షకులు,అమీన్‌రెడ్డి,యుగంధర్, వెంకటప్పరెడ్డి,ప్రసాద్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

1-5Pg5exHNWMJQE_1-5Pg5exHNWMJQE.qxd 4/30/2025 10:58 PM Page 1



# మోస్ట్‌వాంటెడ్ హఫీజ్ సయీద్‌కు పాక్ పటిష్టభద్రత!




**లాహోర్, ఏప్రిల్ 30:** జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా టాప్ కమాండర్ హఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడికి పాల్పడింది తామే అని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)' ప్రకటించినప్పటికీ.. దీని వెనుక హఫీజ్ హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ కరుడు గట్టిన ఉగ్రవాదికి పాకిస్థాన్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హఫీజ్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అయినప్పటికీ రహస్య ప్రదేశంలో కాకుండా లాహోం లోని జోరమ్ తౌమ్ అనే అత్యంత రద్దీ ప్రాంతంలో తన ఫ్యామిలీతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతడికి పాక్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను కల్పిస్తుండటం గమనార్హం. హఫీజ్ నివాసం వద్ద పాక్ ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం భద్రత కల్పిస్తున్నట్లు నిఘా సంస్థలు గుర్తించాయి. ఇందుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు కూడా ప్రస్తుతం బయటకు వచ్చాయి. హఫీజ్ ఇంటి వద్ద 24 గంటలూ ప్రభుత్వం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. అతని ఇంటి వద్ద పార్క్, మసీదు, మదర్సాలు కూడా ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుస్తోంది. భవనం కింద ఓ బంకర్ కూడా ఉందని నిఘా సంస్థలు పసిగట్టాయి. అయితే పాక్ ప్రభుత్వం మాత్రం హఫీజ్ జైల్లో ఉన్నాడంటూ బుకాయిస్తుండటం ఆందోళన కలిగించే విషయం. ఉగ్ర సంస్థకు నిధులు సమకూర్చిన కేసులో అతడికి 31 ఏళ్ల జైలు శిక్ష పడిందని, అతడు జైల్లోనే ఉన్నాడని వాదిస్తోంది. కానీ, హఫీజ్ మాత్రం చాలా ఏళ్లుగా బహిరంగంగా ప్రజల మధ్యలోనే స్వేచ్ఛగా తిరుగుతున్నట్లు నిఘా సంస్థలు చెపుతున్నాయి. లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉండే కరుడుగట్టిన ఉగ్రవాదుల బృందం ఈనెల 22న బైసరాన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న విషయం తెలిసిందే. నిఘా వర్గాల సమాచారం ప్రకారం ఆ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. ఆ ఉగ్రవాదులకు స్థానిక ఉగ్రవాదులతోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు కొందరు సహకరించినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ మద్దతుతో హఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సాయపడి ఉండవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముంబైలో 26/11 దాడికి కారకుడైన హఫీజ్ సయీద్ ఈ దాడిలో పాల్గొన్న టెరరిస్టులకు కూడా అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉగ్రదాడికి పాల్పడిన బృందం చాలాకాలంగా కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది సోనామార్గ్, బూతాపత్రీ, గందేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలుపంచుకున్నట్లు తెలిసింది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టెన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ మరణించారు. ఇక సయీద్‌ను భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి కూడా అతడిని అంతర్జా తీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతడి తలపై అమెరికా 10 మిలియన్ డాలర్ల రివార్డ్ ప్రకటించింది.



## భాక్రా మిగులునీటిని మాకిచ్చేయండి

### పంజాబ్‌కు హర్యానా సర్కారు విజ్ఞప్తి

**చండీఘర్, ఏప్రిల్ 30:** పంజాబ్‌వద్ద భాక్రా రిజర్వాయర్‌లో అదనంగా మిగిలిపోయిన తాగునీరు తమకు ఇవ్వాలని హర్యానా అభ్యర్థిస్తోంది. లేకపోతే ఆ నీరు పాకిస్థాన్‌కు వెళ్లడం మినహా ప్రయోజనం ఉండదని వెల్లడించింది. భారత్ సింధూజలాల ఒప్పందం నిలిపివేత క్రమంలో హర్యానా సిఎం నాయబ్‌సింగ్ సైనీ కీలకప్రకటనచేసారు. సింధుజలాల ఒప్పందంపరిధిలోని అతిపెద్ద ఆనకట్టల్లో భాక్రా ఒకటి. జూన్‌నాటికి భాక్రానంగల్ ఆనకట్టను ఖాళీ చేయడం అవసరం. అప్పుడే వర్షాకాలంలో నదీజలాలు నిల్వచేసుకోవచ్చు. రిజర్వాయరులో నీరులేకపోతే అదనపు జలాలు హరి-కె-పట్టాన్‌నుంచి పాకిస్థాన్‌లోకి వెళ్లిపోతా యని, అటు పంజాబ్ ఇటు హర్యానాకు ఎలాంటి మేలు జరగదని నాయ్‌సింగ్ చెప్పారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉన్నరోజులన్నీ నీటి విడుదలకు పంజాబ్ ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరాలులేవు. ప్రస్తుతం అక్కడ ఆప్‌ప్రభుత్వం లేదు. అలాంటి సమయంలో ఢిల్లీప్రజలను శిక్షించేలా అలాంటిప్రకటనలు ఎందుకుచేస్తున్నారు. అసలు హర్యానాకు రావాల్సిన వాటా జలాలే అందుబాటులోకి రాలేదు. గతనెల భాక్రాబేస్‌మేనేజ్‌మెంట్‌బోర్డు విడుదలచేసిన నీటిలో పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీకి పోగా హరియానాకు మిగిలింది కేవలం 6800 క్యూసెక్కులుమాత్రమే ఉంది. ఇక న్యాయంగా హర్యానాకు వాటా ఇచ్చినా అది భాక్రా ప్రాజెక్టులో నిల్వ ఉండే నీటిలో 0.0001శాతంతో సమానం అని నాయబ్‌సింగ్ అన్నారు.



## వారంరోజులుగా సరిహద్దుల్లో పాక్ కవ్వింపు కాల్పులు

### తిప్పికొడుతున్న భారత్ బలగాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 30:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో సంయవనం పాటించాల్సిన పాకిస్థాన్ సరిహద్దులో వక్రబుద్ధిని ప్రదర్శిస్తోంది. నియంత్రణ రేఖ వద్ద దుశ్చర్యకు పాల్పడుతోంది. గత ఐదు రోజులపాటు సరిహద్దులోకాల్పుల విర మణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన దాయాది దేశం తాజాగా బుధవారం 6వ రోజు కూడా భారత సైన్యంపై కాల్పులకు తెగబడింది. దీంతో పాక్‌భారత్ సరిహద్దులో రెండు దేశాల మధ్య ఏం జరుగుతోందో అన్న భయాందోళనలు నెలకొన్నాయి. గతఅర్ధరాత్రి జమ్ముకశ్మీర్‌లోని నాలుగు సరిహద్దు జిల్లాల్లో పలు సెక్టార్లలో భారత సైన్యం పైకి కాల్పులు జరిపింది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న పరగ్వాల్ సెక్టార్‌తో పాటు రాజౌరీ జిల్లాలోని సుందర్‌బనీ, నౌషెరా, అఖ్నూర్ సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు జరిపినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. అయితే భారత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ కాల్పులకు పాల్పడినట్లుగా పేర్కొన్నాయి. అటూ బారాముల్లా, కుప్వారా జిల్లాల్లోనూ కవ్వింపు చర్యలకు దిగినట్లుగా తెలుస్తోంది. శత్రువుల దాడికి మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయని సైనిక వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 24 అర్ధరాత్రి నుంచి వరుసగా ప్రతిరోజూ పాక్ సైన్యం భారత దళాలపై ఎల్‌ఓసీ వెంబడి కాల్పులు జరుపుతున్నాయి. దీటుగా భారత్ ఆర్మీ బదులిస్తోంది. బుధ వారం అర్ధరాత్రి అనేక రౌండ్ల కాల్పులు జరిగినట్లు శబ్దాలు వినిపించాయని పరగ్వాల్ స్థానికులు చెబుతున్నారు. దాదాపు 1012 రౌండ్ల కాల్పులు జరిగా యని, అందుకు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుందని పరగ్వాల్ నివాసి అంకుర్ సింగ్ తెలిపారు. అయితే దాదాపు 78 సంవత్సరాల తర్వాత ఈ రకమైన కాల్పుల విరమణ ఉల్లంఘన జరగడం చూశామని తెలిపారు. ప్రస్తుతం మేం హై అలర్ట్‌లో ఉన్నామని తెలిపారు.

## మాదేశంపై సైనిక చర్యకు భారత్ కుట్రలు



### పాక్ మంత్రి అతవుల్లా తరార్

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇప్పటికే సింధూ జలాలను నిలిపివేసిన మోడీ సర్కారు ఏ క్షణమైనా ఉగ్రమూ కలకు సహకరించిన వారికి బుద్ధిచెప్పాలని భావిస్తోంది. మరోవైపు ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రధాని నరేంద్రమోడీ ప్రకటిం చారు. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. రానున్న 24 గంటల్లో తమ దేశంపై భారత్ సైనిక చర్య చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోందని పాకిస్థాన్ సమాచార మంత్రి అతవుల్లా తరార్ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ సైనిక చర్య తీసుకునేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోంది. అందుకు కచ్చితమైన నిఘా సమాచారం మా దగ్గరఉంది. రానున్న 24నుంచి 36 గంటల్లో సైనిక చర్యలు తీసుకుంటుంది. మేంకుడా ఉగ్రవాద బాధితు లమే. బాధ్యతయుతమై దేశంగా పహల్గాం దాడికి సంబంధించి వాస్తవాలను తెలుసుకునేందుకు తటస్థ, పారదర్శక, స్వతంత్ర దర్యాప్తునకు సహకరిస్తామని ఇప్ప టికే చెప్పాం. అయినా సరే మా దేశంపై భారత్ సైనిక చర్యకు సిద్ధమవుతోంది. ఒకవేళ దాడికి పాల్పడితే ప్రతి చర్య తీవ్రంగా ఉంటుంది. దానికి భారత్ పూర్తి బాధ్యత వహిస్తుంది అని తరార్ వ్యాఖ్యలు చేశారు.

పహల్గామ్ ఉగ్రదాడి త్వరాత భారత్‌పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తీవ్రతరంచేయవద్దని అమెరికా పిలుపు నిచ్చింది. కశ్మీర్ పరిస్థితులపై మాట్లాడేందుకు అమెరికా, భారత్‌పాక్ రెండు దేశాలను సంప్రదిస్తున్నట్లు అమెరికా విదేశాంగ ప్రతినిధి టామీ బ్రూస్ తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్, పాకిస్థాన్‌కు సంబంధించిన విదేశాంగ మంత్రులతో మాట్లాడతారని తెలి పారు. ప్రస్తుతం పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నామని అన్నారు.

మరోవైపు యూకే ప్రభుత్వం కూడా భారత్, పాకిస్థాన్ ప్రశాంతంగా ఉండి, రెండు దేశాల చర్చల ద్వారా ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చింది. పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలోనే పలు కీలకనిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాక్ పౌరులు భారత్‌ను విడిచి వెళ్లాలని గడువు విధించడం వంటి చేసింది. ఈ చర్యలతో పాకిస్థాన్ అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతో పాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అను మతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.



## ప్రపంచ ఆధ్యాత్మిక చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

**డెహ్రాడూన్, ఏప్రిల్ 30:** ప్రఖ్యాత ఆధ్యాత్మిక యాత్ర చార్ ధామ్ ప్రారంభమైంది. అక్షయ తృతీయను పురస్కరించుకొని గంగోత్రి, యమునోత్రి ధామ్‌ల తలుపులు తెరవడం వల్ల చార్ ధామ్ యాత్ర అధికారికంగా ప్రారంభించినట్లయింది. గంగోత్రి ధామ్ తలుపులు ఉదయం 10:30 గంటలు తెరుచుకోగా, యమునోత్రి ధామ్ తలుపులు ఉదయం 11:55 గంటలకు పూజారులు ఓపెన్ చేశారు. అనంతరం రెండు పుణ్యక్షేత్రాల్లో పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. యాత్రను పురస్కరించుకొని రెండు ఆలయాలను పూల దండలతో అలంకరించారు. యమునా దేవి శీతాకాల నివాసం ఖర్సాలి నుంచి పల్లకీని యమునోత్రి ధామ్‌కు తీసుకొచ్చారు. యమున మాతా పల్లకీ ఉదయం 8.30 గంటలకు చేరుకునున్నది. పూజ కార్యక్రమాల అనంతరం 11.55 గంటలకు ఆలయ తలుపులు తెరుచుకున్నాయి. అంతకుముందు పల్లకీ భైరవ ఆలయం నుంచి గంగాదేవీ పల్లకీ ఉదయం 8:30 గంటలకు గంగోత్రికి వచ్చింది. పూజ కార్యక్రమాల తర్వాత ఉదయం 10:30 గంటలకు వేద మంత్రాల నడుమ ఆలయ తలుపులు తెరిచారు. ఉత్తరాఖండ్‌లోని నాలుగు ప్రముఖ ఆలయాలైన గంగోత్రి, యమునోత్రి ఆలయాలు బుధవారం తెరుచుకున్నాయి.

ఇక కేదార్‌నాథ్ ఆలయం మే 2న, బద్రీనాథ్ ఆలయం మే 4న తెరుచుకోనున్నాయి. శీతాకాలం సందర్భంగా ఆరు నెలల పాటు ఆలయాల తలుపులు మూసివేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి చార్‌ధామ్ యాత్ర కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ప్రతి సంవత్సరం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. భక్తుల ప్రయాణం, దర్శనం సజావుగా, సురక్షితంగా సాగేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. భక్తుల యాత్ర సజావుగా జరిగేందుకు వివిధ ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను అమర్చారు. అంతేకాకుండా ట్రాఫిక్‌ను నిర్మూలించేందుకు డ్రోన్లు కూడా ఉపయోగిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని జోన్లు, సెక్టార్లుగా విభజించి భారీగా పోలీసు బలగాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు సాయం చేసేందుకు అదనంగా ఐదు పర్యటక పోలీసు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.

## కోల్‌కతా హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం

### 14 మంది మృతి, పలువురికి గాయాలు

**కోల్‌కతా, ఏప్రిల్ 30:** బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఓ హోటల్‌లో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 14మంది మృతి చెందినట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. మరికొంత మందిని రెస్క్యూ బృందాలు రక్షించినట్లు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఫల్పట్టి మచ్చువ అనే ప్రాంతంలో ఉన్న రితురాజ్ హోటల్‌లో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవిం చింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే 10 అగ్నిమాపక యంత్రాలు ఘటనాస్థలికి చేరి 8 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అనేక మంది రక్షించారు. ఈ ఘటనలో దాదాపు 14మరణిం చగా, 13మంది గాయపడ్డారు. మృతుల్లో హోటల్ సిబ్బంది, మహిళ, ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు సమా చారం. సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయని కోల్‌కతా పోలీసు కమిషనర్ మనోజ్ కుమార్ వర్మ తెలిపారు.

## వాణిజ్య ఒప్పందం దిశగా భారత్ యుఎస్ చర్చలు

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** యూఎస్, భారత్ మధ్య వాణిజ్య సుంకాలపై చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. త్వరలో భారత్‌తో వాణిజ్య ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. వైట్‌హౌస్ వద్ద విలేకరులతో సమావేశంలో సుంకాలు, భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం గురించి ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు భారత్‌తో సుంకాల చర్చలు బాగా జరుగుతున్నాయి. ఇండియాతో వాణిజ్య ఒప్పందం ఉంటుందని భావిస్తున్నాను. భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడు వారాల క్రితం అమెరికాకు వచ్చారు. ఆ సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఏమి జరుగుతుందో చూద్దాం అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మరోవైపు, భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంపై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ స్పందించారు. ఇరుదేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందని తెలిపారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి కుదుర్చుకోవడానికి అమెరికా చాలా దగ్గరగా ఉందన్నారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటనలో ప్రధాని మోడీతో వాణిజ్య చర్చలు జరిగాయని పేర్కొన్నారు. దీనిపై త్వరలో దిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే ఇండియా వంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమని కొనియాడారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన తర్వాత అమెరికా ఇండియా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చల్లో గణనీయమైన పురోగతి లభించిందని వాన్స్ కార్యాలయం ప్రకటించింది. చర్చల కోసం నిబంధనలను ఖరారు చేస్తున్నట్లు ప్రకటించింది. ఉమ్మడి ఆర్థిక ప్రాధాన్యతల గురించి మరిన్ని చర్చలకు రోడ్ మ్యాప్‌ను కూడా నిర్దేశించింది. పరస్పర ప్రయోజనకరమైన రీతిలో ద్వైపాక్షిక వాణిజ్యంపై చర్చలు జరుగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ ప్రారంభంలో ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అయితే 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా బ్రేక్ ఇచ్చింది. ట్రంప్ విధించిన సుంకాలపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు దిగాయి. అయితే, భారత్ మాత్రం ఆచితూచి వ్యవహరించింది. ప్రతీకార సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి పెట్టింది. ఇటీవల ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి.

## పహల్గాం దాడి సూత్రధారి లష్కరే కమాండర్ ఫరూఖ్



**శ్రీనగర్; ఏప్రిల్ 30:** జమ్ముకశ్మీర్‌లోని పెహల్‌గాంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. టూరిస్ట్‌లే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దర్యాప్తు ముమ్మరంచేసిన ఎన్ఐఎ (జాతీయ దర్యాప్తు సంస్థ)కు కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. తాజాగా పెహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక లష్కరే తోయిబా కమాండర్ ఫరూక్ అహ్మద్ కీలక పాత్ర పోషించినట్లు ఎన్ఐఏ అనుమానిస్తోంది. పెహల్‌గామ్ దాడి తర్వాత కశ్మీర్ లోయలో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పలు జిల్లాల్లోని ఉగ్రవాదులు, అనుమానితుల ఇళ్లను బాంబులతో పేల్చేస్తున్నాయి. కుప్వారాలోని ఫరూక్ అహ్మద్ ఇంటిని కూడా భద్రతా దళాలు ఇటీవలే కూల్చేశాయి. అహ్మద్ ప్రస్తుతం పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

తన స్లీపర్ సెల్ నెట్‌వర్క్ ద్వారా గత రెండేళ్లుగా కశ్మీర్‌లో పలు ఉగ్రదాడులు నిర్వహించడంలో అహ్మద్ కీలక పాత్ర పోషించినట్లు ఎన్ఐఏ గుర్తించింది. వీటిలో తాజాగా జరిగిన పెహల్‌గామ్ దాడి ఒకటి. ఇక పాకిస్థాన్‌లోని మూడు సెక్టార్ల నుంచి కశ్మీర్‌లోకి ఉగ్రవాదులు చొరబడేందుకు అహ్మద్ సహకరిస్తున్నట్టు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. ఈ లష్కర్ కమాండర్‌కు లోయలోని పర్వత మార్గాల గురించి విస్తృతమైన పరిజ్ఞానం ఉందని పేర్కొన్నాయి. నిఘా వర్గాల అంచనాల ప్రకారం అహ్మద్ 1990 నుంచి 2016 వరకూ పాక్ - భారత్ మధ్య పలుమార్లు ప్రయాణించినట్లు గుర్తించారు. పెహల్‌గామ్ దాడి తర్వాత ఫరూక్ అహ్మద్ సహాయకులను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. గత రెండేళ్లుగా అహ్మద్ పాకిస్థాన్ నుంచి పనిచేస్తూ కశ్మీర్‌లోని తన నెట్‌వర్క్‌ను సంప్రదించడానికి సురక్షిత కమ్యూనికేషన్ యాప్‌లను ఉపయోగిస్తున్నట్లు కూడా నిఘా వర్గాలు తెలిపాయి.

## భారత్‌లో ఐస్‌క్రీమ్‌లు అమ్ముకుంటున్న పాక్‌మాజీ ఎంపి

**ఫతేబాద్(హర్యానా), ఏప్రిల్ 30:** పాకిస్థాన్ మాజీ ఎంపీ ప్రస్తుతం భారత్‌లో ఐస్‌క్రీములు అమ్ముకుంటున్నారు. పాక్ మాజీప్రధాని బెనజీర్ భుట్టో ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న దివాయా రామ్, హరియాణాలోని ఫతేబాద్‌లో ఐస్‌క్రీమ్ వ్యాపారం చేసుకుంటున్నారు. 25ఏళ్ల క్రితం భారత్‌కు వచ్చిన ఆయన ఇక్కడే స్థిరపడిపోయారు. తాజాగా భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వీసాలు రద్దు చేయగా ఈయన వ్యవహారం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. పాకిస్థాన్‌కు చెందిన దివాయా రామ్ 1989లో మైనార్టీల రిజర్వ్ స్థానంలో ఎంపీగా ఎన్నికయ్యారు. అయితే, పార్లమెంట్ సభ్యులుగా ఉన్నా ఆయన కుటుంబంపై దాడులు మాత్రం ఆగలేదు. ఒకసారి దివాయా రామ్ కూతురిని కిడ్నాప్ చేసినా, ఆయన ఏం చేయలేకపోయారు. దీంతో ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఎంపీ పదవికి రాజీనామా చేసి కుటుంబంతో సహా భారత్‌కు వచ్చేశారు. భార్య రాజో రాణి, 8మంది కుమారులు, ఇద్దరు కూతుళ్లు సహా 13 మంది వచ్చారు. ఆ తర్వాత ఒక కుమార్తె జన్మించగా, ప్రస్తుతం వీరి కుటుంబ సభ్యుల సంఖ్య 30కి చేరింది. తొలుత నెల రోజుల టూరిస్ట్ వీసాతోవచ్చిన ఆయన, తర్వాత ప్రతి ఏడాది రెన్యూవల్ చేసుకుంటూ వస్తున్నారు. అనంతరం ఐదేళ్లకు ఆయన వీసాను 2018 వరకు పొడిగిం చారు. 2018 వరకు వీసాతో ఉన్న దివాయా రామ్ కుటుంబం శరణార్థిగా భారత్‌లోనే ఉంటున్నారు. అనంతరం 2018లో వీసా గడువు పెంపునకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత తన వీసాగడువు పెంచడానికి స్థానిక నేతలతో పాటు అందరిచూట్టూ తిరిగారు. భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం వీరి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బిజెపి నేతలనుకలిసి రామ్ ఈ నేపథ్యం లోనే పౌరసత్వం కోసం దివాయా రామ్ బీజేపీ అధ్యక్షుడు మోహన్‌లాల్ బరోలిని కలిశారు. తన కుటుంబం పాకిస్థాన్ తిరిగి వెళ్లేందుకు సిద్ధంగా లేదని పౌరసత్వం ఇప్పించేందుకు సాయం చేయాలని కోరారు. అక్కడికి వెళ్తే తన కుటుంబాన్ని అక్కడి ముస్లింలు వేధిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పాక్‌లో 50 డిగ్రీలకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** పొరుగు దేశం పాకిస్థాన్‌లో ఎండలు మండిపోతున్నాయి. ఈ వారం ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 50 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకో వచ్చని, ఇది ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టవచ్చని అంచనాలు వెలువడు తున్నాయి. పాకి స్థాన్ వాతావరణ శాఖ ఇప్పటికే ఏప్రిల్ 26 నుంచి 30 వరకు దేశంలో తీవ్ర వడ గాల్పుల పరిస్థితులు నెలకొంటా యని హెచ్చరికలు జారీ చేసింది. గత వారాంతంలోనే పాకిస్థాన్‌లోని మధ్య, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల సెల్సియస్‌ను తాకాయి. బుధ, గురువారాల్లో ఇది 49 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందని ప్రముఖ ఇసిఎండబ్ల్యూఎఫ్ వాతావరణ నమూనా అంచనా వేస్తోంది. అయితే, గత వారాంతపు ఉష్ణోగ్ర తలను ఇదే మోడల్ సుమారు 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా అంచనా వేసిందని, అందువల్ల వాస్తవ గరిష్ట ఉష్ణోగ్రత 50 డిగ్రీల మార్కును దాటే అవకాశం ఉందని అంతర్జాతీయ ఆంగ్లపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. ప్రజలు అత్యవసర మైతేతప్ప బయ టకు రావొద్దని, తగిన జాగ్రత్తలు తీసుకో వాలని పాకిస్థాన్ వాతావరణశాఖ పిఎండి సూచించింది. ఈ తీవ్రమైన వేడి ప్రభావం కేవలం పాకిస్థాన్‌కే పరిమితం కాలేదని తెలుస్తోంది. ఈ వారం పాకిస్థాన్‌తో పాటు భారత్, ఇరాన్, కువైట్, సౌదీఅరేబియా, ఇరాక్, ఖతార్, సుడాన్, యూఏఈ, ఒమన్, దక్షిణసుడాన్, బహ్రె యిన్, మాలి, సెనెగల్, చాద్, ఇథియోపియా, నైగర్, ఎరిత్రియా, నైజీరియా, బుర్కినా ఫాసో సహా మొత్తం 21 దేశాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ అంటే 110డిగ్రీల ఫారెన్‌హీట్ కంటే ఎక్కు వగా నమోదయ్యే అవకాశంఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రాష్ట్రంలో ప్రశాంతంగా పాలిసెట్‌పరీక్ష

## -1,57,482 మందికి 1,39,749మంది హాజరు

## -2 న ప్రాథమిక కీ విడుదల -10న ఫలితాలు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పట్టణ ప్రాంతాల్లో జరిగినపాలిసెట్ 2025పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు వెల్లడించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాల్లో వివిధ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 1,57,485 మందికి గాను 1,39,749 మంది హాజరయ్యారు. 2న ప్రాథమిక కీ విడుదల చేస్తామని,10న నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 430పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1.00వరకు ఆన్‌లైన్ పద్దతితో పరీక్ష జరిగింది.94,512మంది బాలురకు గాను 84,961మంది హాజరయ్యారు.62,970మంది బాలికలకు గాను 54,788మంది హాజరయ్యారు.మొత్తంగా రాష్ట్రవ్యాప్త హాజరు 88.74శాతం గా నమోదైంది.అనకాపల్లి,విశాఖపట్నం జిల్లాల విద్యార్థుల హాజరు 94శాతం గా నమోదై రాష్ట్రంలోనే టాప్‌స్థాయిలో నిలిచారు.పరీక్ష ప్రశాంతంగా జరగటానికి సహకరించిన జిల్లా కలెక్టర్లు,పోలీస్ అ ది కా ం ్ ల ల క ్ ు , ఎ ౖ ద ్ య శాఖాధికారులకు,విద్యుత్,రవాణా,విశ్వవిద్యాలయ ,ఉన్నత విద్యామండలి అధికారులకు,కళాశాల విద్యాధికారులకు,ఆర్టీసీ ఇతరప్రభుత్వ ఏజెన్సీలకు,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్స్‌కు ఎస్‌బిటిఈటి చైర్మన్,డైరెక్టర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లాల వారీగా పాలిసెట్‌కు హాజరైన విద్యార్థుల సంఖ్య శ్రీకాకుళం 13372మందికి గాను 10216మంది హాజరయ్యారు.విజయనగరం 8,133కి 6,938, పార్వతీపురం మన్యం 1680 కి 1160, విశాఖపట్నం 13,187 కి 12,363, ఏఎస్ఆర్ 2442 కి 1791. అనకాపల్లి 9049కి 8511, కాకినాడ 9558 కి 8845, ఈస్ట్ గోదావరి 5762 కి 5180, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ 4377కి 4026 మంది హాజరయ్యారు. ఏలూరు 4312 కి 3673, వెస్ట్ గోదావరి 7271 కి 6489,

ఎన్టీఆర్ జిల్లా 7661 కి 6803, కృష్ణా 4562 కి 4084, గుంటూరు 4856 కి 4128, పల్నాడు 4074కి 3552, బాపట్ల 2996 కి 2610,ప్రకాశం 4600 కి 3950,ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు 4081 కి 3528 మంది హాజరయ్యారు.తిరుపతి 5299 కి 4640, చిత్తూరు 2214 కి 1808, వైఎస్సార్ కడప 8272 కి 7271.

అన్నమయ్య 4433 కి 3982,అనంతపురం 8910 కి 7908 ,శ్రీసత్యసాయి 5332 కి 4724, కర్నూలు 7366 కి 6442, నంద్యాల జిల్లా 5682కి 5123 మంది హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

# ఆర్డీటి సమస్య పరిష్కారానికి కేంద్ర హోం మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ పునరుద్ధరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న కృషికి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు అనుకూలంగా చర్యలు తీసుకుంటోంది. ఎఫ్.సీ.ఆర్.ఏ కోసం ఆర్డీటీ తాజాగా దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు సత్య కుమార్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ ను పునరుద్ధరించి ఆర్డీటీ సేవలను కొనసాగేలా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కి గతంలో (12/08/24) లేఖలు రాశారు. అప్పటినుండి ఆర్డీటి సేవల పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో సత్యకుమార్ అనునిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను గతంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వద్దకు తీసుకెళ్లిన సంగతి ని మంత్రి గుర్తుకు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 3891 గ్రామాల్లోని 4.50 లక్షల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతోపాటు , కరువు కారణంగా అల్లాడుతున్న ప్రజలకు ఆర్డిటి సంస్థ ఉచిత గృహాలు నిర్మించడం, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం, నీటి వనరుల కోసం చెక్ డ్యాములు నిర్మించడం, అధునాతన సేవలతో వైద్యం అందించడం, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించడం , పర్యావరణ పరిరక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. ఆర్డీటీ సంస్థ ప్రభుత్వ సహకారంతో ప్రతి ఏటా 5 వేలకు పైగా ఇళ్ళను , స్వచ్ఛభారత్ లో భాగంగా 40,000 మరుగుదొడ్లను పేదల కోసం నిర్మిస్తోందని, అయితే ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్ కాకపోవడంతో ఆర్డీటీ సంస్థ సేవలకు ఆటంకం కలుగుతున్నాయని , దీని కారణంగా పలు సేవా కార్యక్రమాలు రద్దయ్యే ప్రమాదంలో ఉన్నాయని ఆయన చెప్పారు. కుల మతాలు , రాజకీయాలకతీతంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న ఆర్ డి టి చేపడుతున్న కార్యక్రమాలకు అంతరాయం లేకుండా చూడాల్సిందిగా మంత్రి కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రులు ఇంటెలిజెన్స్ వర్గాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థల విషయంలో అభ్యంతరాలు తెలియజేయడంతో ఆర్డీటీ సంస్థ రెన్యువల్ విషయంలో కూడా సమస్య ఏర్పడిందని, అయితే ఆర్డీటీ సంస్థ కొత్తగా ఎఫ్.సీ.ఆర్.ఏ కు దరఖాస్తు చేసుకుంటే తగినవిధంగా అనుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రిగారు తెలిపారు.

## సింహాచలం ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ సహా స్నేహితుడు మృతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** సింహాచలం అప్పన్న సన్నిధిలో జరిగిన ప్రమాదంలో ఇంటీరియర్ డిజైనర్ పతి దుర్గ స్వామి నాయుడు (32) సహా అతని స్నేహితుడు కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (29) ప్రాణాలు కోల్పోయారు. దీంతో విశాఖ కేజీహెచ్ దగ్గర బంధువుల రోదనలు మిన్నంటాయి. గుండెలు పగిలేలా విలపిస్తున్నారు. ఎంత మంది ఓదార్చినా.. ఎవరి తరం కావడం లేదు. అంతగా కన్నీటి పర్యంతం అవుతున్నారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయారంటూ బంధువులు రోదిస్తున్నారు. పతి దుర్గ స్వామి నాయుడు గత మూడేళ్లుగా విశాఖలోని సీతమ్మదారలో నివాసం ఉంటున్నాడు. మృతుడు స్వగ్రామం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొర్లపాటివారిపాలెం వాసి. ప్రస్తుతం సీతమ్మదారలో ఇంటీరియర్ డిజైన్ షాపు ఉంది. కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు, పత్తి దుర్గా స్వామినాయుడు స్నేహితులు. ఇద్దరూ కలిసి మంగళవారం సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవం కార్యక్రమానికి హాజరయ్యారు. అర్ధరాత్రి కురిసిన వర్షానికి గోడ కూలి ఇద్దరూ కూడా ప్రాణాలు వదిలారు. దీంతో కొర్లపాటివారిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఇక మృతుల కుటుంబాలు కేజీహెచ్ దగ్గర ఆందోళన చేపట్టారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తుర్ను. లేదంటే పోస్ట్‌మార్టాన్ని అడ్డుకుంటామని ఆందోళన చేపట్టారు. మృతులు వివరాలు : 1. పత్తి దుర్గా స్వామి నాయుడు (29), మాచవరం, అంబాజీపేట, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా2. కుమ్మపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (28). మాచవరం, అంబాజీపేట, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా3. ఎడ్ల వెంకటరావు (60) అడవివరం, విశా4. పిల్లా మహేశ్ (30), చంద్రమపాలెం, మధురవాడ. విశా5. పిల్లా శైలజ (29) చంద్రమపాలెం, మధురవాడ. విశా 6. పైలా వెంకట రత్నం ఇసుక తోట, విశా7. గుజ్జార మహాలక్ష్మి (65) ఇసుక తోట, విశాఖ.గాయపడిన వారి వివరాలు: పైలా ప్రవీణ్ కుమార్ బాలాజీ నగర్,ఆరిలోవ.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిఎం, డిప్యూటీ సిఎం చొరవ చూపాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** అక్రమ మైనింగ్‌లో టీడీపీ, వైసిపి ప్రభుత్వాలు వైఖరి ఒకటే అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ వెల్లడించారు. గూడూరు పట్టణం రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు చొరవ చూపాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ మోడీ పర్యటన కోసం రాష్ట్రంలో ఉన్న టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు, మంత్రులు విజయవాడ చుట్టూ చకోరి పక్షుల్లా నిరీక్షిస్తున్నారని అన్నారు. మోడీ శంకుస్థాపన చేసి పది ఏళ్ళు గడిచి అమరావతి స్మశానంలా మారిందని తెలిపారు. మోడీ దగ్గర చంద్రబాబు కన్నా పవన్ కళ్యాణ్‌కు ప్రాధాన్యత ఎక్కువ గా ఉందని పేర్కొన్నారు. మోడీ అమరావతి కోసం ఆనాడు ఢిల్లీ నుండి నీరు, మట్టి తెచ్చి చంద్రబాబు మొహంపై కొట్టారన్నారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా ఇస్తే మోడీని బిక్షం అడగాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా విషయంలో మోడీని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఘటనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. ఈ ఘటన జరిగిన జరిగిన మరుసటి రోజే బీహార్‌కి వెళ్లి మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికల ప్రచారానికి వెళ్లడం సిగ్గు చేటు అన్నారు. సింధు జలాలను పాక్ కు వెళ్లకుండా మోడీ ప్రభుత్వం అడ్డుకోలేదన్నారు. టెర్రరిజన్ని అణిచివేయడానికి మోడీ ప్రభుత్వానికి సీపీఐ పార్టీ పూర్తి మద్దతు తెలియజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మైనింగ్ చేస్తున్న వారే ఈ టీడీపీ ప్రభుత్వం లో చేస్తున్నారని ఇద్దరూ ఇద్దరే అని వ్యాఖ్యానించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ చిల్లకూరు మండలంలోని క్రిస్ సిటి సెజ్ లో భూములను 2016 , 2017 సంవత్సరంలో ప్రభుత్వం సర్వే చేసిందన్నారు. 267 ఎకరాలు సాగుబడిలో ఉన్న రైతులకు ఎలాంటి పత్రాలు లేవనే సాకుతో అధికారులు నష్ట పరిహారం చెల్లించక పోవడం దారుణమన్నారు. ప్రస్తుతం అధికారులు చేతికి వచ్చిన పంటలను ధ్వంసం చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు.సుప్రీం కోర్టు, 2013లో భూ సేకరణ చట్ట ప్రకారం పట్ట కలిగిన రైతులకు ఎలాంటి పరిహారం ఇస్తున్నారు.

## సింహాద్రినాధునికి భక్త నీరాజనం - కిటకిటలాడిన సింహగిరి



**సింహాచలం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి వారి నిజరూప దర్శనం బుధ వారం వైభవంగా ప్రారంభమైంది. హరినామ స్మరణ తో సింహగిరి మారు మ్రోగిపోయింది. వరాహ వదనంతో మానవ శరీరం తో సింహ కాలంలో వీక్షణ మూర్తిగా దర్శనమిచ్చిన నరసింహుని చూసి భక్తులు పులకరించిపోయారు. ఆలయ సాంప్రదాయాన్ని అనుసరించి అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక గజపతి రాజు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు, ఈవో కే సుబ్బారావు ధర్మకర్త కుటుంబానికి స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రెవెన్యూ మంత్రి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున పండితులు వరాహ నరసింహుడు కి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. సుమారు రెండున్నర గంటలు సమయంలో ధర్మకర్త కుటుంబానికి తొలి దర్శనం కాగా అనంతరం క్యూలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. హోం మంత్రి వంగలపూడి అనిత, ఇన్‌చార్జ్ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు, ప్రభుత్వ విప్ గుంబాబు పలువురు ప్రముఖులు హాజరై నిజరూప దర్శనం చేసుకున్న వారిలో ఉన్నారు. ఉత్సవంలో భాగంగా అర్ధ రాత్రి దాటిన తర్వాత సుప్రభాతంతో అర్చక స్వాములు స్వామివారిని మేల్కొల్పారు. పంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి పూజాదికాలు నిర్వహించారు. నాలుగు వేదాలు పురాణ ఇతిహాసాలు క్షేత్ర మహత్యం పారాయణం జరుగుతుండగా వైదిక పెద్దలు ఆలయంలోకి వెళ్లి మూలవిరాటుపై ఉన్న శ్రీ గంధాన్ని తొలగించారు. సుమారు అర్ధగంట పాటు అత్యంత నియమ నిష్టలతో వేదికలు పవిత్ర కార్యాన్ని జరిపి చందనాచిత్తుడైన వరహా నరసింహుని నిజరూపంలోకి వచ్చిన వెంటనే భారీ వర్షం కురిసింది. చందన స్వామి నిజరూప దర్శనం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది దుర్ఘటనతో అధికారులు మధ్య లోపం కొరవడింది.

## ఆత్మహత్య చేసుకున్న కుమారుడు

## జీర్ణించుకోలేక తండ్రి కూడా ఆత్మహత్య!

**గంగవరం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఒకే ఇంట్లో 90 రోజుల్లో మనస్థాపంతో తండ్రి, కొడుకు బలవన్మరణంకు పాల్పడిన విషాద సంఘటన పలమనేరు నియోజకవర్గం చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి.. మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా.. పలమనేరు మున్సిపాల్టీ మారెమ్మగుడి వద్ద నివాసం ఉంటున్న వెంకటరమణ,వనజమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, చిన్న కుమారుడు కిరణ్‌కుమార్(27) వైద్య వృత్తిని అభ్యసించి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో దంత వైద్యుడిగా స్థిరపడిన అతను ఓ అమ్మాయిని ప్రేమించి ప్రేమ విఫలం కావడంతో మూడు నెలల క్రితం బెంగళూరులో తాను ఉంటున్న గదిలోనే ఆత్మహత్య చేసుకున్నాడు.ఎన్నో కష్టాలు పడి కొడుకుని వైద్యున్ని చేస్తే అతను బలవన్మరణంకు పాల్పడ్డాడు.చిన్న కొడుకే జీవితంగా భావించిన తండ్రి కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేక మూడు నెలలుగా మతిస్థిమితం కోల్పోయి మనోవేదనతో నిర్జీవమైనాడు.ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం భార్యకు చిన్నూరు గ్రామం వరకు వెళ్ళి వస్తానని చెప్పి తన ద్విచక్రవాహనంలో మండలంలోని దండపల్లె,శంకర్రాయల్‌పేట రహదారిలోని కౌండిన్య నది సమీపంలోని చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికుల ద్వారా విషయం తెలుకున్న గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దుర్గమ్మ ఆలయంలో వైభవంగా మహాలక్ష్మి యాగం



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** దుర్గమ్మ వారి ఆలయంలో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా బుధవారం శ్రీమహాలక్ష్మి యాగం నిర్వహించారు. అనంతరం వేదోక్తంగా పూర్ణాహుతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అదికారులు, సిబ్బంది, అర్చకస్వాములు పాల్గొన్నారు. జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా మే 2న ఉదయం 8 గంటలనుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. నూతనంగా నిర్మించిన పూజామండపంలో జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5 గంటలకు మహామండపం నుండి నగరోత్సవం జరుగుతుందన్నారు. అర్జునవీధి, రథం సెంటర్, కెనాల్‌రోడ్, వినాయక ఆలయం మీదుగా ఈ నగరోత్సవం తిరిగి దేవస్థానం చేరుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని ఆదిశంకరాచార్య స్వామి వారి కృపకు పాత్రులవ్వాలన్నారు.

## కాటేజి నిర్మాణ పథకానికి 6.50 లక్షలు విరాళం



**కాణిపాకం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న కాటేజి నిర్మాణ పథకానికి ఓ భక్తుడు బుధవారం 6.50 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. తూర్పు గోదావరి జిల్లా కోరుకొండకు చెందిన వెంకట లక్ష్మి, నరసింహస్వామిలు కాటేజి నిర్మాణ పథకానికి 6.50 లక్షల రూపాయలను డీడీ ద్వారా విరాళంగా అందజేశారు. దాతలు కుటుంబ సభ్యులతో కలసి విరాళ మొత్తాన్ని ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## చున్నీ మెడకు చుట్టేసి యువతి మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 30( ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా,కేసనకుర్రుకు చెందిన కళ్యాణపు రామదుర్గ (28)కు మోహన్ కృష్ణతో 9 నెలల క్రితం వివాహమయింది.మోహన్ కృష్ణకు ఈ మద్యే అచ్యుతాపురం సెజ్‌లో ఉద్యోగం రావడంతో వారి జీవితం మారిపోయిందని ఆనంద పడ్డారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా భృగుమహర్షి,శ్రీనివాస మఖితిరునక్షత్రం



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రంలో బుధవారం వైఖానస ఆచార్యులు భృగుమహర్షి,శ్రీనివాసమఖి తిరునక్షత్రోత్సవాలు జరిగాయి. ఆస్థానమండపంలో ఆళ్వార్ దివ్యప్రబంధప్రాజెక్టు ,వైఖానస దివ్యసిద్ధాంత వర్ధినీ సభ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో ఆగమపండితుడు ప్రభాకరాచార్యులు, దివ్యసిద్ధాంత వర్ధనీ సభ అధ్యక్షుడు రాఘవదీక్షితులు, కార్యదర్శి శ్రీనివాసదీక్షితులు, ఇద్దరూ మహానుభావులు చేసిన సేవలను గుర్తుచేశారు.

## మే6నుండి పద్మావతిపరిణయోత్సవాలు



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠం నుండి భూలోకానికి శ్రీమహావిష్ణువు శ్రీనివాసుడుగా వేంచేసిన తొలిరోజుల్లో నారాయణవనంలోని పద్మావతిదేవిని వివాహమాడిన ఘట్టాన్ని తలపిస్తూ తిరుమలలో మూడురోజులు పద్మావతిపరిణయోత్సవాలు నిర్వహించడం పరిపాటి. మేనెల 6వతేదీ నుండి 8వతేదీ వరకు మూడురోజులు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో పరిణయోత్సవమండపంలో ఈ వేడుకలు జరిపిస్తారు. పరిణయోత్సవాల్లో తొలిరోజు మలయప్పస్వామి గజవాహనంపై, రెండవరోజు అశ్వవాహనంపై. మూడోరోజు గరుడవాహనంపై పరిణయమండపానికి వేంచేపుచేస్తారు. మనోవైపు శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయమండపం చేరుకుంటారు. అక్కడ కల్యాణోత్సవ ఘట్టం,పూబంతులాట, నివేదనలు, కొత్తవస్త్రాలు ధరింపజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మూడురోజులు పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

## తిరుమలేశుని అనుగ్రహంతో శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వకస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం తెలంగాణ ఎంఎల్‌ఎ రాజాసింగ్, ఆర్‌సిబి కేప్టెన్ రంజిత్ పడిదర్, యంకపాటిల్, జితేందర్‌శర్మలు,ఛత్రపతి శివాజీకుటుంబసభ్యులు ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి దర్శనం ఆనందం

### - తిరుమలలో శ్రీలంక మాజీఅధ్యక్షుడు గోటబయరాజపక్సే



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని శ్రీలంక మాజీఅధ్యక్షుడు నందసేనగోటబయరాజపక్సే విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం ఆయన ఆలయం వద్దకు విచ్చేయడంతో టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని మహద్వారంకు మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మాంగళ్యపూజ పేరుతో భక్తులను మోసంచేస్తున్న టిటిడి ఉద్యోగి అరెస్టు



**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో తిరుమలలో మఠంలో మాంగల్యపూజ పేరుతో మహిళలను బురిడీకొట్టించి నమ్మించి నగదు తీసుకుని మోసం చేసిన తమిళనాడు నిందితుడ్ని తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. ఏకంగా టిటిడి ఉద్యోగినంటూ నమ్మించి మాంగళ్యపూజ తిరుమలలో చేస్తానని నమ్మబలికాడు. చాలామంది అమాయక మహిళలను మోసం చేయడంతో వెలుగుచూసింది. నాగరాజు అనే వ్యక్తి టిటిడి ఉద్యోగి పేరుతో తిరుమలలో ఆలయం వద్ద, అఖిలాండం వద్ద ఉండే అమాయక మహిళలను నమ్మించేవాడు. అంతేగాక కుటుంబంలో సంతోషం, సమస్యలు తొలగిపోయి సంతోషంగా ఉంటారని నమ్మించి ఇందుకు తిరుమలలోనే మాంగల్యపూజ చేస్తానని తమిళనాడు ఉచిమహాళీ, కోయంబత్తూరు శరణ్య, తిరువళ్ళూరుకు చెందిన లక్ష్మిఅనే మహిళలను పూజల పేరుతో నమిమంచి బంగారు,నగదు కాజేశాడు, మాంగల్యపూజ పేరుతో పూజలు చేస్తే మీకు టిటిడి ఉద్యోగాలు వస్తాయని నమ్మించాడు. అందిన ఫిర్యాదులతో నిందితుడు నాగరాజును సాంకేతిక పరిజ్ఞానంతో తిరుమల 2టౌన్ సిఐ రాముడు సిబ్బంది అరెస్టు చేశారు. అతని నుండి 132గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 13లక్షలు రూపాయలు విలువైనవి, కొంత నగదును స్వాధీనం చేసుకున్నార. తమిళనాడులో కూడా అతనిపై 20కిపైగా కేసులు ఉన్నాయని తిరుమల డిఎస్పీ విజయశేఖర్ తెలిపారు.నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సిఐ రాముడు తెలిపారు.

## పర్యాటక, స్వయం ఉపాధిరంగంలో రాణించేందుకు శిక్షణ - మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతఇస్తున్నట్లు మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు,పురపాలన పట్టణాభృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ పర్యవేక్షణలో దృష్ట్యా మెప్మా స్వయం సహాయక సంఘ సభ్యులు వారికుటుంబ సభ్యులు పలురకాల జీవనోపాదులు ద్వారా పర్యాటక రంగంలో ఉపాధి కల్పనలకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో పర్యాటక రంగంలో 4000 వేల మంది సంఘ సభ్యులకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు,.బుధవారం స్వయం సహాయక సంఘ సభ్యులు టూర్ గైడ్, ఫెసిలేటర్, హౌస్ కీపింగ్, పారిశుద్యం క్లీనింగ్ నిర్వహణ, తృప్తి కాంటీన్స్, హోమ్‌స్టే ఫోటో గ్రఫీ, వీడియో గ్రఫీ, స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తుల ప్రదర్శనలు మరియు అమ్మకాలు, మహిళా మార్ట్, ఫుడ్ ట్రక్ గెస్ట్ హౌస్ కేర్ టకేర్, ఫ్రంట్ ఆఫీసు మేనేజ్మెంట్, ఫుడ్ అండ్ బేవరేజీ సర్వీసెస్, స్ట్రీట్ ఫుడ్ వెండర్ నాచురలిస్ట్, వెహికల్ పార్కింగ్ నిర్వహణ, కార్యకలాపాలను చేపట్టేందులో స్వయం సహాయక సబ్యులకు మెప్మా సిబ్బందికి ఈ రోజు మెప్మా ప్రధాన కార్యాలయంలో ట్రైనింగ్ ఇవ్వడం ఇచ్చారు. మెప్మా మిషన్ డైరెక్టర్ స్వయం సహాయక సంఘ సభ్యులకు బ్యాంక్ ఋణాలు ఇప్పించడం తో పాటు ఆసక్తి వున్నవారికి ఈ పర్యాటక రంగంలో ఉపాధి కొరకు ట్రైనింగ్ ఇచ్చిన హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ అందజేయడం జరుగుతుంది.

### గిగ్, ప్లాట్ ఫాం వర్కర్ల్ సంక్షేమ బిల్లు త్వరలో తీసుకొస్తాం

## మే డే సందర్భంగా కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్30:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని అన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందన్నారు. తెలంగాణ గిగ్, ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు-2025 త్వరలో తీసుకవస్తామన్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతుందని చెప్పారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేశామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ ఇవ్వడంతో పాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజా వాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మిక కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు రుణమాఫీ అమలు చేశామన్నారు.

## సింగరేణి అభివృద్ధికి తోడ్పాటునివ్వండి

### సిఎస్ రామకృష్ణారావుకు సింగరేణి సీఎండీ బలరామ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరామ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావును బుధవారం సాయంత్రం బలరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రామకృష్ణారావు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉంటూ సింగరేణి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఒకరిగా వ్యవహరించిన సమ యంలో సంస్థ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని ఈ సందర్భంగా బలరామ్ తెలిపారు. అదే విధంగా ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందిం చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

### బోధన పరిశోధన విస్తరణ లక్ష్యాలతో ఆచార్య ఎన్జీరంగా వ్యసాయ విశ్వవిద్యాలయం

#### -రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చన్నాయుడు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకలకు వ్యవసాయ శాఖమంత్రి కింజరపు అచ్చన్నాయుడు ముఖ్యఅతిధిగా హాజరై,వ్యవసాయ ప్రదర్శన ప్రారంభించారు.కార్యక్రమానికి గౌరవ ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే పర్చూరుశ్రీ,ఏలూరు సాంబశివరావు,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్,ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్,వ్యవసాయ శాఖ కమీషనర్ డిల్లీరావు,మాజీ చైర్మన్ చింతల గోవిందరాజులు పికెటిఎస్ఎయు విసి ఆల్డాస్ జానయ్య,శ్రీవేంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం,విసి జేవి రమణ,డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం విసి డాక్టర్ కె.గోపాల్,ఏపిమత్స్య విశ్వవిద్యాలయం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టి.సుగుణ,రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు పూర్వ ఎక్స్ వైస్ చాన్సలర్ డాక్టర్ దామోదర్ నాయుడు,విశ్వవిద్యాలయం మాజీ అధికారులు ఈ వజ్రోత్సవ వేడుకల ప్రారంభ సభకు హాజరయ్యారు.కార్యక్రమంలో సుమారు 150 వరకు వ్యవసాయ అనుబంధ రంగాల స్టాల్స్,విశ్వవిద్యాలయాల స్టాల్స్, ప్రైవేట్ ఇండస్ట్రీ నుంచి స్టాల్స్ పెట్టి వ్యవసాయ సాంకేతిక సంబంధించిన అనేక అధునిక టెక్నాలజీని వస్తువుల్ని ప్రదర్శించడం జరిగింది.గౌరవ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీ దేవి 60ఏళ్ళలో విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని రాబోయే కాలంలో సాధించబోయే ప్రణాళికలను వివరిం చారు.ముఖ్య అతిధిగా హాజరైన వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చన్నాయుడు మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రపంచంలో అన్ని రంగాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన స్థానాల్లో ఉన్నారని వ్యవసాయ విద్యను నాలుగు గోడల మధ్యకాకుండా పంట పొలాల్లో నేర్చుకోవాలనే దృక్పదంతో గ్రామీణ పని అనుభవ పథకాన్ని ఈ విశ వ్వవిద్యాలయమే మొట్టమొదటిసారిగా ప్రారంభించి దేశంలోనే వివిధ విశ్వవిద్యాలయాలకు రోల్ మోడల్గా నిలిచిందని,ఈ విశ్వవిద్యాలయాన్ని సమీకృత పరిసాలన భవనాన్ని దేశంలోనే అత్యుత్తమ ఐకానిక్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా విశ్వవిదా ్యలయం గురించి ప్రగతిపై తయారు చేసిన విడియో ని విడుదల చేశారు.

## రవాణా భద్రతకు సారధి పోర్టల్: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్),ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా భద్రతను ఆధునీకరించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం సాయం త్రం సికింద్రాబాద్ తిరుమలగిరిలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సారధి పోర్టల్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర రోడ్డు రవాణా రహ దారుల మంత్రిత్వ శాఖ నిర్దేశకత్వంలో ఏర్పాటు చేసిన నేషనల్ ఇన్ఫర్ మేటిక్ సెంటర్ ద్వారా అభివృద్ధి చేసిన డిజిటల్ సేవలు అయినా సారధి పోర్టల్తో ఎన్నో ప్రయో జనాలు ఉన్నాయన్నారు. రవాణా శాఖలో ఎన్నో మార్పులు వచ్చాయ న్నారు. తెలంగాణ రాష్ట్రానికి సాంకేతిక పరమైన మార్పులతో రోడ్డు ప్రమా దాల్లో మృత్యువాత పడకుండా, అంగవైకల్యం జరుగకుండా చూసుకోవాలన్నారు. రవాణా, రోడ్డు భద్రతలపట్ల డ్రైవర్లకు అవగాహన కల్పించాల న్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు తెలంగా ణలో ఇవీ పాలసీ తెచ్చామన్నారు. రవాణా శాఖ నియమ నిబంధనలు పాటించాల న్నారు. లైసెన్ రెనువల్ ్సలో, వాహనాల రిజిస్రస్టేషన్లో బ్రోకర్లకు తావులేకుండా చేయాలన్నారు. బిసీ కులగణన 42 శాతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమాల్ యాదవ్, రవాణా శాఖ ప్రిని ్సపాల్ ్సెక్రటరీ వికాస్ రాజ్, కమీషనర్ సురేంద్రమోహన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ ఆర్డిఓ ఎర్రి స్వామి, కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్, బోయిన్పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్. ఆనంద్ బాబులతో పాటు రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సులో మహిళ ఆత్మహత్యాయత్నం

**చింతలపాలెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** చింతలపాలెం మండలంలో భూభారతి అవగాహన సదస్సు జరుగుతుండగా దొంగల నాగరాజు పెట్రోల్ బాటిల్ తో తల్లి వీరమ్మ పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. భూ సమస్యల పై సమావేశం జరుగుతుండగా తమ భూసమస్యను పరిష్క రించాలని ఎన్నో ఏళ్లుగా రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అదికారులు పట్టించుకో వడంలేదని ఆరోపించారు. దీంతో పోలీసులు, రైతులు అడ్డుపడి తల్లి కొడుకులకు నచ్చచె ప్పారు. తమ భూమి విషయంలో ఎన్ని సార్లు అధికారుల వద్దకు తిరుగుతున్న భూ సమస్య పరిష్కారం కావడం లేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ స్పందించి, భూ భారతి చట్టం ద్వారా తప్పకుండా న్యాయం జరుగుతుందని, తమ భూసమస్యలో పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### ఇది బిసిల పోరాట విజయం : జాజుల శ్రీనివాస్గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** దేశవ్యా ప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఇది బీసీల పోరాట విజయమని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్గౌడ్ ఓప్రకటనలో తెలిపారు. ఆలస్యంగానైనా కులగనణన పై చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కులగణన చేపట్టాలని, జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా బీసీలు ఉద్యమిస్తున్నారని, ముఖ్యంగా ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన పేరుతో మహా ధర్నా చేపట్టడం జరిగిందని, దేశవ్యాప్తంగా వేలాది మంది పాల్గొన్న ఈ ధర్నకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం జరిగిం దని, దీనితో కులగనణ డిమాండ్ దేశవ్యాప్తంగా చర్చ జరగడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచినట్లుగా తాము భావిస్తున్నామని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇదే కాకుండా దేశవ్యాప్తంగా బీహార్, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే కూలగణన చేపట్టాయని దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అనివార్యంగా కులగనణ చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం దేశవ్యాప్తంగా కులగనణ డిమాండ్ను జాతీయస్థాయిలో ఒకఎజెండాగా తీసుకొచ్చారనిఈసందర్భంగా రాహుల్ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జూజుల పేర్కొన్నారు.

# రైతుకు భరోసా..భూభారతి చట్టం

### ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమం: రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

చిన్న చింతకుంట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : రైతన్నకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి 2025 చట్టంతో రైతులకు భరోసాగా నిలుస్తుందని రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు బుధవారం మండలంలోని శ్రీ కురుమూర్తి దేవస్థానం వద్ద చిన్న చింతకుంట కౌకుంట్ల మండలాలకు సంబంధించిన రైతులకు భూభారతి అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల అభిప్రాయం లేకుండానే నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులతో తీసుకొచ్చిన ధరణి చట్టంతో రైతులు ఎన్నో అవస్థలు పడ్డారని ఆయన దుయ్యబట్టారు ఈ భూభారతి చట్టాన్ని తీసుకురావడానికి దేశంలోని 18 రాష్ట్రాలలో అధికారుల బృందం పర్యటించి అక్కడి వ్యవసాయ చట్టాలను అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపొందించామని ఆయన తెలిపారు ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి గాను అధికారుల చుట్టూ తిరగలేక రైతన్నలు ఎన్నో అవస్థలు పడ్డారని అలాంటి అవస్థలను పడకుండా రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే అక్కడనే పరిష్కారం లభిస్తుందని ఇది రైతులకు ఎంతో ఊరటనిస్తుందని ఆయన తెలిపారు. ఈ భూభారతి చట్టంలో 18 అంశాలను పొందుపరిచామని ఈ అంశాలతో భూ సమస్యలను పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈనెల 14న భూభాగ చట్టాన్ని నాలుగు జిల్లాలలో అవగాహన సదస్సుల పేరిట రైతులకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఇకపై నేరుగా రెవిన్యూ అధికారులే గ్రామాలలోకి వెళ్లి గ్రామ ప్రజలకు రైతులకు ఈ చట్టం పై అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ సర్వేయర్లు 300 పైగా ఉన్నారని వీటిని 1000 కి పెంచుతామని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి 2025 చట్టం చారిత్రాత్మకమని ఈ చట్టం ద్వారా రైతన్న భూమికి భద్రత నిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో దేవరకద్ర కొత్తకోట మండలాలలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అదేవిధంగా నూతనంగా ఏర్పడిన కౌకుంట్ల మండలంలో రెవిన్యూ కార్యాలయము ఏర్పాటు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల సంఖ్యను పెంచాలని మంత్రికి విన్నవించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతితో రైతుల కష్టాలు తొలుగుతాయని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద మంత్రికి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికి సభ వద్దకు తీసుకువచ్చారు. అక్కడ జ్యోతి ప్రజ్వలనతో సదస్సు ప్రారంభమైంది. ఈ సభలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, స్థానిక సంస్థల డిప్యూటీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డిఓ నవీన్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కతలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సిసి కుంట కౌకుంట్ల మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్లన్న ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




బుధవారం భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హాజరైన ప్రజలు

## తెలంగాణ 10వ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి




**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు 594 సాధించి విజయకేతనం ఎగురవేశామని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. 593 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు ముగ్గురు, 580 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 374 మంది, 550 ఆపైన మార్కులు సాధించిన వారు 3969 మంది విద్యార్థులు ఉన్నారని ఆమె తెలిపారు. ఇంగ్లీషులో 10866 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, సోషల్లో 10320 మంది ఏగ్రేడ్, సెకండ్ లాంగ్వేజ్లో 10158 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, సైన్స్లో 9983 మంది ఏ గ్రేడ్, మ్యాథ్స్లో 9898 మంది విద్యార్థులు ఏ గ్రేడ్లు, ఫస్ట్ లాంగ్వేజ్లో 9786మంది ఏ గ్రేడ్ సాధించారని తెలిపారు. అదేవిధంగా మొత్తం 11482 మంది విద్యార్థులకుగాను శ్రీ చైతన్య స్కూల్ సగటు మార్కు 600కుగాను 531, ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.3 శాతం. అత్యధిక బ్రాంచ్లు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాయని తెలిపారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకు, 100 లోపు ర్యాంకులు 19 మంది, 1000 లోపు ర్యాంకులు 123 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సాధించారని తెలిపారు.

శ్రీచైతన్య సాధించిన ఇంతటి ఘనవిజయాలకు దరిదాపుల్లో దేశంలోగాని, రాష్ట్రంలోగాని మరే ఇతర విద్యా సంస్థ లేదని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సిఓఐపియల్, సిఐపియల్, యమ్పియల్, ఐకాన్, సిబ్యాచ్, యస్బ్యాచ్, టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్,అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నా యని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఇంతటి అనితర సాధ్యమైన విజ యానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ నాగేంద్ర అభినందనలు తెలియజేశారు.

### కేంద్ర నిర్ణయం

### చారిత్రాత్మకం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ఓప్రకటన తెలిపారు.బీసీ సంఘాల, బీసి ప్రజల మనోభావాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుర్తించి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల వ్యక్తం చేస్తున్నామన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే జనగణనలో కులగణన చేయాలని గతంలో సుప్రీం కోర్టులో జాతీయ బి.సి సంక్షేమ సంఘం వేసిన కేసును ఉపసంహారించుకోవాలని నిర్ణయించామనికృష్ణయ్య తెలిపారు.

## కులగణన పేరుతో కాంగ్రెస్, మిత్రపక్షాలు స్వార్ధపూరిత రాజకీయాలు

### కేంద్రమంత్రి కిషన్రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** కుల గణన పేరుతో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి అన్నారు. బుధవారం ఈ మేరకు కేంద్ర మంత్రి మాట్లాడుతూ కులగణను రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించాయన్నారు. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. గతంలో మోడీ సర్కారు అగ్రవర్ణ పేదలకోసం 10 ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు తీసుకుని వచ్చిందన్నారు. 1881 నుంచి 1931 కులగణన జరిగేది, కానీ స్వాతంత్ర్యానంతరం కులగణన జరగకూడదని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీని ప్రకారం 1951 నుంచి నేటివరకు ఏనాడూ కులగణన జరగలేదన్నారు. 1951లో జరిగిన కులగణనలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన గణాంకాలను మాత్రమే లెక్కించారని అన్నారు. ఇది ఇవాళ కేంద్రప్రభుత్వం సడన్గా తీసుకున్న నిర్ణయం కాదు. 18 సెప్టెంబర్ 2024. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ కులగణనపై సరైన సమయంలో అందరికీ తెలియజేస్తామని చెప్పారు. తదనుగుణంగానే ఇవాళ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం వెల్లడించిందన్నారు.

## నీట్ అడ్మిట్ కార్డులు విడుదల చేసిన ఎన్టిఏ

### 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబిబిఎస్తోపాటు బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2025 యూజీ పరీక్షకి సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టిఏ) బుధవారం విడుదల చేసింది. ఈ నెల 4న దేశ వ్యాప్తంగా నీట్-2025 పరీక్ష జరగనున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా విద్యార్థులకి సంబంధించిన అడ్మిట్ కార్డులను ఎన్టిఏ విడుదల చేసింది. దీంతో విద్యార్థులు తమకు ఎక్కడ పరీక్షా కేంద్రం వచ్చిందో తెలుసుకొని అడ్మిట్ కార్డులను డౌన్లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. మే 4న నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. అడ్మిట్ కార్డు కోసం .. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్ వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# టెన్త్ ఫలితాల్లో గురుకులాలా హవా

### 97.79 శాతంతో బిసి గురుకులాలు

### 97.71 శాతం ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ గురుకులాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోని గురుకులాలు ఉత్తీర్ణత సత్తా చాటాయి. 97.79 శాతంతో రెండో స్థానంలో బిసి గురుకులాల విద్యార్థులు సాధించారు. 17431 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 17046మంది ఉత్తీర్ణత సాధించారు. 243 గురుకులాల్లో వందశాతం ఉత్తీర్ణతను 143 పాఠశాలలు సాధించాయి. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమ శాఖ కార్య దర్శి శ్రీధర్, ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు. **97.71 శాతం ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ గురుకులాలు:** 10వ తరగతి ఫలితాల్లో ఎస్సీ గురుకులాలు 97 .71 శాతం ఉత్తీర్ణత సాధిం చాయి. గురుకులాల్లోని 113 విద్యాలయాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్టు గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిణి తెలిపారు. ఈ ఏడాది మార్చిలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్) లో చదువుతున్న విద్యార్థులు 10 వ తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలను సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 235 పాఠశాలలో 2024-25 విద్యాసం వత్సరానికి గాను మొత్తం 17,712 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 17,307 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం 92.78శాతం కాగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలసంస్థలో నమోదైన ఉత్తీర్ణత శాతం 97.71శాతం. 113 గురుకులాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. 99 శాతం 95 శాతం వరకు 88, 95 శాతానికి దిగువగా ఫలితాలను సాధించిన గురుకులాలు 34.

## ప్రతిధ్వనించిన నారాయణ స్కూల్స్ విజయశంఖారావం

### 594/600 మార్కులతో స్టేట్ టాప్ మార్కుతో మరోసారి సత్తాచాటిన నారాయణ.

### అన్ని సబ్జెక్టుల్లో ఏ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులు 36876



**హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** తెలంగాణ ఎస్.ఎస్.సి 2025 ఫలితాల్లో నారాయణ హవా కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో పైచేయి సాధించారు. స్టేట్లోనే అత్యధిక మార్కులతో నారాయణ విద్యార్థిని శ్రీమారెడ్డి (హెచ్.టి.నెం: 2521108194) 594 మార్కులతో చరిత్ర సృష్టించింది. అదేవిధంగా 593, 583, 592 వంటి టాప్ మార్కులతో పాటు 590 ఆపైన మార్కులు 22 మంది విద్యార్థులు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ డా పి, సింధూర నారాయణ, పి. శరణి నారాయణ మరియు నారాయణ విద్యా సంస్థల కోర్ కమిటీ సభ్యురాలు శ్రీమతి రమా నారాయణ తెలిపారు. మ్యాథ్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5909, సైన్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5702, సోషల్ సబ్జెక్టులో ఎ గ్రేడ్లు సాధించిన విద్యార్థులు 6485, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 7124, ఫస్ట్లాంగ్వేజ్ ఎ గ్రేమ్లు సాధిం చిన విద్యార్థులు 5789, సెకండ్ లాంగ్వేజ్లో ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 5867 మొత్తంగా ఏ గ్రేడ్లు 36876మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. నారాయణ మొత్తం విద్యార్థుల సగటు మార్కు 517గా ఉండన్నారు. తెలంగాణలో 517 సగటు మార్కు సాధించిన ఏకైక విద్యాసంస్థ నారాయణ మాత్రమే అని పేర్కొన్నారు. తెలంగాణలో 8059 మంది విద్యార్థులలో 99.4 ఉత్తీర్ణతా శాతం సాధించిన ఘనత ఒక్క నారాయణకే దక్కిందన్నారు. 66 బ్రాంచీలలో 100 పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. అదే సమయంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలకు సంబంధించిన సిలబస్ ను తమ రోజు వారిసిలబస్లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓస్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో,మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్ బోధన చేయటం కారణంగానే ఘనవిజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు.అదే విధంగా గ్రేడ్ పాయింట్స్ అయినా లేక మార్కుల్లోనైనా పదవ తరగతి ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల్లో ఎల్లప్పుడూ నారాయణే నెం.1 స్థానంలో నిలుస్తుందని నారాయణ స్కూల్స్ డైరెక్టర్ డా పి. సింధూర నారాయణ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, పటిష్టమైన ఆకథమిక్ ప్రోగ్రామ్స్, ప్రధాన సబ్జెక్టులపై స్ట్రాంగ్ ఫౌండేషన్, సబ్జెక్టులోని కాన్సెప్టులను ఇట్టే అర్థం చేసుకునేలా టీచింగ్ మెథడాలజీ నారాయణ విజయానికి అసలైన రహస్యాలని పేర్కొన్నారు. కోర్ కమిటీ సభ్యురాలు రమా నారాయణ మాట్లాడుతూ నేటి పోటీప్రపంచంలో ఎగ్జామ్స్ అన్ని ఆన్లైన్లో నిర్వహిస్తున్నందున నారాయణ సంస్థ కూడా తన విద్యార్థుల కోసం స్కూల్ స్థాయి నుండే ఆన్లైన్ ఎగ్జామ్స్పై శిక్షణ అందించేందు ఎన్బెర్న్ ప్లాట్ఫామ్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ఫ్లాట్ ఫామ్లో ముఖ్యంగా అంశాల వారీగా, అధ్యాయాల వారీగా పాఠ్యాంశాలపై పట్టు కోసం పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే పరీక్షా సమయంలో ఆందోళనకు గురైయ్యే విద్యార్థుల కోసం దిశ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టిననట్లు తెలిపారు. ఏదేని కారణం చేత విద్యార్థులు ఒత్తిడికి గురి అయ్యి ప్రవర్తనలో విపరీతమైన మార్పులు వచ్చినట్లయితే వారి కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించటమే దిశ ప్రోగ్రామ్ లక్ష్యమన్నారు. నారాయణ డైరెక్టర్ శరణి నారాయణ మాట్లా డుతూ విద్యార్థుల్లో ప్రతిభ మెరుగు పరిచేందుకు నారాయణ అధ్వాన్స్ గా ఆలోచిస్తుందన్నారు. పక్కా ప్లానింగ్తో బోర్డ్ పరీక్షలతో పాటు ఒలింపియాడ్, ఇతర పోటీపరీక్షలకు సన్నద్ధం చేయటం నారాయణ ప్రత్యేకత అని తెలియ జేశారు. డైలీ ప్రాక్టీస్ టెస్టు (డి.పి.టి) పార్ట్ టెస్ట్లు, స్కిల్ టెస్ట్లు మరియు ప్రత్యేకమైన కాలిగ్రఫీ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిస్క్రిప్టివ్ ఎగ్జామ్స్ పై ప్రత్యేక వర్క్ షాప్స్ నిర్వహణతో విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం నింపుతున్నామన్నారు. ఇంతటి అనితరసాధ్యమైన విజయానికి కారణం అయిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందాన్ని నారాయణ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

వార్త, ఒంగోలు, గురువారం 1, మే 2025

# ప్లేఆఫ్స్ నుంచి సిఎస్కే ఎస్కేప్

## లోపాలను సరిదిద్దుకోని టీమ్

## చెన్నై దుస్థితికి కారణాలెన్నో



**న్యూఢిల్లీ:** ఈ ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ప్రస్థానం దాదాపుగా ముగిసినట్లే, ఐదుసార్లు చాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ లోనూ తడబాటు చూపిస్తోంది. 2023 లో చివరిసారిగా చాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు గతేడాది ఐదో స్థానంలో నిలిచి, త్రుటిలో ప్లే ఆఫ్ చాన్స్ పోగొట్టుకుంది. గతేడాది జరిగిన మెగా వేలంలో కొత్తజోష్‌తో కనిపించిన సీఎస్కే ఆ జోరును ఈ టోర్నీలో చూపించడంలో విఫలమైంది. ఇప్పటికే 7 ఓటము లతో -1.302 నెట్ రన్ రేటుతో అట్టడుగున 10వ స్థానంలో నిలిచిన సీఎస్కే మిగతా 5 మ్యాచ్‌ల్లో (ఈ నెల 30న పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌తో సహా) పరువు కోసం బరిలోకి దిగనుంది. తొలిసారి సొంతగడ్డపై 4 మ్యాచ్‌లు ఓడిపోయింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడి, కేవలం రెండింటిలోనే గెలిచింది. ఏడు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ప్లే ఆఫ్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. అద్భుతం జరిగితేనే చెన్నై ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశముంది. ఈ దుస్థికి గలకారణాలను, లోపాలను అధిగమించడంలో సైతం ఘోరంగా విఫలమైంది. ఇక వేలంలో సరైన ఆటగాళ్లను తీసుకోక పోవడంతోనే సీఎస్కే ఓటమిపాలైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై తాజాగా ఆ జట్టు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా వ్యాఖ్యానిం చాడు. టోర్నీ ఆరంభంలో సరైన ఆటగాళ్లను పిక్ చేయక పోవడం తోనే ఓటములు ఎదురయ్యాయని వాపోయాడు. కొత్త ఆటగాళ్లు సైతం సూపర్ ఫ్లాప్ అయ్యారు. ఈ సీజన్ లో దేశవాళీ సినియర్ ప్లేయర్లయిన రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్ లను తీసుకుంది. అలాగే రవిచంద్రన్ అశ్విన్ కూడా పునరాగమనం చేశాడు. వీరంతా సత్తా చాటడంలో విఫలమయ్యారు. ఏ ఒక్కరూ తమ దైన శైలిలో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. వరుస ఓటములు ఎదురైనా కొత్త ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వకపోవడం కూడా ప్రభావం చూపించింది. అంతా అయిపోయాక, షేక్ రషీద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రివిస్ లాంటి ఆటగాళ్లను చాన్స్ లివ్వడం, వాళ్లు నిరూపించుకోవడం అంతా చూశారు. సరైన గేమ్ ప్లానింగ్ లేకపోవడంతోనే సీఎస్కే ఓటమి పాలైంది. ఇక ఈ ఐపీఎల్ సీజనులో చెపాక్ కోట దాదాపు బద్దలైనట్లే. సొంతగడ్డపై అత్యంత బలమైన జట్లలో సీఎస్కే ఒకటి, దశాబ్ధానికి పైగా కొన్ని జట్లు అక్కడ విజయం సాదించలేక పోయాయి. అయితే సీజన్ లో మాత్రం ఈ రికార్డుకు చెల్లు చీటీ పడింది. 17 ఏళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, 15 ఏళ్ల తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్, 12 ఏళ్ల తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ చేపాక్ లో తొలి విజయం సాదించి, చెన్నై కోటను బద్దలు కొట్టాయి. ఇక ఈ సీజన్ లో గాయాలతో సతమతమవడం కూడా జట్టును దెబ్బ తీసింది. గాయంతో రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడం, మోకాలి గాయంతోనే తాజా కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఆడటం, విదేశీ ప్లేయర్లు రచిన్ రవీంద్ర, డేవన్ కాన్వే, శామ్ కరన్ విఫలం కావడం దెబ్బ తీసింది. ఇక ఇప్పటికే ఏడు మ్యాచ్ లు ఓడిన చెన్నై, మిగతా 5 మ్యాచ్ ల్లో విజయం సాధిస్తే, ఏదైనా చిన్న అవకాశం ఉండొచ్చు. అయితే దానికి చాలా సమీకరణాలు కలిసి రావాలి. ఏదేమైనా అసలు తప్పు ఎక్కడ జరిగిందో విశ్లేషించుకుని, తర్వాత ఏడాది బలంగా రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## బాక్సింగ్‌లో మరో 21 స్వర్ణ పతకాల కోసం భారత్‌కు అర్హత

### ఇప్పటికే ఖాయమైన 43 పతకాలు



**న్యూఢిల్లీ:** జూనియర్ ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఇండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. జోర్డాన్‌లో జరుగుతున్న జూనియర్ ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు దుమ్ము రేపుతున్నారు. ఆరుగురు మహిళలు సహా మొత్తం ఏడుగురు బాక్సర్లు అండర్17 ఫైనల్స్‌లో అడుగుపెట్టారు. ఈ చాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటికే 43 పతకాలు ఖాయం చేసుకుంది. తాజాగా అండర్15, అండర్17 విభాగాలలో మరో 21 మంది బాక్సర్లు స్వర్ణం కోసం అర్హత సంపాదించి తలపడనున్నారు. అలాగే అండర్ 17 మహిళల కేటగిరీలో అహాన శర్మ (50కిలోలు), ఖుషీచంద్ (44 -46కిలోలు), జనత్ (54కిలోలు), సిమ్రన్‌జీత్ కౌర్ (60కిలోలు), హరిస్కా (63కిలోలు), అన్షిక (80+కిలోలు) ఫైనల్లో ప్రవేశించారు. పురుషుల అండర్ 17 కేటగిరీలో దేవాన్ష్ (80కిలోలు) పసిడి పతక పోరుకు చేరాడు. అలాగే అండర్-17లో మరో ఏడుగురు బాక్సర్లు ఫైనల్‌కు అర్హత సాధించారు. ఇందులో ఆరుగురు మహిళా బాక్సర్లు కూడా ఉన్నారు. దీంతో అండర్-17, అండర్ 15 కేటగిరీలో మొత్తం 21 మంది బాక్సర్లు బంగారు పతకాల వేటలో ఉన్నారు. అండర్-17 మహిళల కేటగిరీలో అహానా శర్మ (50 కేజీలు), అక్మరల్ అమంటైవా (కిర్గిస్తాన్)పై నాకౌట్ విజయం సాధించి ఫైనల్లోకి అడుగుపెట్టింది. ఖుషి చాంద్ (44-46 కేజీ) 3-2తో ఒలెక్సాండ్రా చెరెవాటా (ఉక్రెయిన్)పై గెలవగా, జన్నత్, సిమ్రన్జీత్ కౌర్, హర్సికా, అన్షిక తమ ప్రత్యర్థులపై తిరుగులేని విజయాలు సాధించి టైటిల్ ఫైనల్‌కు అర్హత సాధించారు. మెన్స్ అండర్-17లో దేవాన్ష్ (80 కేజీ) 4-1తో ఎనుగుయెన్ ట్రోంగ్ టియెన్ (వియత్నాం)ను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించాడు.






## ఇంగ్లండ్ మహిళా టీమ్ కెప్టెన్‌గా సీవర్ బ్రంట్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టుకు కొత్త సారధిగా ఆల్ రౌండర్ నాట్ సీవర్ బ్రంట్ ఎంపికైంది. ఇటీవల కాలం లో ఇంగ్లండ్ జట్టు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోవడం తో నాయకత్వ మార్పు అనివార్యమైంది. తొమ్మిదేళ్లుగా హీథ ర్ నైట్ ఇంగ్లండ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, గత ఏడాది టీ20 ప్రపంచ కప్‌లో ఆ జట్టు గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఇక ఆస్ట్రేలియాతో మూడు ఫార్మాట్లలో కలిపి 16 మ్యాచ్‌లు ఆడినా ఒక్క దాంట్లోనూ విజయం సాధించలేక పోయింది. దీంతో ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు హీథర్ నైట్ స్థానంలో మూడేళ్లుగా జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సీవర్ బ్రంట్‌కు పగ్గాలు అప్పగించింది. మూడు ఫార్మాట్లలోనూ బ్రంట్ ఇంగ్లండ్ మహిళల జట్టును నడిపించనుంది. కాగా 2013లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన బ్రంట్ ఇంగ్లండ్ జాతీయ జట్టు తరపున మూడు ఫార్మాట్లలో కలిపి 259 మ్యాచ్‌లు ఆడింది. ఈ సంర్భంగా సీవర్ బ్రంట్ మాట్లాడుతూ ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం గర్వంగా భావిస్తున్నట్లు సీవర్ పేర్కొంది. జట్టును విజయవంతంగా నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించింది. జట్టు మెరుగైన ప్రదర్శనతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేసింది.

## బ్యాడ్మింటన్ టోర్నీలో నాకౌట్ అవకాశం కోల్పోయిన భారత్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ దిగ్గజాలు వైఫల్యం చెందారు. చైనాలో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో భారత్ జట్టు వరుసగా రెండో పరాజయాన్ని చవిచూసి నాకౌట్ దశకు చేరుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఈ టోర్నీలో క్వార్టర్స్ ఆశలను సజీవంగా నిలుపుకోవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్‌కు చుక్కెదురైంది. డెన్మార్క్‌లో జరిగిన గ్రూప్ డి తొలి లీగ్ మ్యాచ్‌లో 1-4తో ఓడిన భారత్ ప్లేయర్లు ఇండోనేషియా జట్టుతోనూ అదే వైఫల్యాలను కొనసాగించారు. దీంతో తాజాగా జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లోనూ 1-4తో ఓటమి పాలయ్యారు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన డెన్మార్క్, ఇండోనేషియా జట్లు గ్రూప్ డి నుండి నాకౌట్ దశకు అర్హత పొందాయి. ఇండోనేషియాతో జరిగిన పోటీలో మిక్స్‌డ్ డబుల్స్ తొలి మ్యాచ్‌లో ధ్రువ్ కపిలతనీ-షా క్రాస్టో ద్వయం 10-21, 21-18, 21-19తో రెహాన్‌గ్లోరియాతో జరిగిన హోరాహోరీ పోరులో గెలిచి భారత్‌కు 10 ఆధిక్యం ఇచ్చారు. కానీ తర్వాత జరిగిన 4 గేమ్‌లలో భారత షట్లర్లు ఒక్క మ్యాచ్ కూడా గెలుచుకోలేదు. అలాగే మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు 12-21, 13-21తో పుత్రి కుసుమ వర్ధిని చేతిలో ఓటమిపాలైంది.

కాగా పురుషుల సింగిల్స్‌లో మూడో మ్యాచ్‌లో హెచ్ఎస్ ప్రణయ్ 21-19, 14-21, 12-21తో జొనాథన్ క్రిస్టీ జోరుకు తలవంచాడు. మరోపక్క మహిళల డబుల్స్‌లో శ్రుతి-ప్రియామిశ్రా జంట 10-21, 9-21తో ల్యానీ నరటియా-సితి ఫాదియా జంట చేతిలో ఓటమి పాలైంది. ఐదో మ్యాచ్‌లో హరిహరన్-రూబన్ 20-22, 18-21తో షోహిబుల్-డానియల్ చేతిలో పరాజయం పాలయింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్ రుబాన్ 20-22, 18-21తో ఫిక్రీమార్టిన్ ద్వయం జోరు ముందు నిలువలేకపోయింది.

# నేటి నుంచి మారుతున్న రూల్స్ ఇవే..

## ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ

**ముంబై, ఏప్రిల్ 30:** దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ, భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు సూచీలపై ప్రభావం చూపించాయి. ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురై చివరికి స్వల్పంగా నష్టపోయాయి. ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ట స్థాయికి చేరింది. అయితే ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. ఇన్వెస్టర్ల లాభాలు స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచి ఒక దశలో 79,879 కనిష్ట స్థాయికి పడిపోయింది. చివరికికాస్త తేరుకుని సెన్సెక్స్ 46.14 పాయింట్లు నష్టపోయి 80,242.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 47 పైసలు పెరిగి రూ.84.49గా



కొనసాగింది. మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు రాణించాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి.

రియాల్టీ సూచి 2శాతం పెరగ్గా, మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర నష్టపోయాయి.

**ముంబై, ఏప్రిల్ 30:** మే 1 నుండి అనేక పెద్ద మార్పులు జరగ బోతున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. బ్యాంకు ఖాతా నుండి ఎటిఎం లావాదేవీలు, వంట గ్యాస్ ధర వరకు ప్రతిదీ దానితో ముడిపడి ఉంది. అందువల్ల ఈ కొత్త నియ మాల గురించి మీరు ముందుగానే తెలుసుకోవడం ముఖ్యం. తద్వారా మీరు తరువాత ఎటువంటి సమస్యలను ఎదుర్కో వాల్సిన అవసరం లేదు. ఈ మార్పులు మీ లావాదేవీలు, సేవలను నేరుగా ప్రభా వితం చేస్తాయి. ఏటీఎం ఉపసంహరణ పరిమితి, బ్యాంక్ ఛార్జీలు, గ్యాస్ సిలిండర్ ధరలలో మార్పులు వంటివి. ఈ మార్పుల గురించి తెలుసుకుందాం. మే 1, 2025 నుండి ఏటీఎం నుండి డబ్బు విత్‌డ్రా చేయడంపై ఉచిత



లావాదేవీలపై పరిమితి ముగుస్తుంది. ఇప్పుడు మీరు ఏటీఎం నుండి డబ్బు తీసుకునే ప్రతిసారీ రూ.19 చెల్లించాలి. గతంలో ఈ రుసుము రూ. 17 ఉండేది. దీనితో పాటు, మీరు బ్యాలెన్స్ చెక్ చేస్తే, దీనికి కూడా రూ.7 రుసుము చెల్లించాలి. అయితే గతంలో రుసుము రూ.6 ఉండేది. మే 1, 2025 నుండి రైల్వే టిక్కెట్ బుకింగ్ నియమాలలో కొన్ని మార్పులు ఉంటాయి. ప్రయాణికులు కొత్త వ్యవస్థ ప్రకారం సిద్ధంకావాలి. ఇక నుంచి వెయిటింగ్ టిక్కెట్లు జనరల్ కోచ్‌లలో మాత్రమే చెల్లుతాయి. మీరు స్లీపర్ కోచ్‌లో వెయిటింగ్ టికెట్‌తో ప్రయాణించలేరు.

దేశంలోని 11 రాష్ట్రాల్లో 'వన్ స్టేట్ వన్ ఆర్ఆర్‌బి' పథకం మే 1, 2025 నుండి అమలు చేయబడుతుంది. దీని అర్థం ప్రతి రాష్ట్రంలో అన్ని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు కలిసి ఒక పెద్ద బ్యాంకుగా ఏర్పడతాయి. దీనివల్ల బ్యాంకింగ్ సేవలు మెరుగుపడతాయి. కస్టమర్లకు గతంలో కంటే ఎక్కువ సౌలభ్యం లభిస్తుంది. ఈ మార్పు ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లలో అమలు అవుతాయి. నెలా మొదటి తేదీన ఎల్‌పిజి సిలిండర్ ధరలను సమీక్షి స్తారు. ఈసారి కూడా మే 1న గ్యాస్ సిలిండర్ ధరను సమీక్షి స్తారు. మే 1 నుండి మీరు ఎఫ్‌డి, సేవింగ్స్ ఖాతా వడ్డీ రేట్లలో కూడా మార్పులను చూడవచ్చు.

## రోజూ 13,698 వాహనాల విక్రయం!

**ముంబై, ఏప్రిల్ 30:** వార్షిక ప్రాతిపది కన వృద్ధి 2-4 శాతానికి పరిమితమైనా, దేశీయ, విదేశీ మార్కెట్లలో అమ్మకాల దన్నుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్యాసింజర్ల వాహనాల విక్రయాలు 50 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ ఒక నివేదికలో వెల్లడించింది. అంటే రోజూ 13,698 వాహనాలు విక్రయిస్తారని అంచనా వేసింది. తద్వారా వరుసగా నాలుగో యేడాది రికార్డు అమ్మకాలు సాధించినట్లవుతుందని క్రిసిల్ రేటింగ్స్ పేర్కొంది. సాధారణం కన్నా మెరుగైన వర్షపాతం ఉంటుందనే అంచనాలతో గ్రామీణ ప్రాంతాలు కోలుకుంటే ఎంట్రీ-స్థాయి కార్లకు డిమాండ్ మెరుగుపడొచ్చని వివరించింది. ప్యాసింజర్ వాహనాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం 2-4శాతానికి పరిమితం కావచ్చు. కానీ కొత్త ఉత్పత్తులతో యుటిలిటీ వాహనాల (యువి) వృద్ధి 10 శాతం స్థాయిలో దూసుకెళ్తుంది. మొత్తం అమ్మకాల పరిమాణంలోను, కొత్తగా వచ్చే మోడల్స్ లోనూ యువిల వాటా 68-70 శాతంగా ఉండనుంది అని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ అనుజ్ సేథి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్యాసింజర్ వాహనాల అమ్మకాల్లో దేశీయ మార్కెట్ వాటా 85 శాతంగా ఉండగా, మిగతా వాటా ఎగుమతులది ఉంది. కొత్త మోడల్స్ ప్రవేశపెట్టినా, బ్యాటరీ ఖరీదు తగ్గినా అధిక రేట్లు, ఒక మోస్తరు ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, రేంజ్‌పరమైన అనుమానాల కారణంగా ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల వృద్ధి 3-3.5శాతానికి పరిమితం కావచ్చు. పట్టణ ప్రాంత యూజర్లు దీన్ని రెండో కారు కింద ఒక ఆప్షన్‌గా




మాత్రమే పరిగణించ వచ్చు. లో బేస్ కారణంగా గతేడాది ఈవీ సెగ్మెంట్ రెట్టింపయి నప్పటికీ ఆ తర్వాత వృద్ధి నెమ్మదించింది. టెస్లా సహా గ్లోబల్ ఈవీ మోడల్స్ రావడం వల్ల ప్రీమియం సెగ్మెంట్లో పోటీతీవ్రతరమవుతుంది. కస్టమర్ల అంచనాలు పెరిగిపోతాయి. కాబట్టి దేశీయ తయారీ సంస్థలు వేగవంతంగా కొత్త టెక్నాలజీలకు అప్‌గ్రేడ్ కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ప్రస్తుతం భారీ టారిఫ్‌లు ఉన్నందున దిగుమతులు వెల్లువెత్తకపోవచ్చు. రాబోయే రోజుల్లో వడ్డీ రేట్ల తగ్గింపు వేగం, ఈవీల వినియోగం, సరఫరావ్యవస్థపరమైన షాక్‌లు మొదలైనవి చిప్‌లు, బ్యాటరీ సెల్స్ లభ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## అక్షయ తృతీయ రోజు భారీగా పెరిగిన పసిడి ధరలు

**ముంబై, ఏప్రిల్ 30:** అక్షయ తృతీయ వేళ బంగారం ధరలు భారీగా పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధరపై రూ.1,050 పెరిగి రూ.99,450కి చేరుకుంది. 99.9 స్వచ్ఛత కలిగిన మేలిమి బంగారం అంతకుముందు ధరపై రూ.1000 తగ్గి రూ.98,400కు పడిపోయింది. అయితే, అక్షయ తృతీయకు ఒక్క రోజు ముందు మళ్లీ పూర్వస్థితికి చేరుకుంది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారంపై ఏకంగా రూ.1,100 పెరిగింది. దీంతో 10 గ్రాముల ధర రూ.99 వేలకు చేరుకుంది. అంతకు ముందు ముగింపు సమయానికి ఈ ధర రూ.97,900గా ఉంది.

గతేడాది డిసెంబర్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 78,950గా ఉండేది. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ. 20,500 (26 శాతం) పెరిగింది. మరోవైపు, వెండి ధర కూడా భారీగా పెరిగింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps